లలితా జ్యువెల్లరి
మార్ట్ లిమిటెడ్
డబ్బులు ఎవరికీ ఊరికే రావు!
కడప • వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయనగరం • గాజువాక
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తుని
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్ • వరంగల్ • మిర్యాలగూడ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



లలితా జ్యువెల్లరి
మార్ట్ లిమిటెడ్
డబ్బులు ఎవరికీ ఊరికే రావు!
కడప • వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయనగరం • గాజువాక
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తుని
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్ • వరంగల్ • మిర్యాలగూడ



శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

1-2-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 364 పేజీలు: 16 వెల: 6.50






నానాటికి బంగారం, వజ్రం, వెండి ధరలు పెరుగుతున్న ఈ తరుణంలో..
మీ సంతోషాన్ని దృష్టిలో ఉంచుకొని నా వంతుగా చేస్తున్న సహాయం ఇది.

అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా తగ్గింపు 1%

అన్ని వజ్రాభరణాలు
క్యారెట్‌కు రూ. 5000 తగ్గింపు
1 Carat = 200 Milligrams

వెండి వస్తువులకు ప్రత్యేక తగ్గింపు.

త్వరపడండి, పరిమితకాల ఆఫర్ !





ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
బంగారం • వజ్రం • వెండి
ఆంధ్రప్రదేశ్ • తెలంగాణ • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక
లక్షలాది డిజైన్లు! | Customer Care: 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్
www.lalithaajewellery.com

01-02pg2exHMNWJQEBPRCKLT.qxdo/p:01-02pg2exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:47 AM Page 1





1-2Pg3exHMNWJQER.qxd:1-2Pg3exHMNWJQER.qxd 1/1/02 7:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
1-2-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 364 పేజీలు: 16 వెల: 6.50

## డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా బాధ్యతల స్వీకరణ

4లో

## సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



## 6.8% ఆర్థిక వృద్ధి అంచనా

### లోక్‌సభలో ఆర్థిక సర్వే సమర్పించిన మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత్ ఆర్థికవృద్ధి 6.3శాతంనుంచి 6.8శాతంగా ఉంటుందని, ద్రవ్యోల్బణం స్థిరంగానే నియంత్రణలో ఉంటుందని ఆర్థికసర్వేలో ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రధాన ఆర్థికసలహాదారు అనంత నాగేశ్వరన్ ఆధ్వర్యంలోరూపొందించిన కొత్తసంవత్సర ఆర్థికసర్వే నివేదికను మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దేశీయంగా ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని, నిరుద్యోగిత రేటు తగ్గుతోందని, ద్రవ్యోల్బణం స్థిరంగా ఉంటూనే మరికొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టాలని

>>4



## ప్రపంచంలో 3వ ఆర్థిక వ్యవస్థగా మారుతున్న భారత్ : రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,జనవరి 31:** ఎన్డీయే ప్రభుత్వం గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడురెట్లు వేగంగా పనిచేస్తోందని త్వరలో ప్రపంచంలోమూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనున్నదని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ ఇన్నొవేషన్ పవర్‌హౌస్‌గా భారత్ మారిపోతోందని రాష్ట్రపతి అన్నారు. వక్ఫ్ చట్టాలకు సవరణలు, ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి అంశాలపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించిందని అన్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. సంస్కరణలు, పనితీరు, పరివర్తనం అన్న మూడు అంశాల ఆధారంగా మరింత పురోగతివైపు భారత్ పయనిస్తోందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ కొత్తపాలన నమూనాకు పర్యాయపదంగా మారాయని ఆమె అన్నారు. జి20, బ్రిక్స్

>>4

## రిజిస్ట్రేషన్ విలువలు నేటి నుంచి పెంపు

### రాష్ట్రమంతా కిటకిటలాడిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు

**విజయవాడ, జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కొత్త మార్కెట్ విలువలు శనివారం నుంచి అమల్లోకి రాబోతున్నాయి. సీఆర్డీ పరిధిలో మినహాయించి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద రద్దీ వాతావరణం ఉంది.రిజిస్ట్రేషన్లు అధికంగా ఉండటంతో సర్వర్‌పై ఒత్తిడి పెరిగింది. దీనివల్ల రిజిస్ట్రేషన్ల నిర్వహణకు అధిక సమయం పట్టింది. చలానాల చెల్లింపులకూ నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో క్రయ, విక్రయదారులు అవస్థలు పడ్డారు. సాయంత్రం నుంచి క్రమంగా సర్వర్‌పై ఒత్తిడి తగ్గడంతో రిజిస్ట్రేషన్లు ఊపందుకున్నాయి. కొన్ని కార్యాలయాల్లో రాత్రి పొద్దుపోయే వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగాయి. నివాస భవనాల విభాగంలో అపార్టుమెంట్ ప్లాట్‌కు రూ.1490, రూ.1270, రూ.900 చొప్పున ఖరారు చేశారు. ఇదేవిధంగా మూడో అంతస్తు ఆపైన వాటికి అదనంగా రూ.30, రూ.25, రూ.20గా నిర్ణయించారు. వాణిజ్యభవనాల విభాగంలో గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ.1800, రూ.1540, రూ.1060 చొప్పున నిరణయించారు. మొదటి అంతస్తుకు రూ.1700, రూ.1480, రూ.1010, రెండో అంతస్తు, ఆపైన ప్రతి ఫ్లోర్‌కు రూ.1590, రూ.1380, రూ.950 చొప్పున చెల్లించాలి. సినిమా హాళ్లు కర్మాగారాలకు చదరపు అడుగుకు రూ.950, రూ.880, రూ.690 చొప్పున ఖరారు చేశారు. పెంకుటిల్లు రేకులషెడ్లు, ఇతర వాటికి రూ.740, రూ.590,రూ.420 చవిటి మిద్దెలకు రూ.420, రూ.320, రూ.240 చొప్పున ఖరారు చేశారు. వీటితోపాటు మరికొన్ని నిర్మాణాలు విలువలు కూడా పెరిగాయి. భూముల రిజిస్ట్రేషన్ల కోసం ఆయా ప్రాంతాల అభివృద్ధి ప్రతిపాదికన 10% నుంచి 20% వరకు ఇవి పెరిగాయి. కొన్నిచోట్ల పెంపు కాస్త ఎక్కువగానే ఉంది. కొత్త మార్కెట్ విలువల అమలుకు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖను ఆదేశించింది. భూములతోపాటు నిర్మాణాల విలువలపెంపు కూడా ఫిబ్రవరి 1నుంచే అమల్లోకి రానుంది. ఇందుకు సంబంధించిన వివరాలనూ రిజిస్ట్రేషన్లశాఖ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న నిర్మాణాల

>>4

# గాడిన పడుతున్న రాష్ట్రం

### ప్రతి ఎన్నిక ఫలితం సుస్థిరపాలనపై నమ్మకం కలిగించేలా ఉండాలి

### ఎప్పుడు ఎన్నికలొచ్చినా గెలుపు ప్రణాళికలు పకడ్బందీగా రూపొందించాలి

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే ప్రజలల్లో మనం ఎంత విశ్వసనీయత ఉందో స్పష్టమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సుస్థిర పాలనపై నమ్మకానికి గుర్తుగా ఉంటుందన్నారు. ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా , గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్,ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామన్నారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వస్తుందన్నారు. అదే నెల 27న ఎన్నికలు, మార్చి 3న ఓట్లు లెక్కింపు జరుగుతాయని తెలిపారు. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలన్నారు.. చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారని చెప్పారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని నేతలకు సూచించారు.అతి విశ్వసనీయత వలన మన నుంచి ప్రజలు ఏం కోరుకుంటున్నారో గుర్తించలేమన్నారు. ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని వెల్లడించారు. క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలని నిర్దేశించారు. ఈ ఎన్నికలు ఏక పక్షంగా జరగాలన్నారు.ప్రజల్లో మన పట్ల మరింత ఆదరణ పెరుగుతుందని చెప్పారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 7నెలల్లో ఇబ్బందులు అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నామని, ప్రజలకు ఇబ్బంది లేని పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడం లేదని గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతు న్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జాబ్ ఫస్ట్ విధానంతో నూతన ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకొచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని.. ఈ పెట్టుబడుల ద్వారా 4,10,125 ఉద్యోగాలు యువతకు వస్తాయని అన్నారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నామన్నారు.

ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్నికలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ అదేవిధంగా పని చేయాలని సూచనలు చేశారు. జరిగే ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమికి యూటీఎఫ్ మినహా

>>4

## 'ఆప్'కు ఏడుగురు ఎమ్మెల్యేలు గుడ్‌బై

### తాజా ఎన్నికలకు పార్టీ టిక్కెట్లు రాకపోవడమే కారణం

### 5న ఢిల్లీ పోలింగ్

**న్యూఢిల్లీ, జనవరి 31:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీపార్టీకి భారీ షాక్ తగిలింది. ఒకేసారి ఏడుగురు ఎమ్మెల్యేలు శుక్రవారం రాజీనామాచేసారు. అరవింద్ కేజ్రివాల్‌తోపాటు పార్టీపైనా తమకు నమ్మకం పోయిందని వారంతా తమతమ రాజీనామా లేఖల్లో ప్రకటించారు. పార్టీలో ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యేలు భావనాగౌర్, మదన్‌లాల్‌లు కేజ్రీవాల్ పైనా, పార్టీపైనా తమకు నమ్మకం లేదని అన్నారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రివాల్‌కు వేరువేరుగా లేఖలు పంపించారు. మీపట్ల పార్టీపట్ల విశ్వాసం లేదని అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నా దయచేసి నా రాజీ నామాను ఆమోదించాలని భావనాగౌర్ తన లేఖలో వివరించారు. ఎమ్మెల్యేలు మెహ్రౌలి నుంచి నరేష్ యాదవ్, త్రిలోక్‌పురి రోహిత్ కుమార్, జనక్‌పురి రాజేష్

>>4

## నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి సిఎం

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి1న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి పక్షాన ఆయన ప్రచారం చేయనున్నారు. ఎన్డీయే పొత్తులో భాగంగా బీజేపీ తరఫున ప్రచారం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీకి చంద్రబాబు రేపు వెళ్లనున్నారు. బీజేపీకి మద్దతుగా తెలుగువారున్న ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించి శుక్రవారం ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్‌తో టీడీపీ ఎంపీలు సమావేశం అయ్యారు. ఇక ఆదివారం రోజు ఎంపీలతో కలిసి బీజేపీ తరఫున చంద్రబాబు ప్రచారం చేయనున్నారు.?ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల నేతలతో నేడు ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామని తెలిపారు. ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో వారిని భారీ మెజార్టీతో గెలిపించేలా చూడాలని ఆదేశించారు.

## గత ప్రభుత్వ వైఫల్యాలు విస్తృతంగా ప్రజల్లోకి

### వైఎస్సార్సీపీ హయాంలో తప్పులు చేసిన వారిని శిక్షించేందుకు ప్రత్యేక ట్రిబ్యునల్

### టిడిపి పొలిట్‌బ్యూరో సమావేశంలో పలుకీలక నిర్ణయాలు

### లోకేష్‌కు డి.సిఎంపైనా ప్రస్తావన

### 3విడతల్లో అన్నదాత సుఖీభవ చెల్లింపు



శుక్రవారం టిడిపి పొలిబ్యూరో సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, గత ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని ఏపీ చంద్రబాబు అన్నారు.పార్టీని పటిష్టం చేసేందుకు ప్రతి క్రియాశీలక కార్యకర్త ఇచ్చే సలహాను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. వైఎస్సార్సీపీ హయాంలో స్థానిక సంస్థల్లో తగ్గిన బీసీ కోటా రిజర్వేషన్ పునరుద్ధరించేలా చట్టపరమైన అంశాలు పరిశీలించాలని నేతలకు సూచించారు. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో చర్చించారు. నాలుగున్నర గంటల పాటు ఈ సమా వేశం జరిగింది.వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని నిర్ణయించారు. తెలుగుదేశం పార్టీ పరంగా అత్యున్నత నిర్ణాయక వేదిక పొలిట్ బ్యూరో ఉంది,ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో పలువురు సీనియర్ నేతలు ఉన్నారు. వారంతా కేబినెట్‌లో మాదిరిగానే పొలిట్ బ్యూరోలో కూడా సీనియర్లు, జూనియర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.వారు ఈ అంశంలో కొంత చర్చ జరగాలన్నారు. అప్పుడే బ్యాలెన్స్ కుదురుతుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ భావిస్తున్నారు.అదే విషయాన్ని ఆయన సమావేశంలో ప్రస్తావించారు.అందుకే ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో రాజకీయంగా క్రియశీలంగా నలుగురైదుగురి స్థానే నూతన ఆలోచన విధానంతో ఉన్నవారికి అవకాశం కల్పించాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేశ్ నూతన ప్రతిపాదనలు చేసారు. పొలిట్‌బ్యూరో సహా ఇతర సంస్థాగత వ్యవస్థలో కీలక బాధ్యతలను మూడు పర్యాయాల పనిచేసిన వారికి

>>4

## టీచర్ల బదలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్‌ఫర్ యాక్ట్

### విద్యామంత్రి లోకేష్



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్థిర కార్యచరణ తీసుకుంటుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంత్రి నారా లోకేశ్ మీడియాతో ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు.విద్యాశాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం టీచర్ల సమస్యలు వింటున్నారని వివరించారు. ఆ దిశలో చర్యలు తీసుకున్నామన్నారు.టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని తేల్చి చెప్పారు. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80శాతానికిపైగా టీచర్ల నియా

>>4

## లిక్కర్ స్కాం నిందితుడు వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ పొడిగింపు

### ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలో కీలక నిందితుడు, ఐఆర్ టీఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. రాష్ట్రంలో ఆయన డిప్యుటేషన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. మద్యంకేసు విచారణ జరుగుతున్నందున ఆయన్ని రాష్ట్రం నుంచి రిలీవ్ చేయకుండా, డిప్యుటేషన్‌పై కొనసాగిస్తున్నారు. మద్యం సీసాలపై ముద్రించే సెక్యూరిటీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా విషయంలో వాసుదేవరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని చెన్నైకి చెందిన సీనియర్ పాత్రికేయుడు వి.శివరామన్ గతేడాది నవంబరు 23వ తేదీన ఫిర్యాదు చేశారు. తద్వారా కుంభత్ హాలోగ్రాఫిక్స్ సంస్థ, హోలిస్టిక్ ఇండియా, అల్ఫాలేజర్ టెక్ సంస్థలను టెండర్ ప్రక్రియలో పాల్గొనేందుకు నాటి ఏపీఎస్‌బీసీఎల్ ఎండీ వాసుదేవరెడ్డి అవకాశమిచ్చారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. వి.శివరామన్ ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం వాసుదేవరెడ్డి ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఐఆర్ టీఎస్ అధికారిగా ఉన్న డి.వాసుదేవరెడ్డిపై జరుగుతున్న విచారణ దృష్ట్యా డిప్యుటేషన్‌పై ఏపీలోకొనసాగించేందుకు అనుమతిస్తూ రైల్వేశాఖ ఏపీ ప్రభుత్వానికి

>>4

## ప్రజాస్వామ్యానికి బిజెపి తూట్లు

### మార్చి 23 నుంచి దేశవ్యాప్త ఉద్యమం: సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డి.రాజా

**విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త :** కేంద్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని దీనికోసం వామపక్ష, లౌకికపార్టీలతో కలిసి పనిచేస్తాయని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా వెల్లడించారు. విశాఖలో గురు, శుక్రవారాల్లో జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాల అనంతరం శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రజావ్యతిరేక పాలనపై భగత్ సింగ్ వర్ధంతి మార్చి 23వ తేదీ నుంచి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్తంగా రాజకీయ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. దేశంలో ప్రజల మధ్య ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటే బిజెపిని అధికారం నుంచి దించాలని అన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలో డిసెంబర్ 24, 25 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తామని, దీనికి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఉన్న కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 25న శతవార్షికోత్సవాల ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. దేశంలో ప్రస్తుతం సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని, విదేశీ అప్పు 700 బిలియన్ డాలర్లకు చేరుకుందని, రూపాయి విలువ భారీగా పడిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం పెరిగి యువతలో నిస్పృహ అలుముకుంటోందని, ధరలు విపరీ తంగా పెరుగుతున్నాయని బిజెపి చెపుతున్న వికసిత భారత్ ఎక్కడా కనిపించడం లేదని రాజా విమర్శించారు. రైతు ప్రయోజనాలకు వ్యతి రేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అనుసరి స్తోందని తెలిపారు. బిజెపి పాలనలో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి పెనుముప్పు మంచి ఉందని, దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై

>>4

1-2pg7exHMNWJQE.qxd:1-2pg7exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1



# సీఎం చంద్రబాబును కలిసిన నూతన డిజిపి హరీష్ కుమార్



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. డీజీపీగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు, ప్రభుత్వానికి ధన్య వాదాలు.తెలిపారు, చంద్రబాబు 2047 లక్ష్యా న్ని ఆయనకు నిర్దేశించారు. అనంతరం డీజీపీ హరీష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ గడిచిన 6నెలల్లో పోలీస్‌శాఖ ఎన్నో నిర్ణయాలు తీసుకుంది. టెక్నాలజీతో ప్రజలకు మంచి సేవలు అందిస్తాము. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సైబర్ నేరాల నియంత్రణపై స్పెషల్ ఫోకస్ పెడతాము. పోలీసులకు మౌలిక వసతులు, సంక్షేమానికి కృషి చేస్తాము. 200 మంది సైబర్ కమాండర్లను సిద్ధం చేస్తున్నాము. పోలీసులకు మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టి సంక్షేమానికి కృషి చేస్తానని హరీష్ కుమార్ గుప్తా హామీ ఇచ్చారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటే మెరుగైన సేవలు అందించగలుగుతారని అన్నారు. సోషల్ మీడియాలో అసభ్యపోస్టులు పెట్టడం ఆర్గనైజ్డ్ క్రైమ్ గా మారిపోయిందని వాటిపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 200 మంది సైబర్ కమాండర్లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణపై స్పెషల్ ఫోకస్ పెట్టనున్నట్లు డీజీపీ తెలిపారు. సీఎం 2047 లక్ష్యాన్ని నిర్దేశించారని అది విజయవంతంగా నెరవేరడంలో పోలీసు శాఖది కూడా ప్రధాన బాధ్యత అని నూతన డీజీపీ వెల్లడించారు. గడచిన 6 నెలల్లో పోలీసు శాఖ ఎన్నో నిర్ణయాలు తీసుకుందని అన్నారు. టెక్నాలజీ సాయంతో ప్రజలకు మంచి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్గనైజ్డ్ క్రైమ్ చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. సైబర్ నేరాల నియంత్రణపై స్పెషల్ ఫోకస్ పెడతామని వ్యాఖ్యానించారు.

# టీచర్ల బదలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్‌ఫర్డ్‌యాక్ట్

>> మకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని చెప్పారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్ర దింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై వైఎస్సార్సీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉందని నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.. వాట్సప్ గవర్నెన్స్‌పై మంచి ఫీడ్ బ్యాక్ వస్తోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అక్కడక్కడా చిన్నపాటి సమస్యలు ఉన్నా వారం రోజుల్లో పూర్తిస్థాయిలో 161 సేవలు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందు బాటులోకి వస్తాయని వెల్లడించారు. సాంకేతికత వినియోగంలో ఇదో విప్లవాత్మక మార్పు అనే చెప్పాలని అన్నారు. మరిన్ని మెరుగైన సేవలు తెచ్చేందుకు చట్ట సవరణలు సైతం చేస్తున్నామని తెలిపారు. 6 నెలల్లో 520 సేవలు అందు బాటులోకి తెచ్చి సుపరిపాలన దిశగా అడుగులు వేస్తామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పారదర్శకత పెరిగి అవినీతి కూడా తగ్గుతుందన్నారు. వాట్సప్ గవర్నెన్స్ వాడితే వ్యక్తిగత సమాచారం బయటకు లీకయ్యే సమస్యే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.3 వేల కోట్లు పెట్టి దిగిపోయారని, తాము విడతల వారీగా రూ.800 కోట్ల చెల్లింపులు చేశామని చెప్పారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తు న్నామని వెల్లడించారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నట్లు వివరించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు.

# వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ పొడిగింపు

>> లేఖ రాసింది. దీంతో 2024 ఆగస్టు 25 నుంచి వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ ను ఆరు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈమేరకు సీఎస్ కె.విజయానంద్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మద్యం కుంభకోణం కేసులో సీఐడీ విచారణను ముమ్మరం చేసింది. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం సీసాలపై ముద్రించే సెక్యూరిటీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా టెండర్ అప్పగింత కుంభకోణంలో ఏపీ ఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి పాత్రపై సీఐడీ విచారణ కొనసాగుతోంది. మరో వైపు ఆయన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఇటీవల జరిగిన విచారణలో వాసుదేవరెడ్డి పాత్రపై మరిన్ని ఆధారాలు లభించాయని, పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు సమయం కావాలని సీఐడీ తరఫున పీపీ ఎం.లక్ష్మీనారాయణ హైకోర్టుకు తెలిపారు. అర్హతలేని సంస్థలకు టెండర్‌లో పాల్గొనే అవకాశమిచ్చారని, ఇందుకోసం వాసుదేవరెడ్డికి భారీగా సొమ్ము ముట్టినట్లు పేర్కొన్నారు. వాస్తవాలను రాబట్టేందుకు కస్టోడీలోకి తీసుకుని విచారణ చేయాలని కోర్టుకు విన్నవించారు.



శుక్రవారం పార్లమెంటు భవనం వద్ద రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ

# డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా బాధ్యతల స్వీకరణ

## శాంతి భద్రతల పరిరక్షణకు శక్తి మేర కృషి చేస్తానని వెల్లడి

### పోలీసు యూనిఫామ్ ఇకపై ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది: మాజీ డీజీపీ ద్వారకా తిరుమలరావు

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నూతన డీజీపీగా హరీష్‌కుమార్‌గుప్తా బాధ్యతలు తీసుకున్నారు.ఆయన డీజీపీ కార్యాలయంలో బాధ్యతలను పదవి విరమణ చేసిన ద్వారకా తిరుమలరావు నుంచి స్వీకరించారు. అంతకు మందు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు కు పదవీ విరమణ వీడ్కోలు పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు.ఆయన ఈ రోజు రిటైరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. నా జీవితంలో ఇవి ఉద్విగ్నభరిత క్షణాలంటూ వ్యాఖ్యానించారు.యూనిఫామ్ ఇకపై ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది. సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశా. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం. సైబర్ క్రైమ్ , గంజాయి, చిన్నారులపై నేరాల విషయంలో చర్యలు చేపట్టాం. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పనిచేశారు. ప్రభుత్వ సహకారం వల్లే పోలీసు వ్యవస్థను బలోపేతం చేశాను అని వివ రించారు. ఈ సందర్భంగా నూతన డీజీపీ హరీశ్ కుమార్‌గుప్తా మాట్లాడారు. తిరుమలరావు పోలీసు శాఖలో చెరగని ముద్రవేశారని కొనియాడారు. ప్రజల భద్రత, సేఫ్టీ కోసం అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. మత్తు పదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పని చేస్తా. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతాం. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అస్త్రం యాప్ ట్రాఫిక్ నియంత్రణలో ఓ మైలు రాయి అని హరీశ్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు.

# గత ప్రభుత్వ వైఫల్యాలు విస్తృతంగా ప్రజల్లోకి

>> ఇతరత్రా క్రియాశీలకం చేయాలని భావన చేసారు. జవాళ్ల స్థానంలో కొత్తవాళ్లకు అవకాశం ఇవ్వావలనే ప్రతిపాదన ఆయన ముందుకు తెచ్చారు.ఈ విషయంలో తాను సైతం పార్టీ పదవికి దూరంగా ఉంటానని ఆయన ఇటీవల బహిరంగంగానే వెల్లడించారు.ఇందులో ఎవ్వరికి మినహా యిపులు ఉండకూడదని ఆచ సూచించారు. తద్వారా పొలిట్ బ్యూరోలో కూడా తన వర్గాన్ని లోకేశ్ రెడీ చేసుకోబుతున్నారనే విమర్శలున్నా,పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు చర్చించిన తరువాత ఈ ప్రతిపాదన తెచ్చారంటున్నారు. లోకేష్ ప్రతిపాదనలపై నేటి పొలిట్ బ్యూరో సమావేశంలో కీలకంగా చర్చించారు.బ్యూరో తీసుకునే బాధ్యులతో పాటు,పార్టీ సంస్థాగత ఎన్నికల్లో క్రియా శీలకంగా చేసే వారిపై నేటి పోలీట్ బ్యూరో సమావేశంలో కీలకంగానే చర్చించారు.ఈ సమావేశంలో నారా లోకేష్‌తో పాటు పొలిట్‌బ్యూరో సభ్యులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, కేఈ కృష్ణమూర్తి, అశోక్ గజపతిరాజుసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అశోక్ బాబు, షరీఫ్, గుమ్మడి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. తమ అభిప్రాయాలు వ్యక్తం చేసారు. చంద్రబాబు పార్టీ సంస్థాగత అంశాలు, సభ్యత్వం ఇతరంశాలు,సంక్షేమ కార్యక్రమాలు గురించి ఈ సమావేశంలో చర్చకు తీసుకుని వచ్చారు.ఆయన పొలిట్ బ్యూరుల సభ్యులు అభిప్రాయాలు తీసుకున్నారు.ఇందుకు సంబంధించిన మార్పులు చేర్పులపై మే నెలలో పార్టీ మహానాడు టీడీపీ నిర్ణయం వెల్లడవుతుంది.ఈసారి మహానాడును ఘనంగా నిర్వహించాలని సమావేశంలో టీడీపీ భావిస్తోంది.ఈలోపు పొలిట్ బ్యూరోలో మార్పులు, చేర్పులు లోకేశ్. చేయాలనుకుంటున్నారు నేటి పొలిట్ బ్యూరోలో ఈ అంశమే ప్రధాన అజెండాగా ఇదే అంశాన్ని ప్రస్తావించారు.. ఎవరిని తప్పించాలి.. ఎవరికి అవకాశం కల్పించాలి.. అనే అంశాలపైనే పొలిట్ బ్యూరో చర్చించింది. సభ్యులల్లో కొంత భిన్నాభిప్రాయాలు వెల్లడయ్యాయి.అయితే లోకేష్ ప్రతిపాదనలపై అందనిరి నుంచి దాదాపు సానుకూలత వచ్చిందంటున్నారు. ఒకవేళ పొలిట్ బ్యూరోలో ఏకాభిప్రాయం కుదిరితే వెంటనే మార్పులు, చేర్పులను కూడా ప్రకటించే అవకాశం తీసుకోవాలని సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.ఒకవేళ కుదరకపోతే మరో దఫా పొలిట్ బ్యూరో సమావేశమై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు స్పష్టం చేసారు.ఇక సీఎం చంద్రబాబు పొలిట్ బ్యూరో సభ్యులుగా ఉన్నవారి పట్ల.ఇతన పార్టీ పదవుల్లో వున్నవారి ఇటీవల కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నా విషయం చంద్రబాబు ప్రస్తావించారు. కూటమిలో భాగస్వామ్య పక్షాలతో సమన్వయంగా వ్యవహరించాలని ఆయన ఈ సమావేశంలో స్పష్టంచేసారు. ముఖ్యంగా పార్టీలో కొంతమంది నేతలు, ఎమ్మెల్యేలు గీతలు దాటుతున్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఇలాంటివాటిని ఎప్పటికప్పుడు అడ్రస్ చేయాలని పార్టీ భావిస్తోందని చంద్రబాబు స్పష్టం చేసారు.కొంత మంది మీడియా మీద, మహిళలపైన పార్టీ గైడ్ లైన్స్ దాటుతున్నారు. ఎవరైనా పార్టీ లైన్ దాటితే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైకమాండ్ సిద్ధమవుతోందపి సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.. అదే సమయంలో పార్టీకి ఎంతోకాలంగా సేవ చేస్తున్నా పదవులు దక్కని వాళ్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని.. తద్వారా వాళ్లను దారికి తెచ్చుకోవాలని భావిస్తోంది. మరోవైపు పార్టీలో అందరికీ పదవులు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి వరుసగా మూడుసార్లు ఓ పదవిలో ఉన్నవాళ్లను తప్పించి ఆ పదవిని కొత్త వాళ్లకు ఇవ్వాలని లోకేశ్ ఇటీవల సూచించారు. అలా చేస్తే చాలా మందికి అవకాశాలు దొరుకుతాయనేది ఆయన ఆలోచన. త్వరలోనే ఈ దిశగా పార్టీని అంతర్గతంగా ప్రక్షాళించేందుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సిద్ధమవుతున్నారు. ఈ అంశంలో తన.మనలేదని తాను,కేంద్రమంత్రి కింజరపు రామ్మోహనాయుడు వంటి వారు ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.కోటి సభ్యత్వాల నమోదు, పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత ఎన్నికలు మహానాడు లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పార్టీ అధ్యక్షుడు మినహా మిగతా ఎవరైన పార్టీ పదవులు మూడేళ్లకు మించి ఉండకూడదన్న అంశంపై పొలిట్ బ్యూరో ప్రతిపాదించే అవకాశం ఉంది. ఫిబ్రవరి నుంచి ఎమ్మెల్యేలతో పాటు పార్టీ నేతలు కూడా ప్రజల వద్దకు వెళ్లేలా కార్యచరణ చేపట్టనున్నారు.ఈసారి తెలుగుదేశం మహానాడు కడపలో నిర్వహించాలని చర్చ జరిగింది. మహానాడు తర్వాత పార్టీ రాష్ట్ర, కేంద్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ సున్నా అయిందని చంద్రబాబు విమర్శించారు. గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినా, ప్రజల్లోకి ఈ విషయాన్ని తీసుకెళ్లటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. 2014-19 మధ్య జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదని తేల్చిచెప్పారు. తల్లికి వందనం, అన్నదాతసుఖీభవ పథకాలు ఈ ఏడాదే ప్రారంభించాలని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవకి కేంద్రం 6 వేల రూపాయలు ఇచ్చినా మిగిలిన 14 వేలు రాష్ట్ర ప్రభుత్వమే భరించి 3 విడతల్లో 20 వేలు చెల్లిద్దామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెంచే మార్గాలు అన్వేషిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు సమావేశం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. 7 నెలల్లో ఆర్థికంగా చాలా సమస్యలు వచ్చినా ప్రతినెలా 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని, వరదల సమయంలో ప్రతిఒక్కరికి సహాయం చేశామని గుర్తు చేశారు. సూపర్6 అమలు చేయడం లేదంటూ మాట్లాడుతున్నారని, జూన్‌లోపు సూపర్6 అమలుకు కార్యాచరణ చేస్తున్నట్లు ప్రకటించారు. పద్మ అవార్డులు పొందిన తెలుగువారికి అభినందనలు పొలిట్ బ్యూరో తెలిపింది. బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటించటం పట్ల సభ్యులు అభినందనలు తెలిపారు. టీడీపీ సభ్యత్వాలు కోటి దాటడం పట్ల లోకేశ్‌కు అభినందనలు తెలిపారు. విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కాపాడిన సీఎంకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. సమావేశం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. 7 నెలల్లో ఆర్థికంగా చాలా సమస్యలు వచ్చినా ప్రతినెలా 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని, వరదల సమయంలో ప్రతిఒక్కరికి సహాయం చేశామని గుర్తు చేశారు. సూపర్6 అమలు చేయడం లేదంటూ మాట్లాడుతున్నారని, జూన్‌లోపు సూపర్6 అమలుకు కార్యాచరణ చేస్తున్నట్లు ప్రకటించారు. రెండు మాసాల్లో మత్స్యకారులకు డబ్బులు చెల్లిస్తామన్న మంత్రి, యువతకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో తప్పు చేసిన వారిని శిక్షించేందుకు ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైఎస్సార్సీపీ పెట్టిన అక్రమ కేసుల్ని నిర్ణీత కాలపరిమితిలో ఎత్తివేసేలా చూడాలని నిర్ణయించామన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా వారికి చెల్లించాల్సిన మొత్తం భూమి రూపంలో ఇచ్చేలా ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తగ్గిన 10 శాతం రిజర్వేషన్ కోటా పునరుద్ధరణ కు చట్టపరమైన అంశాలు పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈసారి మహానాడు కడప జిల్లాలో 3 రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. మే 27, 28 తేదీల్లో మహానాడు తీర్మానాలు, 29న భారీ బహిరంగ నిర్వహిస్తామన్నారు. మహానాడులో జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుని ఎన్నుకుంటామని వెల్లడించారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల స్థాయిలో ప్రతి శనివారం ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించామని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు

# సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** సీఐడీ మాజీ డీజీ, ఐపీఎస్ అధికారి సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఈ ఏడాది మే 31 వరకు సస్పెన్షన్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సంజయ్ సస్పెన్షన్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్ధారించింది. సంజయ్ సస్పెన్షన్‌పై నియమించిన కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగించాలని కమిటీ నిర్ణయించింది. దీంతో సంజయ్ సస్పెన్షన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఐడీ మాజీ చీఫ్‌గా, అగ్నిమాపకశాఖ డీజీగా ఉన్న సమయంలో పలు అవకతవకలకు పాల్పడ్డారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదికను పరిశీలించిన ప్రభుత్వం ఆయన కేసును ఏసీబీకి అప్పగించింది. కేసు నమోదు చేసిన ఏసీబీ ప్రాథమిక సాక్ష్యాధారాలు న్నాయని నివేదిక ఇవ్వడంతో పాటు ఆయనపై క్రిమినల్ కేసును నమోదు చేసింది. దీంతో సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆయన సస్పెన్షన్‌ను కేంద్రహోంమంత్రిత్వ శాఖ కూడా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో సంజయ్ సస్పెన్షన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సమావేశమై.. ఆయన సస్పెన్షన్‌ను పొడిగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మే 31 వరకు పొడిగిస్తూ కమిటీ సిఫార్సు చేసిన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. శుక్రవారం సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలను విడుదల చేసింది.



# ఎమ్మెల్యేలు రాజీనామా

>> రిషి, ఆదర్శనగర్ పవన్‌శర్మ, బిఎస్ జాన్, బిజ్వాసన్‌లు కూడా తమతమ ఎమ్మెల్యేల పదవులకు రాజీనామాలు చేసారు. రాజీనామాలు చేసిన ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్లు ఇవ్వలేదు. దీనితో ఎన్నికల్లో పోటీలోలేని ఈ ఏడుగురు శుక్రవారం రాజీనామాచేసారు. ఏపార్టీలో చేరాతమన్నది మాత్రం వారు స్పష్టంచేయలేదు. 70 మంది ఎమ్మెల్యేలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి ఐదోతేదీ పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

# గాడిన పడుతున్న రాష్ట్రం

>> మిగతా ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉందని ఈ సందర్భంగా అభ్యర్థులు సీఎంకు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణాగుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరా బత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్డీఏ పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని సూచించారు.ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని హితవు పలికారు. ఎన్నికల్లో అత్యుత్సహం పనికి రాదు క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్‌ఛార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముం దుకెళ్లాలని.ఈ విషయంలో మనమంతా ఏకపక్షమనే దిశలో మన అడుగులు పడాలన్నారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని చెప్పడం లేదని, గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసే దిశలో కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు.ప్రజలకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలన్నారు.

# నేటి నుంచి పెంపు

>> విలువలపై సగటున 6%శాతం వరకు పెంపు ఉంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ద్వారా శాస్త్రీయ విధానంలో అధ్యయనం చేయించింది. రిజిస్ట్రేషన్ విలువల పెంపును దృష్టిలో పెట్టుకొని క్రయ, విక్రయదారులతో శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ కనిపించింది. విశాఖ, కాకినాడ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, ఇతర నగరాల్లో ఈ పరిస్థితి నెలకొంది. రోజూ సగటున 40 రిజిస్ట్రేషన్లు ఉండే కార్యాలయాల్లో 60,80 చొప్పున నమోదయ్యాయి.

# 6.8% ఆర్థిక వృద్ధి

>> ఆర్థికసర్వేలో సూచించారు. ప్రైవేటు వినియోగం కూడా స్థిరంగా ఉందని ఆదాయ వ్యయాలు సమన్వయం సంతులనంచేసుకుంటూ పోతుంటే 2026లో ఆర్థికవృద్ధి 6.3 నుంచి 6.8 శాతంగా ఉంటుందని ప్రభుత్వం అంచనావేసింది. 2020-201 సంవత్సరంనుంచి కూడా జిడిపి రేటు 6.3 నుంచి 6.8శాతంగానే ఉంటోందని కొవిడ్ సంవత్సరంలో మాత్రం భారత్ ప్రతికూల వృద్ధిరేటు అంటే 5.8శాతంగా నమోదయింది. 2021-22 సంవత్సరంలో జిడిపి రేటు 9.7శాతంగా ఉందని 2022-23లో ఏడుశాతం, గత ఆర్థికసంవత్సరంలో 8.2శాతంగా ఉందని ఆర్థికసర్వేలోప్రస్తావించారు. అలాగే ఆహారద్రవ్యోల్బణం మరింత తగ్గుతుందని సీజనల్‌గా కూరగాయల ధరలు కొంతమేర తగ్గుతాయని, ఖరీఫ్ పంటల దిగుబడులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల ద్రవ్యోల్బణం మరింత తగ్గుతుందని అంచనా.

వాణిజ్యరంగంలో అనిశ్చితి, భౌగోళిక ఉద్రిక్తతలవల్లనే కొన్ని సవాళ్లు ఉంటాయన్నారు. ఇప్పటికే భారత్‌ప్రపంచస్థాయిలో పోటీతత్వంతో ముందుకుపోతోందని, దేశీయ ప్రాథమిక సూత్రాలను అమలుచేసుకుంటూ మరింత ముందుకు పోతుందని అన్నారు. క్రమానుగతంగా చేపట్టే సంస్కరణలు, నిబంధనల సడలింపులతో మరింత ముందుకు పోగలమని ఆర్థికసర్వేలో చూపించారు. కృత్రిమ మేధ ఫ్రేమ్‌వర్క్‌లో దుర్వినియోగం అరికట్టే టెక్నాలజీని కూడా అమలు చేయాలని సూచించారు. కార్పొరేట్ బాండ్ల మార్కెట్లలో ఎంట్రీ వ్యయాలు, సమాచార వ్యాప్తి, సెకండరీ మార్కెట్ సమస్యలు వంటి వాటిని పరిష్కరిస్తే ఈరంగంలోకి మరింత నగదులభ్యత పెరుగుతుందని అంచనావేసింది. 2024లో రూపాయి తరుగుదల బౌగోళిక ఉద్రిక్తతలకారణంగా డాలర్ ఒక్కసారిగా పెరగడం, అమెరికా ఎన్నికల పరంగా కొంత అనిశ్చితి కూడా రూపాయి క్షీణతకు దోహదంచేసింది.

2025లో మార్కెట్లు కొంత సర్దుబాటుకు గురవుతాయి. కొత్త రిటైల్ ఇన్వెస్టర్లుభారీ సంఖ్యలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువస్తారని ఆర్థికసర్వేలో అంచనా వేసారు.

# ప్రజాస్వామ్యానికి బిజెపి తూట్లు

>> పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా అవమానకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించామని, అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డిసెం బర్ 31న వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమం నిర్వహించాయని అయినా ప్రధాని నరేంద్ర మోడీ దీనిపై నోరు ఎత్తడం లేదని విమర్శించారు. ఛత్తీస్గడ్ ఎన్ కౌంటర్లపై సిపిఐ నిజ నిర్ధారణ కమిటీ నిజానిజాలను నిగ్గుతేలుస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న మేధావులను జైలుకు పంపుతున్నారని, వారికి బెయిల్ కూడా రాకుండా చేస్తున్నారని, ప్రశ్నిస్తున్న గొంతులను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తోందని రాజా అన్నారు. 1991 ప్రార్థన స్థలాల చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు.విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు సిపిఐ పూర్తిగా వ్యతిరేకమని, కార్యవర్గ సమావేశాల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగఢ్ లో నిర్వహించనునట్టు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించబోమని కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం సొంత గనులు ఇస్తామని కేంద్రం చెప్పలేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కేంద్ర ప్రభుత్వం చూపించలేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లౌకిక రాజ్యం విధానానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ మైనారిటీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తోందని విమర్శించారు. పార్టీ శతవార్షికోత్సవాల ముగింపు కార్యక్రమం డిసెంబర్ 26న ఖమ్మంలోనూ, డిసెంబర్ 24, 25 తేదీల్లో విజయవాడలో అంతర్జాతీయ సదస్సు లు జరపాలని కార్యవర్గ సమావేశం నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాల విజయవంతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగములు కుంభమేళా ప్రమాదాలపై ప్రస్తావన లేదని విమర్శించారు. సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అజీజ్ పాషా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి, సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# 3వ ఆర్థిక వ్యవస్థగా మారుతున్న భారత్

>> వంటి వివిధ బహుపాక్షిక వేదికలపై ప్రపంచం భారత్‌శక్తిసామర్థ్యాలు, ఉద్దేశ్యాలను గుర్తించిందని ప్రపంచ అస్థిరత సమయంలో భారత్ ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థిరత్వానికి మూల స్తంభంగా మారి ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచిందన్నారు. ప్రభుత్వం రెండువేల కోట్ల ఖర్చుతో మిషన్ మౌసమ్‌ను ఏర్పాటుచేసి రైతులకు ప్రయోజనం కలిగించిందని, రైతులకు గిట్టుబాటుధరలు అందించేందుకు నిరంతరం శ్రమిస్తోందని అన్నారు. పిఎం జన్మాన్‌యోజన, ధర్తీఆబా గిరిజన గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ వంటివి గిరిజన సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని సూచిస్తున్నాయన్నారు.

సికిల్‌సెల్ రక్తహీనతకు సంబంధించి ఆరోగ్యసమస్యలు కూడా ప్రత్యేక జాతీయ మిషన్‌పరిధిలో ఇప్పటివరకూ ఐదు కోట్లమందిని పరీక్షించారన్నారు. పేదరిక నిర్మూలనకోసం కృషిచేస్తున్న ప్రభుత్వం 25 కోట్లమందిని పేదరికంనుంచి విముక్తి కల్పించిందని, అర్హులందరికీ లబ్ధిచేకూరేలా సంక్షేమపథకాలను వేగంగా అమలుచేస్తున్నామన్నారు.

మధ్యతరగతిప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్లనిర్మాణంకోసం ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పొడిగించామనానరు. ఆయుష్మాన్‌భారత్‌పథకం కింద 70 ఏళ్లపైబడిన ఆరుకోట్లమంది వృద్ధులకు ఆరోగ్యబీమా అందిస్తోందని, అమృత్‌భారత్; నమోభారత్‌రైళ్లు నడుస్తున్నాయని, విద్యారంగంపై ప్రత్యేక ఫోకస్‌పెట్టియువతకు కొత్త ఉపాధి అవకాశాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యావిధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేసామని అన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు అని నేషనల్ రూరల్ లైవ్లీహుడ్‌మిషన్‌కింద 91 లక్షలకుపైగా స్వయం సహాయక బృందాలకు సాధికారత కల్పించి మూడుకోట్లమందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. భారత్ గ్లోబల్ ఇన్నొవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం అని నేషనల్ రీసెర్చి ఫౌండేషన్ ప్రారంభించామని, కృత్రిమ మేధరంగంలో భారత్ ఎఐమిషన్ మొదలుపెట్టామన్నారు. మానవసహిత అంతరిక్షప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించేరోజు ఎంతో దూరంలోలేదని, ఎంఎస్‌ఎంఇలకు క్రెడిట్ గ్యారటీ పథకాలు, ఇకామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.

డిజిటల్ టెక్నాలజీలో ప్రపంచ వేదికపై భారత్ కీలకంగా ఉందని యుపిఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధిచెందిన దేశాలుకూడా ప్రశంసించాయని, మెట్రోరైల్ నెట్‌వర్క 1000 కిలోమీటర్లు దాటిందని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద నెట్‌వర్క్‌గా నిలిచిందన్నారు. ఆరోగ్య సంరక్షణకోసం దేశంలో 1.75 లక్షల ఆరోగ్యమందిర్‌లను ఏర్పాటుచేసామని, కేన్సర్ వ్యాధిగ్రస్తులకోసం వారు ఉపయోగించే ఔషధాలపై కస్టమ్స్ సుంకం రద్దుచేసామని, గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్‌కోసమే యువిన్‌పోర్టల్ పనిచేస్తోందన్నారు. జమ్ముకాశ్మీర్‌లో 370 అధికరణం రద్దుతర్వాత పరిస్థితులు ఎంతో మెరుగయ్యాయని, సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గతభద్రతకోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని, వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరిందని, నక్సల్స్ ప్రభావితజిల్లాలసంఖ్య 38కి తగ్గిందన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ సుస్థిరలతో ప్రపంచానికే భారత్ స్ఫూర్తిదాయకమని ఇపుడు వికసిత్‌భారత్ నిర్మాణమే మనముందున్న ఏకైకలక్ష్యమని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-02-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల తదియ ఉ.11.39
పూర్వాభాద్ర రా.2.32
వర్జ్యం ఉ.10.10-11.40
దు.ఉ.6.48-8.21
శుభసమయం : ఉ.8.30-9.15, సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** చికాకులు, మానసిక అశాంతి. ఆర్థిక పరిస్థితి నిరుత్సాహ పరుస్తుంది. రుణబాధలు తప్పవు.

**వృషభం:** కీలక నిర్ణయాలలో జాప్యం జరిగిన నిదానంగా తీసుకుంటారు. ఇంటా బయట ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** ఆలోచనలు నిలకడగా ఉండవు. రుణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. వాహన సౌఖ్యం.

**కర్కాటకం :** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. కాంట్రాక్టు లభిస్తాయి.

**సింహం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. దైవ దర్శనాలు. వాహనాలు కొనుగోలు.

**కన్య :** వాహనయోగం. దూర ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సన్నిహితుల కలయిక.

**తుల :** అనారోగ్యం. ప్రతి విషయాలలో చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఖర్చులు పెరిగినా సమర్థవంతంగా తీరుస్తారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వస్తు కొనుగోలు చేస్తారు.

**మకరం:** ఇంటిలో ప్రశాంతత వాతావరణం నెలకొంటుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** కొత్తమిత్రులు పరిచయమవుతాయి. సంఘంలో ఆదరణ పొందుతారు. నూతన వస్తువులు కొనుగోలు.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వస్త్రా కొనుగోలు వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఒకరోజు వాహనసేవలకు సిద్ధం !



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న మంగళవారం రధసప్తమి పర్వదినం సందర్భంగా ఒకేరోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడువాహనాలపై ఊరేగనున్నారు. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 8గంటల వరకు జరిగే ఈ వేడుకలకు 2లక్షలమందికిపైగా భక్తులు తరలివస్తారని అంచనావేసి తదనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పటిష్ట ఏర్పాట్లపై శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. టిటిడి బోర్డుసభ్యులు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఇన్‌ఛార్జి సివిఎస్ఒ మణికంఠచందోలు,టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవి తదితర అధికారులతో గంటన్నరకుగాపై సమీక్షించారు. అనంతరం ఛైర్మన్ నాయుడు వివరాలను మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ఫిబ్రవరి 4వతేదీ రానున్న మంగళవారం సూర్యజయంతి పర్వదినం పురస్కరించుకుని మలయప్పస్వామి ఉత్సవమూర్తి ఉదయం 5.30గంటలకు తొలివాహనసేవగా సూర్యప్రభపై ఆలయమాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఆ రోజు ఉదయం 6.44గంటలకు సూర్యోదయం కానున్నందున సూర్యకిరణాలు స్వామివారిపై ప్రసరిస్తాయన్నారు. అనంతరం ఉదయం 9గంటలకు చిన్నశేషవాహనం ఇలా రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలు ఉంటాయన్నారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో పోలీసులు, శ్రీవారిసేవకులు, ఎస్‌పిఎఫ్, ఆక్టోపస్, విజిలెన్స్ బలగాలు భద్రతాపరంగా, సేవలకు సిద్ధంగా ఉంటారన్నారు. దాదాపు 3లక్షలమంది లోపు భక్తులు రావచ్చని అంచనాతో అన్ని ఏర్పాట్లు తీసుకున్నామన్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులనునియవి ఎస్తున్నా మన్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని, అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేస్తున్నారు. భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన చర్యలు తీసుకున్నారు. 8లక్షల లడ్డూలు అదనంగా నిల్వఉంచడం జరుగుతుందన్నారు.

**- సీనియర్ అధికారులతో మాడవీధుల్లో పర్యవేక్షణ**
**- సమన్వయంతో మెరుగైన భద్రతా ఏర్పాట్లు**
**- అత్యవసర సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**

**- 4న అన్ని దర్శనాలు రద్దు:** 4వతేదీ మంగళవారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు, బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశామని ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 3వతేదీ నుండి 5వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ల జారీని నిలుపుదలచేశారు. తిరుమలలో ఎల్‌ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేసి వాహనసేవలను ప్రత్యక్షప్రసారం చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు భక్తులకు సమాచారం అందించేందుకు పబ్లిక్ అడ్రసింగ్ విధానం కూడా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

**- ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** 4వతేదీ ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవ చివరగా ముగుస్తుంది.

**- పుష్కరిణిలో పటిష్ట భద్రత:** ఏడువాహనసేవల్లో భాగంగా 4వతేదీ మధ్యాహ్నం చక్రస్నానం జరుగుతుంది. పుష్కరిణిలో భక్తులు పెద్దసంఖ్యలో పవిత్ర స్నానాలాచరించే అవకాశం ఉడటంతో ఎన్‌డిఆర్‌ఎఫ్, గజ ఈత గాళ్ళను సిద్ధంగా ఉంచడం జరుగుతుందని ఇఒ శ్యామలరావు తెలిపారు.



## డా.ప్రభావతికి సుప్రీంలో ఊరట

### డి.స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్, ఎంపీగా ఉన్న సమయంలో రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. హైకోర్టు తీర్పుపై సుప్రీం ధర్మాసనం స్టే విధించింది. అయితే విచారణకు సహకరించాలని ప్రభావతిని ఆదేశించింది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న ప్రభావతికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. కేసు విచాణ దశలో ఉన్నందున ఆమె దాఖలు చేసిన యాంటిసిపేటరీ బెయిల్‌ను మంజూరు చేయడానికి హైకోర్టు తిరస్కరించింది. అంతకు ముందు గుంటూరు జిల్లా కోర్టుకు ఆమె ముందుస్తు బెయిల్ పిటిషన్ తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో ఆమె సవాల్ చేశారు. ప్రభావతి పిటిషన్ ను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారించింది. రఘురామ ఈ కేసులో కెవియట్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ కేసులో తన వాదనలు వినాలను ఆయన తన న్యాయవాది ద్వారా కోర్టును అభ్యర్థించారు. వీటిని పరిశీలించిన ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఆ తర్వాత 2 వారాల్లో రిజాయిండర్ దాఖలు చేయాలని పిటిషనర్‌ను ఆదేశించింది. విచారణకు డాక్టర్ ప్రభావతి హాజరుకావాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. తదుపరి ఉత్తర్వుల వరకు హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చిన ధర్మాసనం, 4 వారాలకు విచారణను వాయిదా వేసింది. రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఏ5గా ప్రభావతి ఉన్నారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు భారీ విరాళం



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో దాత లు పలు పథకాలు, ట్రస్ట్‌లకు భారీమొత్తంలో విరాళాలను అందిస్తున్నారు. శుక్రవారం ఉదయం తమిళనాడు చెన్నైకి చెందిన క్యాపిటల్ కంపెనీ ఎండి,సిఇఒ వెంకటేశ్ కన్నప్పన్ టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఒకకోటి రూపాయలు విరాళాల డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## తొక్కిసలాట ఘటనలో గాయపడిన బాధితురాలికి పరిహారం అందజేత



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్త ప్రతినిధి:** పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చి తిరుపతిలో 8వతేదీ జరిగిన తొక్కిసలాటలో గాయపడి కోలుకున్న బాధితురాలికి టిటిడి ఆర్థిక పరిహారాన్ని అందజేసింది. కడపజిల్లా వీరనాయనపల్లి మండలం సర్వరాజుపేటకాలనీకి చెందిన జి.శైలజ 8వతేదీ జరిగిన తొక్కిసలాటలో గాయపడింది. వైద్యచికిత్సలనంతరం కోలుకుంది. ఆమెకు శుక్రవారం తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశానికి ముందు క్యాంపు కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ,బోర్డుసభ్యులు జ్యోతులనెహ్రూ, శాంతారాం 2లక్షల రూపాయలు డిడిని ఆమెకు అందజేశారు.

## అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రవేశనిష్క్రమణ మార్గాలు

### - భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు



**తిరుమల,జనవరి 31ప్రభాత వార్తప్రతి నిధి:** సూర్య జయంతి పర్వదినం ఫిబ్రవరి 4వతేదీ రానున్న మంగళ వారం రథసప్తమిన ఏడువాహనాలపై ఏడుకొండలస్వామి భక్తులకు కటాక్షించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ మాఢవీధుల్లో ఏడువాహనాల వీక్షణకు 3లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున గ్యాలరీల్లోకి సాఫీగా ప్రవేశించేలా ,తిరిగి వెలుపలకు వెళ్ళేలా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగింది. మాఢవీధుల్లో అత్యాధునిక సౌకర్యాలతో జర్మన్‌షెడ్లు నిర్మించారు. అందులో అత్యవసర మరుగుదొడ్లు సదుపాయం, అగ్నిమాపక నివారణ పరికరాలు, పోలీసు,విజిలెన్స్, ఆక్టోపస్, ఎస్‌పిఎఫ్ బలగాలతో భద్రతను పర్యవేక్షిస్తారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 1.25లక్షలమంది భక్తులు వేచివుండే అవకాశం ఉంది.

వీరందరినీ మంగళవారం వేకువజాము నుండే మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు ,అత్యవసరగేట్లను శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నర్సిరెడ్డి,పనబాకలక్ష్మి, జ్యోతులనెహ్రూ, ఆనంద్‌సాయి. ఎంఎస్‌రాజు, శాంతారామ్, నరేశ్, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మణికంఠచందోలు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, సిఎస్ఒలు ఎస్వీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి తనిఖీ చేశారు. గత అనుభవాలను, అపశృతులు,విషాదఘటనలను దృష్టిలో ఉంచుకుని రథసప్తమికి పటిష్టంగా ఏర్పాట్లు చేయడంతోబాటు భక్తుల నియంత్రణపై సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. భక్తులు గ్యాలరీల్లోకి చేరుకున్న తరువాత నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,కాఫీ పంపిణీ, మరుగుదోడ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్యాలరీల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఛైర్మన్ నాయుడు అధికారులను ఆదేశించారు.

# 'న భూతో నభవిష్యత్' అన్నట్లుగా శివరాత్రి ఉత్సవాలు

### ముగ్గురు మంత్రులతో సమీక్ష - దక్షిణ భారత్ సిఎంలకు ఆహ్వానం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త** శ్రీకాళ హస్తీశ్వరుని శివరాత్రి బ్రహ్మోత్సవాలు - న భూతో నభ విష్యత్తు' అన్నట్లుగా నిర్వహించ నున్నామని ఎంఎల్‌ఏ వెల్లడించారు.ఇక్కడి పంచాయతీరాజ్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళ పాటు రహస్యంగా కొట్లు వెచ్చించి నిర్వహించిన శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అవకతవకలు,అవినీతి చోటు చేసుకుందన్నారు.కానీ ఈ ఏడాది ఓ వైపు అభివృద్ధి మరో వైపు శివరాత్రిని జవాబుదారితనం పారదర్శకతతో నిర్వహించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నామన్నారు. శనివారం జిల్లా ఇన్‌చార్జి, రెవెన్యూశాఖమంత్రి సత్యకుమార్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు విచ్చేస్తున్నారని అంతే కాకుండా శివరాత్రిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. నలుగురు సిఎంలు అయిన నారాచంద్రబాబు నాయుడు, తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్, మహారాష్ట్ర సిఎంలను ప్రత్యేకంగా కలవడంతో పాటు కేంద్రంలో ప్రధాని మోడీ, అమిత్‌షా, ఇతర మంత్రులను ప్రత్యేకంగా కలసి శివరాత్రులకు ఆహ్వానించడంతో పాటు సినీనటుడు అమితా బచ్చన్, చిరంజీవి, నాగార్జున, వెంకటేష్‌లను ఆహ్వానిస్తామన్నారు. శివరాత్రికి రూ.500 టిక్కెట్టులను రూ.200లకు స్థానికులకు ఇస్తామన్నారు. రెండు రోజులు స్థానికులకు ఆధార్‌కార్డుతో ఉచిత దర్శనం కల్పించనున్నా మన్నారు. నారాలోకేష్ ఇచ్చిన మాట ప్రకారం వాట్సాప్ ఈగవర్నెస్ అందుబాటులోకి తెచ్చి ఇందులో 161 సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. శివరాత్రికి ఇప్పటికే ముంబాయి, డిల్లీనుంచి లైటింగ్‌లు తెప్పిం చామని హైదరాబాదు నుంచి పూలడెకరేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 1వ గేటు నుంచి రూ.200 టిక్కెట్లు పొందిన భక్తులు, 3వ గేటు నుంచి రూ.500 టిక్కెట్లు తీసుకున్న భక్తులు, 4వ గేటు నుంచి విఐపిలకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. విఐపిలతో పాటు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. వృద్ధులు, చిన్నారుల తల్లిదండ్రులు రూ.200 టిక్కెట్టు తీసుకున్నా వారిని రూ.500లుతో పంపిస్తామన్నారు.

**వ్యవసాయానికి ప్రాధాన్యత:ప్రాజెక్టుల పూర్తికి చర్యలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే ఎస్ఎస్‌కెనాల్‌పూర్తి, మల్లెమడుగు, స్కిట్‌లు మూడు సంవత్సరాల్లో అందుబాటులోకి వస్తాయన్నారు. బెల్ ప్రాజెక్టులు అమలు చేయడమే లక్ష్యం అన్నారు. గ్రామాల్లో స్మశానాలకు దారులు ఏర్పాటు చేసి అక్కడ బోరు, ప్రహరీగోడ అందబాటులోకి తెస్తామన్నారు. రూ.22లక్షలతో కళ్ళిపూడి వద్ద ఉన్న తెలుగుగంగ కాలువపై బ్రిడ్జి ఏర్పాటు చేస్తామన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఇందుకు టెండర్లు పిలుస్తామన్నారు. శివం టు శివం రోడ్డుకు త్వరలోనే టెంకాయకొడు తామన్నారు. చకచకా శివరాత్రి పనులు చేస్తున్నామన్నారు.

## క్షతగాత్రులకు సాయం అందించేవారికి.. నగదు బహుమతులు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**తిరుపతి హెల్త్, జనవరి 31 ప్రభాతవార్త :** క్షతగాత్రులకు సాయం అందించే వారికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్విమ్స్ సర్కిల్‌లో జిల్లా రవాణాశాఖాధికారి కొర్రపాటి మురళీ మోహన్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికానాజ్, రహదారి భద్రతా విభాగ వైద్యురాలు డాక్టర్ పూజవాణి ఉపాధ్యాయ గుడ్ సమారిటన్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రహదారి ప్రమాదాలు జరిగినపుడు క్షతగాత్రులని తక్షణమే వైద్యశాలకు తరలించే ప్రక్రియలో సహాయ పడే ఒక మంచి సమారిటన్‌ను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా బహుమతి రూపంలో రూ. 5వేలు నగదులో పాటు ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి తెలియజేశారు. అంతే కాకుండా వారికి పోలీస్, న్యాయం సాయం అందిస్తామని మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ అన్నారు. వైద్యురాలు పూజా వాణి జయరాం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన మొదట గంట అంటే గోల్డ్ అవర్‌లోపు బాధితులకి సరైన వైద్య చికిత్స అందితే ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. ఈ సందర్భంగా పాత మెటర్నటీ ఆస్పత్రి నుంచి స్విమ్స్ ఆస్పత్రి వరకు జిల్లా ప్రధాన వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయ సిబ్బందితో ప్రచార ర్యాలీని నిర్వహించారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన సివిల్ సప్లై కమిషనర్ సౌరభ్ గౌర్ ఐఎఎస్

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సౌరభ్ గౌర్ ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఈ సమావేశంలో సచివాలయంలోని రెండో బ్లాక్‌లో ఉన్న మంత్రి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పౌరసరఫరాల వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించడం నాణ్యమైన సేవలను ప్రజలకు చేరువ చేయడం వంటి అంశాలపై చర్చించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రజలకు నాణ్యమైన మరియు పారదర్శక సేవలు అందించేందుకు పాలనలో సమర్థతను పెంచాలని సూచించారు. కమిషనర్ సౌరబ్ గౌర్ ప్రభుత్త లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సీమలో రైల్వే జిఎం విస్తృత తనిఖీలు



సీమలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే,జనవరి 31,ప్రభాత వార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ గుంతకల్లు రైల్వే డివిజన్‌లో రాయలసీమ జిల్లాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. వార్షిక తనిఖీలలో భాగంగా ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాతో పాటు జోన్,డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధి కారులతో కలిసి ఆయన తిరుపతి,తిరుచానూరు,రాజంపేట,కడప రైల్వే స్టేషన్లను తనిఖీ చేశారు. తిరుచానూరులో రైల్వే సిబ్బంది సౌకర్యార్థం నిర్మిస్తున్న రైల్వే కళ్యాణ్ మండపాన్ని ఆయన శంకుస్థాపన చేశారు. పలుచోట్ల రైలు మార్గాన్ని పరిశీలించారు. అనంతరం గుంతకల్లు చేరుకొని సంబంధిత ఉన్నతాధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించి ఆర్థిక సంవత్సరం ముగింపుకు మరో రెండు మాసాలే ఉన్నందున నిర్ధేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. అదనపు డిఆర్ఎం సుధాకర్,ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు శ్రీనివాస్, మనోజ్, శ్రావణ్‌కుమార్, మురళీకృష్ణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## అప్పులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి:

### వైఎస్సార్‌సి అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్



**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడు నెలల్లో చేసిన రూ.1.19 కోట్ల అప్పులపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి, ఆ అప్పు ఎలా ఖర్చు చేశారో చెప్పాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఆ బాధ్యత కచ్చితంగా సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ఉందని ఆయన తేల్చి చెప్పారు. రాజకీయాల్లో తనంత అనుభవజ్ఞుడు లేడని చెప్పే చంద్రబాబు ఎన్నికల ముందు గొప్పగా ప్రచారం చేసిన సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకుండా సాకులు చెప్పడం సరికాదని స్పష్టం చేశారు. కరోనా సంక్షోభంలో ఎలాగైతే వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను కొనసాగించారో అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు పని చేయాలని సూచించారు. పథకాలు అమలు చేయబోమని చంద్రబాబు చెబుతున్నా పవన్‌కల్యాన్ తేలు కుట్టినా దొంగలా సైలెంట్‌గా ఉండటానికి కారణమేంటని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కాకుమాను రాజశేఖర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో చంద్రబాబు తన చేతగాని తనాన్ని కప్పి పూచ్చుకోవడానికి అభూత కల్పనలతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. కేవలం ఏడు నెలల కాలంలో ప్రజలు చంద్రబాబు చేతిలో మరో సారి మోసపోయామనే ఆవేదనతో ఉన్నారన్నారు. ఇప్పటి ప్రభుత్వం అప్పులు భారీగా ఎందుకు చేస్తుందో కచ్చితంగా ప్రజలకు తెలియాల్సి ఉందన్నారు.

## విత్తు ఒక్కటే.. మొక్కలు మూడు!



**అంబాజీపేట,జనవరి 31, ప్రభాతవార్త:** భూమిలో పాతిన విత్తు ఒక్కటే.. కాని ఆ విత్తు నిండి మొలిచిన మొక్కలు మూడు.. సాధారణంగా ఒక కొబ్బరి కాయ నుండి ఒక మొక్క మాత్రమే మొలుస్తుంది. కొన్ని సందర్భాలలో రెండు మొక్కలు కూడా మొలుస్తుంటాయి. అదే కొబ్బరికాయకు మూడు మొక్కలు మొలిచి మరింత ఆశ్చర్యపర్చింది. అలాంటి ఆశ్చర్యానికి వేదికయ్యింది స్థానిక పశువుల సంత సమీపంలోని హడ్కో కాలనీ శివారులో ఉన్న నూదాబత్తుల శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రం. శ్రీనివాసరావు తన కొబ్బరి తోటలో చెట్ల నుండి రాలి పడిన కొన్ని కొబ్బరికాయలను పాతిపెట్టారు. పాతిన మూడు నెలలకు చూడగా ఒక కొబ్బరికాయ నుండి మూడు మొక్కలు మొలిచినట్లు గుర్తించారు. స్థానికులు సమాచారంతో కొబ్బరి మొక్కలను ఆసక్తిగా తిలకించేందుకు రైతులు, స్థానికులు వస్తున్నారు. ఈ విషయంపై స్థానిక కొబ్బరి పరిశోధనా కేంద్ర అధిపతి డాక్టర్ ఎన్. బి.వి.చలపతిరావును వివరణ కోరగా జన్యుపర లోపం వల్ల మూడు మొక్కలు మొలుస్తాయన్నారు. మానవులలో ఒక్కక్క సారి ఇద్దరు కవల పిల్లలు, (ట్విన్స్ )మరికొన్ని సందర్భాల్లో ముగ్గురు(ట్రిప్లేట్స్ )జన్మిస్తుం టారని, అలాగే మొక్కలలో కూడా జరుగుతుందన్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక కొబ్బరి కాయ నుండి మూడు మొక్కలు మొలవటం వింతైన విషయమని డాక్టర్ చలపతిరావు పేర్కొన్నారు.

## చుండూరు వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం



విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు పంపిణీ చేస్తున్న దృశ్యం



పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 31, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంకు ఉపసంస్థ అయిన సివిరెడ్డి చారిటీస్ సంస్థ కు చెందిన ధార్మిక రత్న చుండూరు వేంకటరెడ్డి సేవలు చిరస్మరణీయమని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం డిప్యూటీ ఇఒ ఎం రత్నరాజు అన్నారు. శుక్రవారం సివి రెడ్డి చారిటీస్ ప్రాంగణంలో ధార్మిక రత్న చుండూరు వేంకటరెడ్డి 44వ సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి పేదవిద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, పేదలకు బట్టలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మ ఆలయంలో ఇద్దరి పదవీవిరమణ:** దుర్గమ్మ ఆల యంలో డిప్యూ టి ఇంజ నీర్ వేంకటేశ్వరరావు, పర్యవేక్షకుడు అమృతరావు సుమారు ముప్పై సంవత్సరాల సేవలందించి శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా ఇఓ కె రామచంద్రమోహన్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిటైరైన ఉద్యోగులకు ఘనంగా డిప్యూటిఇఓ ఎం రత్నరాజు, ఇతర అధికారులు, సిబ్బంది సత్కరించారు. రిటైరైన వారు దుర్గమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్న అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను డిప్యూటి ఇఓ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. ఇతర అధికారులు, ఏఇఓలు, సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## 7వమైలు వద్ద ఇఒ ఆకస్మికతనిఖీలు



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమికి ముందే తిరుమల మొదటిఘాట్‌లో నడకదారిలో 7వమైలు సమీపంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు సాధారణభక్తుడిలా ఆకస్మిక తనిఖీలు చేశారు. శుక్రవారం రాత్రి ఆయన తిరుపతికి దిగే సమయంలో గాలిగోపురం, 7వమైలు ప్రాంతాల్లోని దుకాణాలను, వాటి లైసెన్స్‌లను, పారిశుధ్యం వాటిపై ఆకస్మికంగా తనిఖీ చేయడంతో దుకాణాదారులు ఒకింత ఆశ్చర్యచకితులయ్యారు. వెంట ఎవరినీ తీసు కెళ్ళకుండా ఈ తనిఖీలు చేయడం విశేషం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.281/EE/R&B/VZM/2024-25 తేది: 29.01.2025
విజయనగరం జిల్లాలో (ఆర్ & బి) డివిజను పరిధిలో కార్యనిర్వాహక ఇంజనీరు, (ఆర్ & బి) విజయనగరం వారికి ఒక అద్దె వాహనము కొరకు టెండరు పిలువబడినది. మొత్తం విలువ: రూ.1.05 లక్షలు. టెండరు స్వీకరణ కొరకు ఆఖరు తేది: 14.02.2025 సా.4.00గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్ & బి), విజయనగరం.
DIPR.NO. 15285/CL/ADVT/1/1/2022-23 తేది: 31.01.2025

1-2Pg6exHMNWJQE.qxdo/p:1-2Pg6exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1



## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టైంస్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వినతి



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**విజయవాడ, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వోద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టైంస్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు డా పోతుల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతిపత్రం శుక్రవారం అందించారు. వారికి ఎటువంటి ఉద్యోగ భద్రత లేకపోవడంతో భవిష్యత్తుపై బెంగతో మానసిక రుగ్మతల బారిన పడుతున్నారని, అనేకమంది ప్రాణాలు కూడా కోల్పోయారని, ఈ తరుణంలో ఆయా ఉద్యోగులపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడి పలు ఇబ్బందులు పడుతున్నారని వారి బాధలను అర్థం చేసుకుని వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని కోరారు.



**తిరుమల,జనవరి 31(ప్రభాతవార్తప్రతినిధి):** పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు ముందే తిరుపతిలో జరిగిన పెద్ద పొరపాట్లు, నిర్లక్ష్యం వెరసి ఆరుగురు భక్తుల ప్రాణాలు తీయడం, 51మందికిపైగా క్షతగాత్రులైన ఘటన టిటిడి చరిత్రలోనే తొలిసారిగా నమోదైంది.ఈ విషాద ఘటన టిటిడిలో ప్రతి ఒక్కరి బాధ్యతను, భద్రతను కొన్ని ఉత్సవాలు గుర్తుచేసేలా మారాయి. ఆఫ్‌లైన్‌లో వైకుంఠద్వారదర్శనాలకు టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకునేందుకు జనవరి 8న తిరుపతికి వచ్చిన పెద్దసంఖ్యలో వేలాదిమంది భక్తులను నియంత్రించడంలో పోలీసు, టిటిడి అధికారులు విఫలమయ్యారనే అపవాదు మూటగట్టుకున్నారు. ఇప్పటికే ఈ ఘటనపై న్యాయవిచారణ జరుగుతున్న తరుణంలో మాఘమాసంలో రానున్న 4వతేదీ మంగళవారం ఒకేరోజు మినీబ్రహ్మోత్సవం ఏడువాహనాలపై మలయప్ప ఊరేగనున్నారు. ఈ వేడుకలకు

# వెంటాడుతున్న గత పొరబాట్లు

## 4న తిరుమలలో అంతా సవ్యంగా జరగాలన్న ప్రయత్నాలు

తమిళనాడు, కర్నాటక,తెలుగురాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం పరిపాటి. ఈ నేపధ్యంలో టిటిడి పాలకమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారులు మళ్లీ పొరపాట్లు, తప్పిదాలు జరగకుండా ఎవరికివారే అప్రమత్తమవుతున్నారు. ఇందులో ఒకభాగంగా శుక్రవారం టిటిడి బోర్డు కూడా అత్యవసరంగా సమావేశమై 4వతేదీ భక్తుల భద్రత, ఏర్పాట్లు, సేవలందించడం,అధికారులతో సమన్వయంగా వ్యవహరించడం వంటివాటిపై సమీక్షించడం ప్రాధాన్యతగా మారింది. ఏకంగా ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు,బోర్డు సభ్యులు గతంలో జరిగిన పొరపాట్లు, తప్పులు మళ్లీ జరగకుండా చూడాలనేది వారిలో ప్రస్ఫుటంగా కనిపించిన విషయం. ఉన్నపళంగా బోర్డు సభ్యులు ,అధికారులు బాధ్యతతో ఆలయ మాడవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లు, అక్కడ సౌకర్యాలు, భద్రత వరకూ తీసుకోవాల్సిన మరింత జాగ్రత్తల వంటివాటిపై నిశితంగా పరిశీలించారు. భక్తుల ప్రశాంతంగా,సాఫీగా గ్యాలరీల్లోకి చేరుకునేలా,తిరిగి బయటకు వెళ్లేలా చూడటంలో పోలీసులు, టిటిడి విజిలెన్స్, ఆక్టోపస్, ఏపిఎస్‌పి బలగాలు అనుక్షణం అప్రమత్తంగా గేట్ల వద్ద కాపలా ఉండాలని ఆదేశించారు.

2లక్షలమంది భక్తులు వచ్చినా మాడవీధుల్లోని గ్యాలరీల్లో 1.25లక్షలమంది భక్తులు మాత్రమే ఉండే అవకాశంఉంటుంది. అదనంగా భక్తులు తిరుమలలో వేచివుండేలా,వాక్యూ వాహనసేవలు వీక్షించేలా పెద్దఎల్‌ఇడి స్క్రీన్లను ఏర్పాటుచేస్తున్నారు. ఇక్కడా కూడా భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, కాఫీ,టీ,పాలు అందించేలా అదనపు సిబ్బందిని సిద్ధంచేస్తున్నారు. ఎక్కడా కూడా భక్తులు తోపులాటకు తావులేకుండా చూడాలని బోర్డు సభ్యులు సేవకుల్లా సేవలందించేందుకు కొందరు ముందుకురావడం కొసమెరుపు. సాధారణంగా తిరుమలలో ఏడాదిలో తొమ్మిదిరోజులు ఏడుకొండలస్వామికి బ్రహ్మోత్సవాలు జరిగితే ఉదయం,రాత్రి రెండు వాహనాలు ఊరేగుతాయి.

అలాంటిది 4వతేదీ ఒకేరోజు ఏడువాహనసేవలు జరగనుండటం, భక్తులు చక్రస్నాన సమయంలో పవిత్రస్నానాలకు పుష్కరిణిలోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున క్యూలైన్లు పటిష్టత, అనుమతించే విషయాలపై మరోసారి కీలకంగా పరిశీలించడం బాధ్యతను గుర్తుచేసినట్లుతోంది. రథసప్తమిని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలనే విషయంపై పాలకమండలి, అధికారులు తలమునకలయ్యారు.

## సెక్రటేరియట్‌లో విజిటర్లపై ఇక నిరంతర నిఘా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 31:** తెలంగాణ సెక్రటేరియట్‌లో భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) ఆధ్వర్యంలో సెక్రటేరియట్ భద్రత మరింత పెంచనున్నారు. భద్రత 24 గంటల పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. 300 సిసి కెమెరాలతో సెక్రటేరియట్ బయట లోపల నిరంతర నిఘా ఉంచనున్నారు. విజిటర్లు సెక్రటేరియట్‌లోకి ఎంట్రీ అయినప్పటి నుంచి ఎగ్జిట్ అయ్యే వరకు వారి కదలికలను పోలీసులు రికార్డు చేయనున్నారు. ఇటీవలే సెక్రటేయట్‌లో నకిలీ ఐడీ కార్డుతో అధికారిగా చెలామణి అయిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. దీంతో సెక్రటేరియట్‌లో ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించాలని ఎస్పీఎఫ్ నిర్ణయించింది.సెక్రటేరియట్‌లో రికార్డు అయిన మొత్తం డేటాను 5 నెలల పాటు అందుబాటులో ఉంచేలా సర్వర్లను ఏర్పాటు చేశారు. సచివాయంలో ప్రతిరోజు సిఎం సహా మంత్రులు ఐఏఎస్ అధికారులు విధులు నిర్వహిస్తుంటారు. వీరి భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

## టెన్త్ స్పెషల్ క్లాసు విద్యార్థులకు స్నాక్స్

### నేటి నుంచే ప్రత్యేక క్లాసులు ప్రారంభం

### 38 రోజులపాటు కొనసాగింపు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో టెన్త్ క్లాసు విద్యార్థులకు నేటి(శనివారం) నుంచి స్పెషల్ క్లాసులు ప్రారంభం కానున్నాయి. స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల విద్య ప్రత్యేకంగా స్నాక్స్‌ను అందించనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా స్పెషల్ క్లాసులను పాఠశాల విద్య నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా నేటి నుంచి ప్రారంభించనున్న స్పెషల్ క్లాసులు 38 రోజులపాటు కొనసాగ నున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20 వరకు స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, మోడల్ స్కూళ్లలో 10వ తరగతి చదువుతూ ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్‌ను అల్పాహారంగా అందించనుంది. 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేం దుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దసరా తర్వాత చాలా చోట్ల మొదలయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు భోజనం తింటే.. ప్రత్యేక తరగతులు పూర్తయి ఇళ్లకు వెళ్లడానికి ఇతర గ్రామాల విద్యార్థులకు రాత్రి 7 గంటలవుతోంది. అప్పటి వరకు ఏమీ తినకపోవడంతో విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడుతున్నారు. గతంలో కలెక్టర్ల నిర్ణయం మేరకు కొన్ని జిల్లాల్లో సాయంత్రం పూట స్నాక్స్ అందించేవారు. 2023లోనూ విద్యాశాఖనే సమగ్ర శిక్ష ద్వారా స్నాక్స్‌ను అందించేలా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి 21వ తేదీ నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదలవుతున్నందున.. నేటి(ఫిబ్రవరి 1) నుంచి మార్చి 20 వరకు పాఠశాలలు నడిచే 38 రోజులపాటు అల్పాహారం(స్నాక్స్) అందించనున్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 చొప్పున మంజూరు చేశారు. రాష్ట్రంలో సుమారు 4,500 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 194 మోడల్ స్కూళ్లలో సుమారు 1.90 లక్షల మంది టెన్త్ చదివే విద్యార్థులున్నారు. వారికి 38 రోజులకు సుమారు రూ.11 కోట్ల బడ్జెట్ అవసరమని అధికారులు అంచనా వేశారు. స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు ఉడకబెట్టిన పెసర్లు, పల్లీలు బెల్లం, చిరుధాన్యాలతో చేసిన మిల్లెట్ బిస్కెట్లు, ఉడకబెట్టిన బొబ్బర్లు, ఉల్లిపాయ పకోడి, ఉడకబెట్టిన శనగలు.. రోజుకొక రకం ఇవ్వనున్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీల మహిళల ద్వారానే స్పెషల్ క్లాసు విద్యార్థులకు స్నాక్స్‌ను అందించనున్నారు.

## హైదరాబాద్‌లో గులియన్ బారే సిండ్రోమ్ కేసు నమోదు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** నగరంలో ఓ మహిళకు గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) కేసు నమోదైంది. సిద్దిపేట మండలానికి చెందిన మహిళకు జీబీఎస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధరించారు. బాధితురాలు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్స్‌పై చికిత్స పొందుతోంది. ఇప్పటికే మహారాష్ట్రలో వంద వరకు ఈ కేసులు నమోదైన విషయం తెలిసిందే.గత కొన్ని రోజులుగా మహారాష్ట్రలో గులియన్ బారే సిండ్రోమ్ కేసులు నమోదవడం ఆందోళనకు గురిచేస్తోంది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగనిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది.ఆ రుగ్మత బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

### వాక్‌థాన్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 31, ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.శుక్రవారం నగరంలోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో వాక్‌థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. రోడ్డు బద్రత అవగాహనా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వాక్‌థాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ బల్మూరివెంకట్, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి వికాసన రాజ్,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,ఎమ్మెల్యే దానం నాగేందర్,డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి రవాణా శాఖ కమీషనర్ సురేంద్రమోహన్, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్లు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతోపాటు ఇతరుల ప్రాణాలను రక్షించాలని సూచించారు.రోజువారి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిని ఒక్కరినైనా కాపాడితే మన జీవితంలో మనకి తృప్తిని ఇచ్చేదిగా భావిస్తామన్నారు.25సంవత్సరాలుగా రాజకీయంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నా మన్నారు. ఇది రవాణాశాఖ ముఖ్యమైన కార్యక్రమం అన్నారు.కేంద్ర మంత్రి గడ్కరీ రోడ్డు బద్రతా వారోత్సవాలు నుంచి ప్రాధాన్యతను పెంచి రోడ్డు బద్రతా మాసోత్సవాలు చేసారన్నారు.

జనవరి 1న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెల్మెట్ ధరించి ప్రారంభించిన ఈ కార్యక్రమం దాదాపు 15 లక్షల మంది విద్యార్థులకు, ప్రజలను భాగస్వామ్యం చేసి 33 జిల్లాల్లో అనేక కార్యక్రమాలు చేసిన రవాణాశాఖ అధికారులకు అభినందనలు తెలియ జేసారు. రాష్ట్రంలో ఎక్కడైతే బ్లాక్ స్పాట్స్ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి తొలగించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చేస్తుందన్నారు. అవగాహన కల్పించిన తరువాత కూడా ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే ట్రాఫిక్ పోలీసు సహకారంతో కఠిన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి స్కూలులో ట్రాఫిక్ అవేర్ నెస్ పార్కు ఏర్పాటు చేస్తాం అన్నారు. అందరూ వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. రవాణాశాఖ కమీషనర్ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ 2025 జనవరి నెలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు గతంలో ఎన్నడూ లేని విధంగా 33 జిల్లాల్లో కలెక్టర్,ఎస్పీ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నాం న్నారు. పండుగ లాగా రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ మంత్ జరిగిందన్నారు.దాదాపు 10లక్షల మంది భాగస్వామ్యం అయ్యారన్నారు. 2024సంవత్సరంలో దేశంలో 5లక్షల



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

70వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయ న్నారు. లక్షా 60వేల మంది మరణించా రన్నారు. తెలంగాణాలో 26వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు.5600మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సేఫ్ డ్రైవర్స్ కార్యక్రమాన్ని కూడా చేసింది.

# 40 బిసి కులాలను కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చాలి

### కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలి

### ప్రభుత్వానికి రాష్ట్ర బిసి కమిషన్ సిఫారసు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ కమిషన్ కోరింది. ఈ మేరకు కేంద్రానికి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కమిషన్ ప్రతిపాదించింది. తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు శుక్రవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, మెంబర్ సెక్రటరీ బాలమాయాదేవి పాల్గొన్నారు. బీసీ కమిషన్ తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించింది. పర్యటన సందర్భంగా వచ్చిన విజ్ఞప్తుల మేరకు.. కొన్ని కులాల పేర్ల మార్పుకి అభ్యంతరాలను స్వీకరించారు. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం అన్ని అంశాలను మంత్రితో చర్చించారు. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించినట్టు తెలిపారు. సెంట్రల్ ఓబీసీ లిస్ట్‌లో లేని 40 బీసీ కులాలను .. సెంట్రల్ ఓబీసీ లిస్ట్‌లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మరోసారి ప్రతిపాదన పంపాలని నిర్ణయించినట్టు తెలిపారు. బీసీల అభ్యున్నతికి కీలక అంశాలతో ముందుకు పోవాలని నిర్ణయించడం జరిగింది.

## దేశవ్యాప్తంగా వెలుగుచూస్తున్న కవిత లిక్కర్ దందా

### నీచ రాజకీయాల గురించి కవిత మాట్లాడడం విడ్డూరం!

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి నాయకురాలు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ దందా దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఉన్నాయో రోజు వెలుగులోకి వస్తున్నాయని భువనగరి ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. న్యూఢిల్లీలో ఆయన విలేఖరులతో శుక్రవారం మాట్లాడుతూ నీచమైన రాజకీయాలు ఎవరు చేస్తున్నారో యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసు అని అన్నారు. మీ ఫ్యామిలీ డైవర్షన్ పాలిటిక్స్ అందరికీ తెలిసిపోయిందని,నీ లిక్కర్ సామ్రాజ్య కేసులు రోజుకోటి బయట పడుతున్నాయి ఇప్పటివరకు ఢిల్లీలోనే బయటపడిన నీ బాగోతం ఇప్పుడు కేరళలో కూడా నీ మూలాలు బయట పడుతున్నాయని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. లిక్కర్ స్కామ్ నుంచి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.నీళ్ల విషయంలో మీ అయ్య చేసినంత అన్యాయం తెలంగాణకు ఇంకెవరూ చేయలేదని అన్నారు. కృష్ణాలో పోతిరెడ్డిపాడు పొక్క పెద్దది కావడానికి కారణమే మీ అయ్యానే అని ఆయన అన్నారు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 40 వేల క్యూసెక్కుల నుంచి 90 వేల క్యూసెక్కుల పెరిగింది మీహయాంలోనే అని గుర్తుచేశారు. అంతేకాదు రోజుకు రెండు టీఎంసీలు తీసుకెళ్లడం కోసం జగన్ రాయలసీమ ఎత్తిపోతల పథకం స్టార్ట్ చేస్తే నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించారని దుయ్యబట్టారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం ఏకంగా అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ నే వాయిదా వేసిన ఘనత మీ అయ్యది అని అన్నారు. రోజా ఇంటికి వెళ్లి చేపల పులుసు తిని రాయలసీమను రతనాలసీమ చేస్తానని చెప్పింది నీ అయ్యా కాదా అని ప్రశ్నించారు.ఇలా ఏ విధంగా చూసినా కృష్ణా నీటిలో దక్షి ణ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసింది మీ అయ్యనే ఇక గోదావరి విషయంలో ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది గోదారి మీద కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే మునిగిపోయింది లక్ష కోట్లు పెట్టి ఖర్చు చేసి గోదావరి నీటి పాలు చేశారు .ఇలా నీళ్ల విషయంలో తీవ్రంగా అన్యాయం చేసింది మీ అయ్యా కేసీఆరే అని ఆమెకు చామల సమాధానం ఇచ్చారు.

# పద్మభూషణ్‌ను తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నా

### తనకు జరిగిన సన్మానంలో నందమూరి బాలకృష్ణ

### స్వర్గీయ నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలి

**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 31, ప్రభాతవార్త:** కేన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటైన ధరలలో అందించాలనే లక్ష్యంతో మొదటి నుంచి పనిచేస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ వారు నొప్పిలేని సర్జరీలకు దోహదపడే నాలుగో జనరేషన్ డావిన్సి రోబోటిక్ సర్జికల్ వ్యవస్థను అందు బాటులోనికి తీసుకొచ్చారు. దాదాపు రూ. 10 కోట్లకుపైగా ఖరీదైన ఈ సర్జికల్ వ్యవస్థ ద్వారా శస్త్రచికిత్సలు అవసరమైన రోగులకు నొప్పిలేని రీతిలో అత్యంత త్వరగా కోలు కోవడానికి వీలు కలుగుతుంది. ఈ ఆధునిక వ్యవస్థను శుక్రవారం ఉదయం హాస్పిటల్ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ, వసుంధరదేవి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఇటీవలే భారత ప్రభుత్వం ద్వారా పద్మభూషణ్ అవార్డును గెలుచుకున్న నందమూరి బాలకృష్ణను బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వసుంధరదేవి, బాలకృష్ణ దంపతులను సిబ్బంది, వైద్యులు శాలువాలు కప్పి, పుష్పమాలలతో సత్కరించి రాధాకృష్ణుల విగ్రహాలను అందజేశారు.

అంతకుముందు కార్య క్రమంలో నందమూరి బాలకృష్ణ నటజీవితంపై హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఫణికోటేశ్వరరావు మార్గదర్శకత్వంలో రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని ప్రదర్శించారు. నందమూరి బాలకృష్ణకు అభినందనలు తెలియజేస్తూ మానవసేవే మాధవసేవగా ఎందరికో సహాయం అందిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం కార్యక్రమంలో జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు మాట్లాడుతూ బాలకృష్ణ సినిమా, రాజకీయ రంగాలలో చేసిన పనికి ఎంతగానో గుర్తింపు, ప్రచారం కనిపిస్తోందని కానీ హాస్పిటల్ తో పాటూ ఇతరత్రా చేసే సేవా కార్యక్రమాలు అందరికీ తెలియవని అంటూ ఎందరో క్యాన్సర్ రోగులకు అండగా నిలిచిన ఘనత బాలకృష్ణదని అన్నారు. పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తనకు అవార్డు ఆలస్యంగా వచ్చిందని కొంద రంటున్నారని కానీ అది సరికాదని అన్నారు. తన తండ్రి శత జయంతి జరుపుకొంటున్నవేళ, స్వర్గీయ యన్‌టిఆర్ నటజీవితానికి డెబ్బయి అయిదు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్ అందు కొంటున్నానని, ఇది సరైన సమయమని అన్నారు. అయితే తన తండ్రికి భారతరత్న అందకపోవడం కొంత అసంతృప్తికరమైన అంశమని, త్వరలోనే దీనిని సాధిస్తామన్న ఆశాభావం వ్యక్తం చేశారు. నాన్నగారి ఆశీర్వాదంతో పద్మభూషణ్ నన్ను వరించిందన్నారు. నాకొచ్చిన అవార్డు మనం దరికీ వచ్చినట్లేనని బాలకృష్ణ పేర్కొన్నారు. తాను ప్రారంభించిన అత్యాధునిక డావిన్సి రొబోటిక్ వ్యవస్థను రోగులకు అందుబాటులోకి తీసుకొని రావడం సంతోషంగా ఉందని మా అమ్మగారి ఆశయాలకు అనుగుణంగా పేదప్రజలకు అందుబాటైన ధరలలో అత్యాధునిక కేన్సర్ చికిత్స అందించాలనే లక్ష్యంలో భాగంగానే అత్యంత ఖరీదైన ఈ వ్యవస్థను హాస్పిటల్‌లో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు.




పద్మభూషణ్ అవార్డు వరించిన సంస్థ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణను ఘనంగా సత్కరించిన బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి సిబ్బంది, యాజమాన్యం

## 3న ఎప్‌సెట్-2025 సమావేశం

### మధ్యాహ్నం ఐ సెట్ కమిటీ మీటింగ్

### ఆ తర్వాత సెట్స్ షెడ్యూల్ జారీకి అవకాశం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు ఫార్మసీ, అగ్రిక్చలర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఇంజనీరింగ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025 కమిటీ మొదటి సమావేశం ఈ నెల 3న(సోమవారం) నిర్వహించనున్నారు. ఎప్ సెట్-2025ను జేఎన్‌టీయూ నిర్వహిస్తున్నందున ఉదయం 10 గంటలకు కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ఎప్ సెట్ కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డితోపాటు ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొననున్నారు. మొదటి సమావేశం అనంతరం ఎప్ సెట్-2025కి సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

ఎప్‌సెట్‌లో భాగంగా ఏప్రిల్ 29, 30న అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలను నిర్వహించనుండగా.. మే 2 నుంచి 5 వరకు ఇంజనీరింగ్ విభాగం పరీక్షలను నిర్వహించడానికి ఇప్పటికే తేదిలను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇక అదే రోజు జేఎన్‌టీయూ క్యాంపస్‌లోనే పీజీ ఈసెట్-2025 కమిటీ సమావేశం కూడా నిర్వహించనున్నారు. పీజీ ఈసెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ అరుణ కుమారి. సమావేశం అనంతరం షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.

పీజీ ఈసెట్‌ను జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించడానికి నిర్ణయించిన విషయం తెలిసిందే. అలాగే ఐ సెట్-2025కి సంబంధించిన కమిటీ మొదటి సమావేశంలో సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరగనుంది. ఐ సెట్-2025ను మహాత్మాగాంధీ యూనివర్సిటీ జూన్ 8, 9 తేదిల్లో నిర్వహించనుంది.

# కెసిఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నాం..

### ఫామ్‌హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా..

### అసెంబ్లీకి వస్తారా?

### మాజీ సిఎం వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 31:** 13 నెలల పాటు ఫామ్ హౌజ్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలి. ప్రజా సమస్యలు ప్రస్తావించాలని రెవెన్యూ,హౌజింగ్,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదు. ఫామ్ హౌస్ దాటలేదని పేర్కొన్నారు.సీఆర్ సంచలన వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. అధికారంలో ఉన్ననాడు సచివాలయానికి రాలేదు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి రాలేదు. ప్రజల్లోకి రాలేదు అని పేర్కొన్నారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే.ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారని కేసీఆర్ వ్యాఖ్యలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయన్నారు. ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారు. ప్రజలన్నా.. ప్రజాతీర్పు అన్నా కేసీఆర్‌కు ఏనాడూ గౌరవం లేదు.పదేండ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు ఓడిపోయిన తర్వాత ఈ రోజు వరకు కూడా కనీసం కృతజ్ఞత తెలపలేదన్నారు. ప్రజాతీర్పును శిరసావహిస్తున్నామని కూడా ప్రకటించలేదు.ఈ ఏడాది కాలంలో నల్గొండ, కరీంనగర్ బీఆర్ఎస్ సభల్లో కూడా.. ఈరోజు మాదిరిగానే గంభీర ప్రకటనలే చేశారు. ఆ తర్వాత ఏమయ్యారో అందరికీ తెలిసిందే అని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ ముఖం చూడని వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, నేనున్నానని చెప్పుకోవడానికి తుపాకీ రాముడిలా, పిట్టల దొర మాదిరి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.ప్రజలు ఏదో నమ్మి ఓటేశారని అంటున్నావు. వాస్తవాలు గ్రహించి నీ గడీల పాలన వద్దనుకుని ప్రజలు నిన్ను నీ కుటుంబాన్ని ఛీత్కరించారని చెప్పారు. పథకాలు అమలు కాలేదని ఫామ్ హౌజ్ లో కూర్చొని మాట్లాడటం కాదు. ఇప్పటికైనా ప్రజల్లోకి రావాలనే మేమంటున్నాం.అసెంబ్లీ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి పదే పదే ఆహ్వానించారని చెప్పారు. 80 వేల పుస్తకాలు చదివినారన్నారు. మీ అమూల్యమైన సూచనలు సలహాలు ఇవ్వాలని అసెంబ్లీకి రమ్మంటే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. 2020 రెవెన్యూ చట్టం దేశానికే ఆదర్శమని ప్రకటించిన మీరు భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిననాడైన అసెంబ్లీకి వస్తారని ఆశించామన్నారు.'నీ ఫామ్ హౌజ్ కు కరెంటు కోతలెక్కడివి. లెక్కలు తీద్దామా. ఏ రోజు ఎంత కరెంటు సరఫరా అయింది. ఎంత సరఫరా అవుతుందని చెప్పలేదన్నారు. నీ ఫామ్ హౌజ్‌కు నీళ్లెక్కడివి. రైతు భరోసా ఇచ్చిందే మేము.

రాష్ట్రంలో ఉచిత కరెంట్ తెచ్చిందే కాంగ్రెస్. చరిత్ర ప్రజలకు తెలియదా అని అన్నారు. నీవంటున్న గురుకులాలను సందర్శిద్దామా. మాతో వస్తారా. నీవెక్కడికంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.అద్దె గదుల్లో పెట్టి విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేసిన మీరా మాట్లాడేదని పేర్కొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు


వార్త

శనివారం, 1 ఫిబ్రవరి, 2025





# ఘనంగా శ్రీ వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం



**విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త**

శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. శ్రీ వాసవి అమ్మవారిని పైడా కృష్ణ ప్రసాద్, కంకటాల మల్లిక్ దంపతులు దర్శిం చుకున్నారు. ఆలయ ప్రెసిడెంట్ దినకర్, సెక్రటరీ పెనుగొండ కామరాజు, ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలికారు. పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఈ సంవత్సరం నుండి మన రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రముఖ దేవాలయాలు తిరుపతి, విజయవాడ, అన్నవరం, సింహాచలం మిగతా 8లో

## నేటి నుంచి అమలులోకి

# సవరించిన భూముల ధరలు

### పది నుంచి 20శాతం పెరిగిన ధరలు

### -అశాస్త్రీయంగా పెరిగిన ధరల క్రమబద్ధీకరణ



**విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలను ప్రభుత్వం సవరించింది. ఈ ధరలు శనివారం నుంచి అమలులోకి రానున్నాయి. ఇప్పు దున్న భూములు ధరలు కొన్నిచోట్ల పది నుంచి 20 శాతం పెరగా, మరికొన్ని చోట్ల అశాస్త్రీయంగా పెరిగిన ధరలను క్రమ బద్ధీకరించారు. దీంతోపాటు నిర్మాణాల విలువలను కూడా ప్రభుత్వం పెంచింది. ఇవన్నీ శనివారం నుంచి అమలులోకి రానున్నాయి. భూముల ధరలు పెరుగుతా యన్న సమాచారంతో ఉమ్మడి విశాఖ జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టర్ కార్యాల యాల్లో రిజిస్ట్రేషన్‌ల కోసం అధిక సంఖ్యలో జనం క్యూ కట్టారు. గడిచిన మూడు రోజులుగా సబ్ రిజిస్టార్ కార్యాల యాల్లో సాధారణ రోజుల్లో కన్నా రెట్టింపు రిజిస్ట్రేషన్లు జరిగాయి. గురువారం అయితే బాగా పొద్దుపోయే వరకు రిజిస్ట్రేషన్‌లో ప్రక్రియ కొనసాగిందంటే ఈ తాకిడి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగడంతో సర్వర్లు మొరాయించాయి. సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నతాధికారులను సమన్వ యం చేసుకుంటూ ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించేయి.విశాఖ నగరంలో నివాస భవనాలు రిజిస్ట్రేషన్ల విలువల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. అపార్ట్మెంట్లలో ఫ్లోర్లు వారీగా వేటలను పెంచారు. గ్రౌండ్ ఫ్లోర్ చదరపు అడుగుకు 1,490 రూపాయలు, ఫస్ట్ ఫ్లోర్‌కు 1370 రూపాయలు, సెకండ్ ఫ్లోర్‌కు 900 రూపాయల చొప్పున పెంచారు. వాణిజ్య విభాగంలో గ్రౌండ్ మిగతా 8లో

## 5కె రన్‌తో ఘనంగా ప్రారంభమైన

# అరకు చలి ఉత్సవాలు

### జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్


8లో

## స్టీల్ ప్లాంట్‌పై చంద్రబాబు లోకేష్ నిబద్ధతకు

# ఉక్కు మంత్రి కుమారస్వామి ఫిదా



**విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త**

స్టీల్ ప్లాంట్‌కు జవసత్వాలు నింపాలని, ప్లాంట్ మళ్ళీ తలెత్తుకునేలా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్ చూపిన నిబద్ధత తనను ఎంతగానో ఆకట్టుకుందని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి చెప్పారు. వీరిద్దరూ పలు సందర్భాల్లో ఢిల్లీకి వచ్చినప్పుడల్లా స్టీల్ ప్లాంట్ ని ఆదుకోవాలని చెప్పేవారని అన్నారు. లోకేష్ కూడా ఢిల్లీ వచ్చినప్పుడు స్టీల్ ప్లాంట్ ను ఉన్నత స్థాయిలో చూడాలన్నది తన తండ్రి లక్ష్యమని, అది కార్యకర్తలు దాల్చిన చేయాలని కోరినట్టు కుమారస్వామి వెల్లడించారు. వీరిద్దరి చొరవ చూసి తాను ప్రధాని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ పై చర్చించానని, వారు దీనిపై సుముఖంగా ఉండటంతో ప్లాంట్ ను సందర్శించామని ఆయన వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కు మంచి రోజులు వచ్చాయి అంటే దాని వెనుక చంద్రబాబు లోకేష్ కృషి ప్రశంసనీయమవుతుందని కుమారస్వామి పేర్కొన్నారు.

# జీవితంలో విద్యార్థి దశ అపురూపమైనది..

### విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



8లో

# పగడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి



### కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఎం.ఎన్. హారేంధిర ప్రసాద్

**అనకాపల్లి, జనవరి31, ప్రభాతవార్త**

జిల్లాలో జరగనున్న ఇంటర్ ప్రయోగ పరీక్షలను సంబంధిత అధికారులు సమాన్వయం చేసుకొని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సంబంధిత శాఖ అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖ లకు ప్రత్యేక లేఖల ద్వారా వారి విధులను నిర్వర్తించే విధంగా స్పష్టంగా కోరాలని డి.ఐ.ఈ.ఓ. బి.సుజాతను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. ఫిబ్రవరి 5 నుండి ఫిబ్రవరి 20 వరకు జిల్లాలో 88 పరీక్ష కేంద్రాలలో జరగనున్న ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి జిల్లా పరీక్షల కమిటీ సమన్వయ సమావేశన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రయోగ పరీక్షల నిర్వహణలో భాగంగా సమన్వయంతో పనిచేయాలని పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను మిగతా 8లో



# గీతంలో "జెమ్-25" విద్యార్థులను ఆకట్టుకుంది



8లో

# అవంతిలో రెండు రోజుల జాతీయ సాంకేతిక సమావేశం

**విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త**

మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జాతీయ సాంకేతిక సమావేశం నిర్వహించనున్నారు. సినర్జీ 2025 అవంతి విద్యా సంస్థలు వ్యవస్థాపకులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ సాంకేతిక సమావేశం ప్రారంభమైంది.ప్రారంభ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా నిట్ రాయపూర్ డైరెక్టర్ ఆచార్య ఎన్.వి.రమణారావు, అవంతి జెనరల్ సెక్రటరీ డా.ప్రియాంక, ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఆచార్య రమణారావు మాట్లాడుతూ ఇటువంటి సాంకేతిక సమావేశాలు నిర్వాణ నుండి విద్యార్థిని విద్యార్థులు కావాల్సినంత విజ్ఞానాన్ని సంపాదించ దానికి వీలు కలుగుతుందని అన్నారు. !!ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల లోని సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే నిట్, ఐఐటి వంటి విశిష్ట విద్యా సంస్థలలో నిష్ణాతులైన అధ్యాపకులతో ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు మంచి విజ్ఞానం సంపాదించుకోవాలని ఆకాక్షించారు. ప్రస్తుత కాలంలో ఎటువంటి సమాచారాన్నైనా తక్షణం అంతర్జాలం ఉపయోగించి పొంది విజ్ఞానాన్ని మరింత మెరుగు పరుచుకొనవచ్చని తెలిపారు.అవంతి జెనరల్ సెక్రటరీ డా.ప్రియాంక మాట్లాడుతూ సాంకేతిక సమావేశాలు ఏర్పాటు ద్వారా నేను కొత్తగా ఆలోచించ గలను అనే ఆత్మ విస్వాసం పెరుగుతుంది అని అన్నారు. మనిషిలోని!! ఆత్మవిస్వాసం గెలుపునకు నాందిగా పేర్కొన్నారు. నిరంతరం నాణ్యమైన విద్యనందిచడం అవంతి ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మిగతా 8లో



## నేటి నుంచి అమలులోకి..

7వ పేజీ తరువాయి..

నగరంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలలో భూముల విలువలు గడనీయంగా పెరిగాయి. ఋషికొండలో చదరపు గజం 37 వేల రూపాయలు, ఎంవిపి కాలనీలో 75 వేల రూపాయలు, వాల్తేర్ మెయిన్ రోడ్‌లో లక్ష రూపాయలు, ఆరిలోవలో 50,000, అక్కయ్యపాలెంలో 78,000 ద్వారకా నగర్‌లో 1,12,000, దొండపర్తిలో 62,000 మధురవాడలో 54, 000 కొమ్మాదిలో 21,000 కృష్ణ కాలేజీ రోడ్లో 60,000 సిరిపురంలో లక్ష రూపాయలు మురళి నగర్‌లో 67 వేల రూపాయలు తాటిచెట్లపాలెంలో 71,000 సీతమ్మధారలో 84,000 సీతంపేటలో 83,000 గాజువాకలో 32000 అల్లిపురంలో 55,000, ఎండాడలో 37, 000, సీతంపేటలో 1,20,000 రూపాయలుగా నిర్ణయించారు.ఇక అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాల విషయానికొస్తే ఇక్కడ గరిష్టంగా 34 శాతం కనిష్టంగా 23 శాతం ధరలు పెరిగాయి. నక్కపల్లి మండలానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలిరా వస్తున్న నేపథ్యంలో అక్కడి భూముల ధరలు గడనీయంగా పెరిగాయి. కోటవురట్లలో భూముల ధరలు కాస్త తగ్గాయి అల్లూరి జిల్లాలో, అల్లూరి జిల్లాలో 15 నుంచి 20 శాతం మాత్రమే భూముల ధరలు పెరిగాయి.దీనిపై విశాఖ జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు మాట్లాడుతూ భూముల విలువలను వాస్తవికతకు దగ్గరగా రూపొందించామని, అవి శనివారం నుంచి అమలులోకి వస్తాయన్నారు. జిల్లాలో భూముల ధరలు మూడు శాతం నుంచి 15 శాతం వరకు పెరిగాయని, కొన్ని ప్రాంతాల్లో అసలు మార్పులే చేయలేదన్నారు. ఎక్కడైతే ఎక్కువ అభివృద్ధి జరగడానికి అవకాశం ఉందో అక్కడే విలువలు పెంచామని చెప్పారు.

## 5కె రన్‌తో ఘనంగా ప్రారంభమైన..

అరకులోయ, జనవరి 31, ప్రభాతవార్త

అందాల అరకులోయలో శుక్రవారం అరకు చలి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న అరకు చలి ఉత్సవాలను మండలంలోని ఎండపల్లివలస రైల్వే స్టేషన్ వద్ద 5కె మారథాన్ రన్‌నుతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్, అదనపు ఎస్పీ ధీరజ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి సివేరి దొన్ను దొరతో కలిసి జెండా ఊపి 5కె మరాథాన్ రన్ ప్రారంభించారు. రైల్వే స్టేషన్ నుండి అరకులోయ ప్రధాన రహదారి మీదుగా జరిగే వేదిక వరకు జరిగిన 5కె మారథాన్ రన్‌లో ప్రజలు, పర్యాటకలు, రాజకీయ నాయకులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని అరకు చలి ఉత్సవాల్లో భాగస్వాముల య్యారు. 5కె మారథాన్ రన్‌లో చిన్నారి పాల్గొనడం, జిల్లా అధికారులతో పాటు అందరిని ఆకర్షించింది.కాగా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా, పర్యాటకలను మరింత ఆకర్షించేలా మూడు రోజులపాటు అరకు చలి ఉత్సవం ను రాష్ట్ర పండగగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. కాగా అరకు చలి ఉత్సవాల్లో భాగంగా 5 కే రన్‌తో ఉత్సవాన్ని ప్రారంభించామని, కొత్త అనుభూతిని అందించేందుకుగాను ఫ్లవర్ షో ప్రదర్శన ఉంటుందని, మధ్యాహ్నం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులతో సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించబడతాయని పాడేరు ఐటిడిఏ పిఒ అభిషేక్ తెలియజేశారు. ఇదిలా ఉండగా అరకు చలి ఉత్సవాల్లో మొదటిరోజు 5 కె మారథాన్ రన్, ఫ్లవర్ షో, పెయింటింగ్ ఫోటోలు, కార్నివాల్ , కళాకారుల ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి.

## జీవితంలో విద్యార్థి దశ అపురూపమైనది..

ఎలమంచిలి, జనవరి 31,ప్రభాతవార్త

మానవ జీవితంలో విద్యార్థి దశ అపురూపమైందని, మరపురాని దృశ్యాలు ఇక్కడ నుండి ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం సెంట్ మేరీస్ 38వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నతనం నుంచి దేశ నాయకులు, మేధావులు ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతిస్తుందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు తయారు చేస్తున్నారని రాబోయే రోజుల్లో దీన్ని ఆచరణలోకి తీసుకు వస్తారని అన్నారు. చదువుతో పాటు క్రీడలను, సాంస్కృతి కార్యక్రమాలపై దృష్టి సాధించాలని సూచించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు స్వతంత్ర సమరయోధులు వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు చేసిన నృత్యాలు పలువురును ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అరుణ్ కుమార్, యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనంజయరావ్, కస్పాండెంట్ కృప, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో "జెమ్-25" విద్యార్థులను ఆకట్టుకుంది

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా, సంస్కృతి నైపుణ్యాలను వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న గీతం ఎక్స్‌లెన్స్ మీట్!!25 (జెమ్) శుక్రవారం అట్టహాసంగా ముగిసింది. స్టాక్ ఎక్స్చేంజ్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాధన్ ముఖ్య అతిధిగా పాల్గొని జెమ్25 సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికేట్‌లను అందజేశారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పుమాట్లాడుతూ "భవిష్య యువతను నాయకత్వ లక్షణాలతో బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా వివిధ కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రముఖ కార్పొరేట్ సంస్థల నిపుణులు హాజరై యువతకు దిశానిర్దేశ్యం చేశారని పేర్కొన్నారు. విద్యార్థులకు వాణిజ్య అంశాలపై వర్క్‌షాప్‌లు, సమకాలీన కార్పొరేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళపై చర్చలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెమ్ కన్వీనర్ డాక్టర్ బి.కృష్ణకుమారి,జెమ్!!25 చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.ఎస్.మిశ్రా, జెమ్‌కో సిఇఒ కె.చైత్ర హేడస, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ కె.లుబ్జా నిహార్ తదితరులు పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## ఘనంగా శ్రీ వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

7వ పేజీ తరువాయి..

ఆలయాల మాదిరి వాసవి మాతకు కూడా రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించడం వైశ్యులదరికీ ఎంతో గర్వకారణం అని అన్నారు.శ్రీవాసవి అమ్మవారి దర్శనం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పైడా కృష్ణ ప్రసాద్, కాంకటాల మల్లిక్ దంపతులు తెలియచేసారు.

## అవంతిలో రెండు రోజుల జాతీయ సాంకేతిక సమావేశం

7వ పేజీ తరువాయి..

డా.సి.మోహనరావు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం స్థాపించిన ఈ కళాశాల అంచెలంచలు గా ఎదిగింది జాతీయ ప్రామాణిక సంస్థలైన రెండు సార్లు ఎన్బీఏ గుర్తింపు సాధించింది అని చెప్పారు. కాగా సాంకేతిక ప్రదర్శనలో మొత్తం 54 సాంకేతిక నమూనాలు ప్రదర్శనలో ఉంచారు. ఇందులో అవంతి కళాశాల విద్యార్థులు 43 సాంకేతిక నమూనాలు ఇతర తర విద్యార్థులు 11 నమూనాలు ప్రదర్శించారు.!!సాంకేతిక ప్రదర్శనలో అవంతి కళాశాల విద్యార్థులు మొదటి రోజు 225 గ్రూపులు పేపర్ ప్రెసెంటేషన్, 86 గ్రూపులు పోస్టర్ ప్రెసెంటేషన్ లోను పాల్గొన్నారు. అలాగే క్విజ్, కోడ్ హంట్ వంటి పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు,మోహనరావు ముఖ్య అతిధులను సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## పగడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

7వ పేజీ తరువాయి..

ముందస్తు ప్రణాళిక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పరీక్ష కేంద్రాల లో లైట్లు, టాలెట్స్, డెస్కులు తదితర ఫర్నిచర్ ఏర్పాట్లు ఇప్పటివరకు పూర్తి అయిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు ప్రయోగ పరీక్షలు చేయనున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ పనుల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించా లని ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందని కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో ఫిబ్రవరి 1న ఒకరోజు జరిగే నైతిక విలువలు పరీక్షకు మొదటి సంవత్సరం విద్యార్థులు 12,936, మంది, 133 పరీక్ష కేంద్రాల్లో హాజరుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంల నుంచి మధ్యాహ్నం1 వరకు జరుగుతుం దని,అలాగే ఫిబ్రవరి 3న పర్యావరణ విద్యా పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులు ఇవే కేంద్రాల్లో పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1 వరకు జరుగుతున్నదని ఆమె తెలిపారు. రెండవ విడతలో ఫిబ్రవరి 05 నుండి ఫిబ్రవరి 20 వరకు 39 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 4,695 మంది హాజరవు తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 20 వరకు జనరల్ ప్రయోగ పరీక్షలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మాత్రమే దాదాపుగా 9,247. మంది 62 పరీక్ష కేంద్రాల్లో హాజరవుతు న్నట్లు తెలిపారు. జనరల్, వొకేషనల్ ప్రాక్టికల్స్ రెండూ పూటలా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12వరకు మరియు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు జరుగనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్, వాచ్, ఎలక్ట్రానిక్ తదితర వస్తువులను అనుమతించకూడదని కలెక్టర్ ఆదేశించారు.

### సజావుగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

విశాఖపట్నం: జిల్లాలో మార్చి 1నుండి జరగబోవు ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పరీక్షల నిర్వహణపై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు, జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1 నుండి మార్చి 20 వరకు జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరపు పబ్లిక్ థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 1న ఒకరోజు జరిగే నైతిక విలువలు పరీక్షకు మొదటి సంవత్సరం విద్యార్థులు 42230 మంది 184 కేంద్రాల్లో హాజరుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 1000 గంల నుంచి మధ్యాహ్నం 100 వరకు జరుగుతుందని, అలాగే ఫిబ్రవరి 3న పర్యావరణ విద్యా పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులు 42230 మంది ఇవే కేంద్రాల్లో పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం " 1000 గంల నుంచి మధ్యాహ్నం 100 వరకు జరుగుతున్నదని తెలిపారు.అదే విధంగా ఫిబ్రవరి 05 నుండి 20 వరకు 12 కేంద్రాలలో మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 3111 మంది హాజరవుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 20 వరకు జనరల్ ప్రాక్టికల్ కు రెండవ సంవత్సరం విద్యార్థులు మాత్రమే 40,622 మంది 153 కేంద్రాల్లో హాజరవుతున్నట్లు తెలిపారు

## తడబారికి సురేష్ కుమార్‌ను అభినందిన పాడేరు ఎమ్మెల్యే, మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు,జనవరి31,ప్రభాతవార్త



కష్టాలను అధిగమించి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన గిరిజన యువకుడు డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్ ఎంతోమంది యువతకు మార్గదర్శకంగా నిలుస్తారని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. సురేష్ కుమార్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఎం ఫిల్ కోసం సమర్పించిన 'గిరిజనాభివృద్ధిలో ఐటిడిఎల పాత్ర' పరిశోధనా పత్రాన్ని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. సురేష్ కుమార్ ను ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురేష్ కుమార్ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని విద్య పట్ల మక్కువతో ఉన్నత విద్యావంతులుగా ఎదిగి డాక్టరేట్ సాధించడం సంతోషంగా వుందన్నారు.ఆయన కృషి పట్టుదల నేటి యువతరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ ఎస్టీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు శరభ సూర్యనారాయణ, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు డీపీ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## భూబదలాయింపు చట్టం జోలికి రావద్దు

### కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర చైర్మన్ రీమల భరత్

చింతపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త

షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీల భూములకు రక్షణ కవచంగానున్న భూబదలాయింపు చట్టం జోలికి రావద్దని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర చైర్మన్ రీమల భరత్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 1/70 భూబదలాయింపు చట్టం ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. ఈ చట్టాన్ని పటిష్టం చేయాల్సిన ప్రభుత్వాలు నీరుగార్చేందుకు ప్రయత్నించడం దురదుష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వంలో సభాప తిగానున్న చింతకాయల అన్నయ్య పాత్రుడు భూబదలాయింపు చట్టాన్ని సవరించాలని వ్యాఖ్యానించడం విచార కరమన్నారు. అనుభవజ్ఞుడు, అత్యున్నత పదవిలోనున్న అయ్యన్నపాత్రుడు బాధ్యతారాహిత్యంగా మాట్లాడడం అన్యాయమన్నారు. భూబదలాయింపు చట్టం గిరిజన ప్రాంతంలో అమలులో ఉన్నప్పటికీ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పక్కాగా అమలు కావడంలేదన్నారు. ఈచట్టం సవరిస్తే ఆదివాసీలు అన్యాయమైపోతారన్నారు. ఈచట్టాన్ని సవరించడం సాధ్యంకాదని, ఈచట్టం రాజ్యాంగం పరిధిలో ఉన్నదన్నారు. అన్నయ్య పాత్రుడు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, లేదంటే ఆదివాసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. అన్నయ్యపాత్రుడు భూబదలాయింపు చటంపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ కాంగ్రెస్ ఎస్టీసెల్ లేఖరాసిందన్నారు.

## 22 పశు ఆరోగ్య శిభిరాల్లో 6, 523 పశు ఆరోగ్య సేవలు

రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త



మండలంలో నిర్వహించిన 22 పశు ఆరోగ్య వైద్య శిభిరాలు ద్వారా 6,523 వాటికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇవ్వడం జరిగిందని డా.తరుణ్ కుమార్ తెలిపారు. శుక్రవారంతో పశు ఆరోగ్య వైద్య శిభిరాలు ముగిసాయని అన్నారు.గొబ్బిలమడుగులో జరిగిన పశుఆరోగ్య శిబిరంలో 50 తెల్లజాతి పశువులు 64 నల్లజాతి పశువులు, 385 మేకలు,గొర్రెలకు నట్టల నివారణ మందులు, 680 కోళ్లకు మందులను పంపిణీ చేశారు. ఎ.లక్ష్మణరావు, చిచ్చడి వెంకటేష్, పులి సుబ్బరాజు, కాలుముల చిన్నయ్య , సి.హెచ్. వీరబాబు, గొంది రమణ, తమదాల రవికుమార్, పాల్గొన్నారు..గింజర్తి గ్రామంలో జరిగిన పశుఆరోగ్య శిబిరం ద్వారా 33 తెల్లజాతి పశువులు, 24 నల్లజాతి పశువులు, 250 మేకలు,గొర్రెలకు నట్టల నివారణ మందులు, 420 కోళ్లకు మందులను పంపిణీ చేయడం జరిగింది. పశుసంవర్ధక శాఖ సహాయకులు కిషోర్, రాజు, వెంకటేష్, ఏసు, వెంకన్న, ప్రవీణ్, జెక్ ట్రస్ట్ వంశి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సిఎంఆర్ అయిస్ట చిల్డ్రన్స్ టెన్నిస్ టోర్నమెంట్

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



సీ ఎం ఆర్ అయిస్ట టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా మాజీ డిజిపి సాంబశివరావు, ఆంధ్ర యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ విజయ మోహన్ విచ్చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. సాంబశివరావు మాట్లాడుతూ పిల్లలకి క్రీడల పట్ల అవగాహన కల్పించాలని చదువుతోపాటు పిల్లలు ఎదుగుదలకు క్రీడలు కూడా ఉపయోగపడతాయని కనుక తల్లిదండ్రులు పిల్లలకు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని ముఖ్యంగా ఇలాంటి టోర్నమెంట్లు చాలా అరుదుగా జరుగుతుంటాయని ఈ టోర్నమెంట్ నిర్వహించడం అంటే చాలా శ్రమతో కూడుకున్న పని కనుక అందరూ ఈ టోర్నమెంట్ లో పాల్గొనాలని అన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ 18 సంవత్సరాలు నిర్వహించడం చాలా గర్వంగా ఉందని ఈ టోర్నమెంట్లో సుమారు 150 మంది బాలబాలికలు అండర్ 14, అండర్ 12 పాల్గొంటున్నారు ఇందులో ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, విశాఖపట్నం జిల్లా నుంచి పిల్లలు రావడం జరిగిందని సుమారు 20 మంది అంతర్జాతీయ టోర్నమెంట్ ఆడే పిల్లలు పాల్గొంటున్నారు . అలాగే సీనియర్ టోర్నమెంట్లో అన్ని క్యాటగిరిలో సింగర్స్ డబుల్స్ మ్యాచులు క్వార్టర్ ఫైనల్స్ సెమి ఫైనల్స్ దశకు చేరుకున్నాయిఈ రోజు జరిగిన మ్యాచ్ లో ముఖ్యంగ 45 ప్లస్ వైజాగ్ చెందిన పి ఎన్ రాజు (సౌమిత్రి) హైదరాబాద్ కు చెందిన పి న్ మూర్తి పై 2-6, 7-6, 10-5, సూపర్ టై బ్రేక్ లో గెలిచారు 35 ప్లస్ మ్యాచ్లో హైదరాబాద్ కు చెందిన వింజయ ఆనంద్ వైజాగ్ కు చెందిన నగేష్ పై 6-1, 6-2, తో గెలిచారు. నేషనల్ కొచ్ కే బాబ్జి, టోర్నమెంట్ సెక్రటరీ డి ఎస్ ఎన్ రాజు టోర్నమెంట్ డైరెక్టర్ కే సతీష్ అయిష్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్చంద్ , సి రాంబాబు, బేగ్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సుపై అవగాహన కలిగివుండాలి

### -వైస్ ప్రెసిడెంట్-హెచ్ఆర్ఎమ్, అజినో మోటో బయో ఫార్మా పి శ్రీనివాస ఠాగూర్

జగదాంబ జనవరి 31 ప్రభాతవార్త




కృత్రిమ మేధస్సు గురించి అవగాహన ఎప్పటికప్పుడు కలిగివుండాలని వైస్ ప్రెసిడెంట్-హెచ్ఆర్ఎమ్, అజినో మోటో బయో ఫార్మా పి శ్రీనివాస ఠాగూర్ పేర్కొన్నారు. శుక్రవారం ద్వారాకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో జరిగిన నేషనల్ హెచ్ ఆర్ డి నెట్ వర్క్, విశాఖపట్నం చాప్టర్ నిర్వహించిన ఉపన్యాస కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానవ వనరుల వినియోగంలోను, అభివృద్ధిలోనూ కృత్రిమ మేధస్సు పాత్ర గురించి వివరించారు. సంస్థలలో పనిచేసే ఉద్యోగులు,సంస్థలు ఈ విషయంలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి సహకారం అందిస్తున్నాయని వివరించారు. చాప్టర్ ప్రెసిడెంట్ కె వి రావు స్వాగతోపన్యాసంలో కృత్రిమ మేధస్సు గురించి వివరించారు. పలు సంస్థల మానవ వనరుల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఆచార్యులు అభిప్రాయాలు వ్యక్తపరిచారు.కార్యదర్శి వి భాస్కర్ శ్రీనివాస్ ఆహ్వానితులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రొఫెసర్ సాంబశివరావు, భగవతిరావు, కృష్ణకుమార్, ఎస్ సుధాకర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సౌత్ యూత్ అధ్యక్షుడిగా తాడి రవితేజ...

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



విశాఖ సౌత్ వైకాపా యూత్ అధ్యక్షుడిగా తాడి రవితేజ నూతనంగా నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా తాడి రవితేజ మాట్లాడుతూ వైసిపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీకి కి తాను చేసిన సేవలు గుర్తించి సౌత్ యూత్ అధ్యక్ష పదవి కి అవకాశం కల్పించిన వాసుపల్లి గణేష్ కుమార్ కి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. శక్తి వంచన లేకుండా సౌత్ నియోజకవర్గంలో మళ్లీ వైసిపి పార్టీని నూరు శాతం ప్రజలు ఆశీస్సులు అందే విధంగా కృషి చేస్తానని తాడి రవితేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో 30 వ వార్డు ప్రెసిడెంట్ దశ మంతుల మాణిక్యాలరావు 30వ వార్డ్ ఇంచార్జ్దశమంతుల చిన్ని ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ వడ్డాది దిలీప్ గోవింద్, గోవు, రాము, మీనా, మనీ, జ్యోతి, 30వ వార్డు ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు రామారావుకు ఘన సన్మానం

పద్మనాభం, జనవరి 31,ప్రభాతవార్త



ట్టమండలంలో పాతకొవ్వాడ గ్రామ పాఠశాలలో శుక్రవారం పదవీ విరమణ పొందిన సబ్బం రామారావును ఎం.ఎల్.సి. పాకలపాటి రఘువర్మ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు జిల్లా ఎపిటిఎఫ్ తాజా, మాజీ అధ్యక్షులు కరుణాకర్,ఎం.అప్పలనాయుడు, రాష్ట్ర కౌన్సిల్ బి.సూర్యనారాయణ, మండల ఎపిటిఎఫ్ అధ్యక్షుడు ఎన్.పద్దరాజు, ఆసరా సంస్థ అధ్యక్షుడు జగదీషుబాబు, ఆపస్ అధ్యక్షుడు కె.సన్యాసినాయుడు, సర్పంచ్,గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు రామారావు దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం రామారావు సేవలను కొనియాడారు.

## క్యాన్సర్ విజేతల కోసం పికిల్బాల్ టోర్నీ

ఆరిలోవ, జనవరి 31, ప్రభాతవార్త



ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న హెచ్ సి జీ క్యాన్సర్ సెంటర్ వారు శుక్రవారం క్యాన్సర్ వ్యాధి విజేతలు, ఛాంపియన్లు, క్లినిషియన్‌లు సంరక్షకుల కోసం ఆహ్లాదకరమైన, సమ్మిళిత పికిల్ బాల్ టోర్నమెంట్ను నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ సి జి క్యాన్సర్ సెంటర్ సి ఓ ఓ డాక్టర్ ఆదిత్య కౌర, హెచ్ సీ జీ హెడ్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ.. క్రీడల ద్వారా ఐక్యత భావాన్ని పెంపొందిస్తూ క్యాన్సర్ ఛాంపియన్ల వ్యక్తిగత విజయాల బలం, స్థిరత్వం మరియు ప్రత్యేకమైన ప్రయాణాలను వెల్లడి చేయడం లక్ష్యమని తెలిపారు. 'యునైటెడ్ బై యూనిక్ ' అనే అంతర్జాతీయ నేపథ్యంలో ఈ కార్యక్రమం సమలేఖనం చేయబడినిందన్నారు. పికిల్ బాల్ టోర్నమెంట్ వంటి కార్యక్రమాలు క్యాన్సర్ చాంపియన్లలో కమ్యూనిటీని స్ఫూర్తిని ప్రోత్సహించాలనే మా అంకిత భావాన్ని వెల్లడి చేస్తాయని తెలిపారు. 20 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమం క్యాన్సర్కు వ్యతిరేకంగా పోరాటంలో ఐక్యంగా ఉన్న శక్తివంతమైన కమ్యూనిటీని ఒకే చోట చేర్చిందన్నారు.

## తునివలస గ్రామంలో పశు ఆరోగ్య శిబిరంను ప్రారంభించిన జె.డి.రామకృష్ణ

పద్మనాభం, జనవరి 31, ప్రభాతవార్త:



మండలంలో తునివలస గ్రామంలో రెడ్డిపల్లి పశువైద్య అధికారి లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంను జిల్లా పశు సంవర్ధక శాఖ సంచాలకులు రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన 164 లేగదూడలు, పాడిపశువులకు, 165 గొర్రెలకు, 45 కోళ్లకు నట్టల నివారణ మందుతో పాటు పాడిరైతులకు లవణమిశ్రమంను అందజేశారు. అలాగే పశువులు, మేకలు, గొర్రెల పెంపకం దారులకు పలు పథకాలపై అవగాహన కల్పించారు. సిబ్బంది సన్యాసిరావు, సుజాత పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపండి.

విశాఖపట్నం జనవరి 31 ప్రభాతవార్త




ఎస్బిఐ లో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పనిసరని, ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది లాంటిదని హెచ్ ఎల్ సి 2 ఏటీఎం ఎస్. కామాక్షి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ జీవన్ కుమార్‌తో కలిసి ఆయన సన్మానించారు. అనంతరం మరి కొంతమంది ఎస్బిఐ ఉద్యోగులు కొనియాడారు. ఏజీఎం మాట్లాడుతూ డాక్టర్ సాహు వైమానిక దళంలో పనిచేసి ఎక్కడ పదవి విరమణ పొందిన తర్వాత తిరిగి ఎస్బిఐలో తన వంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఎస్బిఐలో సుదీర్ఘకాలం ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, రోజులో తన కుటుంబం కంటే తమ సంస్థ కొరకు అంకితమై సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొంది తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని వారి విధుల నిర్వహణను కొనియాడారు.

## ప్రజాస్వామ్యానికి బిజెపి తూట్లు .. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా వెల్లడి

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త




కేంద్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని దీనికోసం వామపక్ష, లౌకిక పార్టీలతో కలిసి పనిచేస్తాయని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా వెల్లడించారు. విశాఖలో గురు, శుక్రవారాల్లో జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాల అనం తరం శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రజావ్యతిరేక పాలనపై భగత్ సింగ్ వర్ధంతి మార్చి 23వ తేదీ నుంచి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్తంగా రాజకీయ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు సిపిఐ పూర్తిగా వ్యతిరేకమని, కార్యవర్గ సమావేశాల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగఢ్ లో నిర్వహించనునట్టు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించబోమని కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం సొంత గనులు ఇస్తామని కేంద్రం చెప్పలేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కేంద్ర ప్రభుత్వం చూపించలేదని విమర్శించారు.

## ఐక్యంగా ఉంటేనే గ్రామఅభివృద్ధి

గాజువాక,జనవరి 31,ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధి కోసం తామంతా కృషి చేస్తుంటే ఓ ప్రజా ప్రతినిధి మా మధ్య గొడవలు సృష్టించి గ్రామ అభివృద్ధికి ఆటంకం కల్గించి కక్ష సాధింపు చర్యలకు పాలపడడం మంచి పద్ధతి కాదని దయాల్ నగర్ గ్రామ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ రాజారావు అన్నారు. శుక్రవారం పెదగంట్యాడ దయాల్ నగర్ క్వారీ రోడ్ వద్ద నున్న ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐక్యంగా ఉంటేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గ్రామంలో ఐక్యంగా ఉన్న మాకు ఓ ప్రజా ప్రతినిధి విభజించి పరిపాలించే విదంగా చేస్తున్నాడని అన్నారు. మేము చేసే ప్రతీ పని గ్రామాభివృద్ధికే నని అయితే అది రాజకీయ కోణంలో చూస్తూ మాలో మాకు చిచ్చు పెడుతున్నాడని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలోనే పి మహాలక్ష్మీనాయుడు పై దాడి జరిగిందని దీనికోసం న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఎటువంటి తప్పు చేయని మేము ఎవరికి భయపడం అని తప్పు చేసిన వారిని వదలమని అన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు రమణ యాదవ్, పతి వాడ జయకృష్ణ, పి మహాలక్ష్మి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

### జీవీఎంసీకి అరకోటి ఆదాయం

గాజువాక జోన్ -6 పరిధిలో రెవిన్యూ విభాగం (టాక్స్) అరకోటి రూపాయలను ఒక రోజు వ్యవధిలో వసూళ్లు చేయడం జరిగింది అని జోనల్ కమీషనర్ శేషాద్రికి అన్నారు. అరకోటి చెక్కుని ఆర్వో రామ్ నారాయణ్, ఆర్ఐలు రెడ్డి మోహన్, రాజేంద్ర జోనల్ కమీషనర్ శేషాద్రి అందజేశారు.

## పని ప్రదేశంలో ఒత్తిడి నివారణకు బ్రహ్మకుమారిస్ సలహాలు




విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డా.ఆదినారాయణ రిటైర్మెం ట్ రోజు కార్యక్రమం సందర్భంగా ఆయన ఉద్యోగులకు "పని ప్రదేశంలో ఒత్తిడిని అధిగమించడం ఎలా " అనే అంశంపై ఒక సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీ, బ్రహ్మకుమారి ఇనిస్టిట్యూషన్ నుండి రాజయోగిని సిస్టర్ శశికల నిర్వహించారు. ఆమె ఈ అంశంపై సిబ్బందికి నిర్వహణకు శిక్షణ ఇచ్చారు. పని ప్రదేశంలో ఒత్తిడిని ఎలా అధిగమించాలో రాజయోగ ధ్యానం ఎలా పని ప్రదేశం, ఇంటి మధ్య సమతుల్యమైన ఒత్తిడిని పోగొట్టే కళను వివరించారు. ధ్యానం, ప్రతికూలమైన వ్యర్థమైన ఆలోచనల తీవ్రతను తగ్గించి, పరిస్థితుల మేరకు సమస్యలను అర్థం చేసుకుని, సానుకూలమైన శక్తివంతమైన ఆలోచనలతో స్పష్టమైన పరిష్కారాన్ని అందిస్తుంది అని వివరించారు. డిటీసీ ఆది నారాయణ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ధ్యానం ప్రాధాన్యత గురించి వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా యోగా ధ్యానంతో తన మనోధర్మాన్ని సంతోషంగా మార్చుకున్నాను అని చెప్పారు. సిబ్బందికి కూడా ఈ మార్గంలో పయనించాలని సూచించారు.ఈ ధ్యాన కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీస్ తన రిటైర్మెంట్ రోజున సిబ్బందికి, ఉద్యోగులకు గిఫ్ట్‌గా నిర్వహించినందుకు సంతోషంగా ఉందని అన్నారు.

## కుక్కలు బాబోయ్ కుక్కలు..

### భయాందోళనకు గురవుతున్న ప్రజలు...

నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త



మండలంలోని గ్రామాల్లో కుక్కలు ఎక్కువ అవ్వడంతో ఆయా గ్రామాల్లో ప్రజలు ఆందోళన గురవుతున్నారు. ఇదే కాకుండా పిచ్చి కుక్కలు సైర్వ విహారం చేయడంతో గ్రామాల్లో ప్రజలు మరింత భయోందాలను గురవు తున్నారు పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం లోని,వేంపాడు గ్రామం తో పాటు ప్రతీ వీధుల్లో పిచ్చి కుక్కలు అంతు చిక్కని వ్యాధులతో స్వైర విహారం చేస్తూ దారిన పోయే పాదచారులు,వాహన దారులను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. గ్రామంలో అనేక చోట్ల పిచ్చి కుక్కలు గుంపులు గుంపులుగా చేరి దారిన పోయే వారిపై దాడి చేస్తూ వాహనాలపై వెళ్ళేవారిని వెంబడిస్తుండడంతో ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బ్రతుకు జీవుడా అంటూ పరుగులు పెడుతున్నారు.ఎవరిని కాటేస్తే ఏ జబ్బులు వస్తాయో అని కంటిమీద కునుకు లేకుండా రాత్రి సమయాల్లో భయాందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లో కుక్కలు ఎక్కువైపోవడంతో గుంపులు గుంపులుగా పశువుల మీద కోళ్లు మీద మేకల మీద దాడి చేస్తూ చంపేస్తున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు మాట్లాడుతూ కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ఆవేదన వెలిబుచ్చారు.గ్రామంలో అనేక మంది పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వివిధ పనులపై వెళ్లే మహిళలు తీవ్ర భయాందోళన చెందుతూ ఈ కుక్కల నుండి ఎవరు కాపాడుతారు అంటూ ఎదురు చూస్తున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ కుక్కల భారీ నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

### ప్రత్యేక పూజలు తరలివచ్చిన భక్తులు..!





నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్యులు శుక్రవారం జరుపుకున్నారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో వందలాది మంది భక్తులు నడుమ ఘనంగా నిర్వహించారు ముందుగా నగరంలో అమ్మవారి చిత్రపటం పట్టుకొని నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కక్కిరాల సురేష్, కొత్త సందీప్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అధికార దినోత్సవంగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరుల కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నగర సంకీర్తనలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కొత్త భగవాన్, శ్రీనివాసరావు, దుర్గ, నున్న విశ్వేశ్వరరావు, నున్న బాబ్జి, నరసింహామూర్తి ,మన్యం, వాసు ,గణేష్, సత్తి కొండ, మామిడి తాతాజీ, నున్న గుప్తా, కొత్త సత్యేంద్ర, బాబాజీ ,సింగంశెట్టి నాని ,కిషోర్, నున్న కొండయ్యలతోపాటు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ధర్మశ్రీని అభినందించిన వీసం

నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త



మాజీ విప్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అనకాపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా అనకాపల్లి పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో కలసి సత్కరించారు. వీరితోపాటు ధర్మశ్రీని కలిసిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల పార్టీ నాయకులు అయినంపూడి బంగారురాజు (మణి రాజు), పొడగట్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, జిల్లా బీసీ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, గొర్ల గోవిందు, దనిశెట్టి బాబురావు, పొడగట్ల వెంకటేశ్వరరావు, సాది రెడ్డి శీనులతోపాటు పలువురు ఉన్నారు.

## ఉత్తమ రెవెన్యూ కార్యదర్శిగా రమేష్

నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ రెవెన్యూ కార్యదర్శిగా మండలంలోని వేంపాడు కు చెందిన రమేష్‌ను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు రమేష్ విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసిన సందర్భంగా మంచి గుర్తింపు లభించిందని తాసిల్దార్ ఆర్.నరసింహ మూర్తి రమేష్‌ని అభినందించారు. ఆయనతో పాటు డీటీలు అన్నాజీరావ్, నారాయణరావు, ఆర్ఐ కన్నబాబు, తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

## బాధ్యతగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి :ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త



బాధ్యతగా గ్రామస్థాయిలో ఉన్న పంచా యతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది సంబంధిత వ్యక్తులు శనివారం పింఛన్లు పంపిణీ కార్యక్రమం పూర్తిచేయాలని ఎండిఓ దెందుకూరి సీతారామ రాజు సూచించారు. మండల పరిషత్ కార్యాల యంలో సచివాలయ సిబ్బంది కార్య దర్శులు ఇతర బాధ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. శని వారం తెల్లవారుజాము నుంచే అందు బాటులో ఉన్న మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి నోటికి నూరు శాతం పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. పింఛను పంపిణీ చేసేటప్పుడు ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకొని స్నేహపూర్వకమైన వాతావరణంలో అందజేయాలని ఎక్కడి నుంచి ఎటువంటి ఫిర్యాదు రాకూడదని చెప్పారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఈవో పీఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మూర్తి, కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మూర్తి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది: ఎండిఓ దెందుకూరు సీతారామరాజు

నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అమల్లో ఉందని ఈ విషయం ప్రతి ఒక్క మండల స్థాయిలో పనిచేసే అధికారులు గ్రామస్థాయిలో పనిచేసే సిబ్బంది దృష్టిలో ఉంచుకొని ఆ కోడ్ ధిక్కరించకుండా గౌరవించే రీతిలో ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగించాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్ లను తక్షణమే తొలగించేటట్లు సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందజేసి తొలగించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ గ్రామంలో కూడా ఒక్క హోర్డింగ్ కూడా కనిపించడానికి వీలులేదని జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారని ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్న బాధ్యత వహించాల్సి వస్తుందని చెప్పారు. ఆయనతోపాటు ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు ఉన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం

అనకాపల్లి, జనవరి 31, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్. మోహన రావు పదవీ విరమణ పొందిన సిసిఎస్ అనకాపల్లి ఎస్సై వి.వి.ఎస్. ప్రసాద్, వి.మాడుగుల పి.ఎస్ ఏఎస్సై జె.వి.ఆర్.ఎస్. సుబ్బరాజు, ఏ.ఆర్.ఎస్సై ఎన్.రాజబాబు, బుచ్చయ్యపేట పి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ జి.శ్రీనివాసరావు (వాలంటరీ రిటైర్మెంట్) అలాగే తేది 08.08.1987 న చింతపల్లి మండలం లోతుగెడ్డ జంక్షన్ వద్ద మావోయిస్టుల మందుపాతర పేలుడు ఘటనలో వీరమరణం పొందిన ఏ.ఆర్.పి.సి వై.సురేంద్ర రావు సతీమణి పద్మావతి కి ఘనంగా సన్మానించారు. అదనపు ఎస్పీలు మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన అధికారులు సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని ప్రశంసించారు. క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతోపాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన అధికారులు సుమారు 35 సంవత్సరాలకు పైగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి జిల్లాలలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, ఏదైనా సహాయం అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ రామకుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రామకృష్ణారావు, మన్మధరావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హెట్రో సహాయం.. వెంకన్న ఆలయానికి రహదారి నిర్మాణం..!

నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త



మార్చి పదో తేదీన కలియుగ వెంకటే శ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం జరగకుండా ఉండేటట్లు స్వామివారికి రథోత్సవం తిరిగే మాడ వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు హెట్రో సంస్థ ముందుకు వచ్చింది చైర్మన్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచన మేరకు రూ.25 లక్షల మంజూరు చేశారు. ఇందుకు సంబంధించి శనివారం 650 మీటర్లు సిమెంట్ రోడ్డును వేగవంతంగా పూర్తి చేసేందుకు గ్రామ పెద్దలు మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో రహదారి నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభించేందుకు ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధి శ్రీనివాస్, గ్రామ యువకులు తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు, గొల్లపల్లి కనకారావు, వరహాల బాబు ఉన్నారు.

## సర్పంచ్ చొరవతో.. గతుకుల రోడ్లుకు మోక్షం

గొలుగొండ జనవరి 31, ప్రభాతవార్త



గత కొన్నేళ్లుగా నర్సీపట్నం నుండి కృష్ణదేవిపేట వెళ్లే రోడ్లో కల్వర్టు వద్ద గతుకులు ఏర్పడి ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయం గమనించిన చోద్యం సర్పంచ్ ఆధపురెడ్డి గోపాలకృష్ణ చొరవ తీసుకొని గతుకులు పడ్డ రోడ్లకు శుద్ధ గ్రావిల్‌తో పూడ్చే పని శుక్రవారం నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురై, ఎన్నో ప్రమాదాలకు నిలయాలుగా నిలిచిన ఈ గతుకులకు మోక్షం కలిగిందని ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆరిలోవ అటవీ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం పూర్తయిన కల్వర్టుల కోసం వదిలేసిన రోడ్లో భారీ గతుకులు ఏర్పడి ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. అలాగే పప్పుశెట్టిపాలెం జంక్షన్ కు ఆరిలోవ ప్రారంభానికి ముందు కల్వర్టుపై ఏర్పడ్డ భారీ గొయ్యిలు ప్రయాణికులకు ఎన్నో అవస్థలకు గురిచేశాయి. గొలుగొండ ఎస్సీ కాలనీ వద్ద కల్వర్టు నిర్మాణం చేసి రోడ్డు అసంతృప్తిగా ఉండిపోవడంతో ఈ గతుకుల్లో ఎంతోమంది చతికిలబడ్డ సంఘటనలు అందరికీ తెలిసిందే. వీటన్నిటిని గమనించిన సర్పంచ్ తన సొంత నిధులతో శుక్రవారం శుద్ధ గ్రావిల్ తో పూడ్పించి చదును చేయించారు. రోజు మొత్తం ఈ పనులను ఆగకుండా పూర్తిచేసి వాహనదారులకు ద్విచక్ర వాహనాలకు భారీ వాహనాలకు, స్కూల్ బస్సులకు అణువుగా సిద్ధం చేశారు. ఎన్నో ఏళ్లగా ఉన్న ఈ సమస్యకు కొంతకాలమైనా పరిష్కారం దొరికిందని వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇందుకు సర్పంచ్కు తోడుగా నిలిచిన గ్రామ పార్టీ అధ్యక్షుడు అడిగర్ల స్వామినాయుడు, రాయపరెడ్డి నానిబాబులు, తోపాటు కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఈ పనికి సహాయ సహకారాలు అందించారని సర్పంచ్ తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు 'డీ' యువకుడు మృతి

మాకవరపాలెం జనవరి 31 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం లచ్చన్న పాలెం గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన సంఘటనలో యువకుడు మృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం ఉదయం జరిగిన సంఘటన సంబంధించి, స్థానికులు పోలీసులు అందించిన సమాచారం మేరకు ప్రమాదంలో గాయపడిన రొంగలి సతీష్ (పండు,28) మృతి చెందాడు. లచ్చన్నపాలెం గ్రామానికి చెందిన పండు అదే గ్రామంలో మరో వ్యక్తి ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడంతో పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని తాకడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. గాయపడిన పండును వైద్య నిమిత్తం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. ఆర్టీసీ (అద్దె) బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్న పండు అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా లచ్చన్నపాలెంలో ఈరోజు గౌరీ పరమేశ్వరుల జాతర జాతర కావడంతో పండగ పూట ఈ సంఘటన జరగడం కుటుంబంతో పాటు గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

## చోడవరం సబ్ ట్రెజరీలో తప్పులు జరిగిన చర్యలేవి?

### జిల్లా అధికారులు కొమ్ము కాస్తున్నారా! గుసగుసలాడుతున్న పెన్షనర్లు ఉద్యోగులు

చోడవరం, జనవరి 31, ప్రభాతవార్త



చోడవరం ఉపకజానా అధికారి వారి కార్యా లయంలో ఎస్‌టిఓ క్రింది స్థాయి ఉద్యో గులపై తీరుమారని చోడవరం ఖజానా తీరు చేయితడపనిదే కదలని ఫైల్ అంటూ వార్తా ప్రచురితమైన సంగతి తెలిసినదే తప్పు చేసిన వారిపై జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసు కోలేదంటూ చోడవరం పెన్షనర్లు ఉద్యో గులు గుసగుసలాడు చున్నారు. గతంలో చోడవరం ట్రెజరీలో ఎస్టీవోలు పై, ప్రస్తుత ఎస్ టి ఓ ఆరవ వ్యక్తిగా పర్సంటేజీలు తీసుకోవడంలో పేరు సంపాదించారు జిల్లాస్థాయి అధికారులు అవినీతి అధికారు లకు కొమ్ము కాస్తున్నారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ ఉన్నా కూడా టైం కు రావడం చాలా కష్టం వారంలో రెండు మూడుసార్లు మాత్రమే వస్తారు ఇకనైనా సరే జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవా ల్సిందిగా పెన్షనర్లు ఉద్యోగులు ప్రజలు కోరుతున్నారు.

## భావి భారత పౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులే

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, జనవరి 31,ప్రభాతవార్త




పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వనం నాగేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ పదవి విరమణ పొందిన వనం నాగేశ్వరరావు దంప తులను ఘనంగా సత్కరించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బావి భారత పౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులు అని విద్యార్థులను సొంత పిల్లల చూసుకుంటూ వారిని ఉత్తమ పౌరులుగాను తీర్చిదిద్దుతారని అన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, ఎంఈఓ అరుణ్ కుమార్, మీనాక్షి, ఉపాధ్యాయులు రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ కార్యక్రమంలో పాల్గొన్న బుద్ధ

అనకాపల్లి, జనవరి 31, ప్రభాతవార్త



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మ వారి శతజయంతి ఆత్మార్పణ మహో త్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు. దేవస్థానం కమిటీ సభ్యులు ఆహ్వానం పలికి అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించి కమిటీ చైర్మన్ బిల్లపాటి కృష్ణకుమార్ నాగ జగదీష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కార్యదర్శి కోరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, డాక్టర్ గ్రంధి శేషు కుమార్, సూరే సతీష్, ఆరేపు కామేష్, గుండా సాయి తదితరులు పాల్గొన్నారు.



## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం .

### 108 దీపాలతో మహిళలు ప్రత్యేక పూజలు...

ఎలమంచిలి ,జనవరి 31,ప్రభాతవార్త

శ్రీ వాసవి మాత అమ్మవారి ఆత్మ అర్పణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు 108 అమ్మవారికి పూజలు నిర్వహించారు. వాసవి మాత ఆత్మా అర్పణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో ప్రభుత్వానికి ఆర్యవైశ్య సంఘాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులకు సమచిత స్థానం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బి ఎస్ బంగారు శెట్టి, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, కట్టమూరు బసవరాజు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలులో బోల్తాపడ్డ కూటమి ప్రభుత్వం

### మాజీ మంత్రులు బొత్స, అంబటి

అనకాపల్లి, జనవరి 31, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని మాజీమంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు విమర్శించారు. కసింకోట లో ఒక కన్వెన్షన్ హాల్లో అనకాపల్లి పార్లమెంటరీ స్థాయి వైసిపి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సమావేశం వైసీపీ జిల్లా అధ్యక్షుడు బోడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని ఇస్తానని విద్యార్థులను తల్లులను మోసం చేశాడని అన్నారు. చంద్రబాబు పాలనలో 8 నెలలకి లక్ష కోట్లు అప్పు చేశాడని, పింఛను, ఒక సిలిండర్ తప్ప రాష్ట్ర ప్రజలకు ఏమి చేయలేదన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత చేయలేనని చేతులెత్తేసారని ఎద్దేవా చేశారు. నారా లోకేష్ సూట్ కేసులు తీసుకోవడానికే గాని రాజకీయాలకు పనికిరాడని అన్నారు. 8 నెలలకే కూటను ప్రభుత్వం రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. వైసిపి పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా పనిచేసి మళ్ళీ జగన్ను ముఖ్యమంత్రి చేయాలని ధ్యేయంతో పని చేయాలని అన్నారు. వైసిపి కార్యకర్తలను కూటమి నాయకులు ఇబ్బంది పెడుతున్నారని, వైసీపీ కార్యకర్తలకు వైసీపీ అధినాయకత్వం దన్నుగా ఉంటాదని ఎవరు భయపడవద్దని మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ,, అదిప్ రాజ్, కంబాల జోగులు, నాయకులు బొడ్డేడ ప్రసాద్, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, కసింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అరకు ఉత్సవాలను నిలుపుదల చేయాలి

### వైసిపి అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

డుంబ్రిగుడరూరల్, జనవరి 31ప్రభాతవార్త




ఆదివాసులకు అన్యాయం జరుగుతున్న అరుకు ఉత్సవాలను తక్షణమే నిలుపుదల చేయాలని వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం అరకు సమీపంలో గల జాతీయ రహదారి జైపూర్ జంక్షన్ వద్ద వైఎస్ఆర్ సీపీ నాయకులతో రోడ్డుపై బైఠాయించి తక్షణమే ఉత్సవాలను రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్క్ ఉత్సవాలను తక్షణమే నిలుపుదల చేయాలని పైన డిమాండ్ చేశారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యాపాత్రుడు గిరిజన హక్కులపై, చట్టాల కోసం వ్యతిరేకంగా ఆదివాసులకు అవమానంగా మాట్లాడి మనోభావాలను దెబ్బతీసే విధంగా వాక్యాలు చేసిన స్పీకర్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే గిరిజనులకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్, వైసిపి మాజీ అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు, మాజీ సర్పంచ్ సాంగి చిన్నరావు తదితరులు పాల్గొన్నారు.

## కదిలించిన ' వార్త'.. క్యాన్సర్ బాలుడికి విరాళాల వెల్లువ..!

కొయ్యూరు, జనవరి 31, ప్రభాతవార్త



'ఈ బాలుడిని ఆదుకోండి' అనే శీర్షికన 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి దాతలు స్పందిస్తూ, బ్లడ్ క్యాన్సర్ కు గురై, చావు బతుకుల మధ్య గడుపుతున్న రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన గోకిరి శ్యాంప్రకాష్ కు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. ఇప్పటికే కొయ్యూరుకు చెందిన అయ్యప్ప స్వామి సేవ సంఘం సభ్యులు రూ.5వేలు ఆర్థిక సాయం అందించగా, శుక్రవారం మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మరికొంత సాయం అందించారు. అలాగే ఈ విషయాన్ని పాడేరు జనసేన ఇంచార్జ్ వంపూరు గంగులయ్య దృష్టికి తీసుకెళ్ళనున్నట్టు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు. గూడెంలక్ష్మణ్, బూత్ కమిటీ చైర్మన్ సాగిన బుజ్జిబాబు, కాబోయే మండల ప్రధాన కార్యదర్శి. గూడెపుశేషుబాబు, జిపి స్కూల్ చైర్మన్ పీటాసుధీర్ బాబు, కాబోయే మండల ఉపాధ్యక్షుడు పూర్రారాజేష్, మండల ప్రధానకార్యకర్త నాగేంద్రబాబు, అధికార ప్రతినిధి, రాఘవ రాజు, బంగారుబాబు, రాజేంద్రపాలెం యూత్ ఈరోజుసాయిబాబు తెలిపారు. అలాగే విషయాన్ని వార్తాపత్రిక ద్వారా తెలుసుకున్న ఎస్.కోటకు చెందిన ఉపాధ్యాయుడు పీటా మల్లికాసులు ఫోన్ పే ద్వారా రూ.1000లు ప్రభాతవార్తకు పంపించి, స్థానిక సిపిఎం నాయకుడు సరుమూర్తి సూరిబాబు చేతులు మీదుగా బాధితునికి అందింపజేశారు. ఇదిలా ఉండగా మండలానికి చెందిన పలువురు ఏపీయూడబ్ల్యూజే విలేకరులు బాలుడికి సాయం చేసేందుకు విరాళాలు సమకూర్చుకుంటున్నారు.

## మాడగడ వద్ద పారా గ్లైడింగ్ .. ప్రారంభించిన జిల్లా కలెక్టర్

అరకులోయ, జనవరి 31, ప్రభాతవార్త



గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా, పర్యాటకలను మరింత ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న అరకు చలి ఉత్సవాలు శుక్రవారం అరకులోయలో ఘనంగా ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాటుచేసిన అడ్వెంచర్ స్పోర్ట్స్ పారా గ్లైడింగ్ ని మండలంలోని మాడగడ వద్ద జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్ తో కలిసి ప్రారంభించారు. పర్యాటకులకు కొత్త అనుభూతిని అందించేందుకు గాను, అరకు అందాలను ఆకాశంలో విహరిస్తూ తిలకించేలా పారా గ్లైడింగ్ అని అందుబాటులోకి తీసు కొచ్చారు. ప్రకృతి అందాలతో పాటు, పారా గ్లైడింగ్‌లో విహారం పర్యాటకలకు కనువిందు చేసింది.

## 5కే రన్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



అరకులోయ, జనవరి 31, ప్రభాతవార్త

చలి అరకు ఉత్సవం పండగ వాతావరణంలో ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అరకు రైల్వే స్టేషన్ నుండి 5 కె రన్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5కే రన్ లో 300 మంది ఉత్సాహవంతులు పాల్గొన్నారని చెప్పారు. 5కె రన్ అరుకు రైల్వే స్టేషన్ నుండి డిగ్రీ కళాశాల మైదానం వరకు సాగుతుందని చెప్పారు. 5కె రన్ పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. 5కె రన్ 300 మంది ఉత్సాహవంతులైన యువతి, యువకులు, పర్యాటకులు పాల్గొన్నారని చెప్పారు. మూడు రోజులపాటు అరకు వ్యాలీ కేంద్రంలో చలి అరకు ఉత్సవం పండగ వాతావరణం లో ఉంటుందని పేర్కొన్నారు. పురుషుల విభాగంలో వి రమేష్, (గన్నెల), ప్రథమ స్థానం,డి అభిషేక్ (కిన్నంగూడ), ద్వితీయ స్థానం,డి సామ్యూల్ (మజ్జీవలస) తృతీయ స్థానాల్లో నిలిచారు. మహిళల విభాగంలో సెకండ్ స్టాండర్డ్ విద్యార్థిని జీవన, (లిట్టిగూడ), ఎస్ మంజుల ద్వితీయ స్థానంలో నిలిచారు. అనంతరం విజేతలకు జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, ఐటిడిఏ పిఓ వి .అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఏ ఎస్పీ ధీరజ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్మోహన్రావు, విద్యార్థులు, మహిళలు, పర్యాటకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గురువులు.. సమాజానికి దిశానిర్దేశకులు



కొయ్యూరు జనవరి31 ప్రభాతవార్త

ఉత్తమ ఉపాధ్యాయులు వారి విద్యార్థులకై కాక, సమాజానికే మార్గదర్శకులని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను పొందిన మండలంలోని నడింపాలెం జిటిడబ్ల్యూఏ పాఠశాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు కన్నబాబు, వెంకటేశ్వర్లు, గంగాధర్ లను ప్రధానోపాధ్యాయులు మహేంద్ర చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తులు మాట్లాడుతూ– ఉత్తమ ఉపాధ్యాయుడు విద్యార్థి జీవితానికి, తద్వారా సమాజ భవిష్యత్తుకు దిక్సూచి వంటి వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు డిఎస్పీగా ఎస్.కె.సహబాజ్ అహ్మద్ బాధ్యతలు స్వీకరణ

పాడేరు,జనవరి31, ప్రభాతవార్త

పాడేరు డిఎస్పీ ఎస్.కె.సహబాజ్ అహ్మద్ భాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. నూతన డిఎస్పీ భాధ్యతలు చేపట్టిన డిఎస్పీ అహ్మద్ చింతపల్లి నుంచి బదిలీపై పాడేరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గంజాయి సాగు, రవాణా ఎవరు చేసినా కఠినమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ అహ్మద్ హెచ్చరించారు.

## అరకు చలి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా స్టాల్స్

అరకులోయ, జనవరి 31, ప్రభాతవార్త



అరకు చలి ఉత్సవాలలో ప్రధాన వేదిక డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సవాలు ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఈ స్టాల్స్ ను ప్రత్యేకంగా ప్రారంభించి అందరిని ఆకట్టుకున్నారు. సాధారణంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడానికి బదులుగా తుడుము వాయించి, ఉట్టిలో ధాన్యం, నీరు పోసి వడ్లు దంచి స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంప్రదాయ పద్ధతిలో స్టాల్ ప్రారంభించినట్లు చెప్పారు. అనంతరం ఏర్పాటుచేసిన స్టార్స్ అన్ని కలియదరికి ఆయా వస్తువులను. స్థానిక స్టాల్స్ తో పాటు వివిధ రాష్ట్రాల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకర్షణగా నిలిచాయి. సార్ గిరిజనులు నాచురల్ పెయింట్స్, బీడ్ వర్క్స్ స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఊటీ గిరిజనులు ఎంబ్రాయిడరీ స్టాల్ ను, నాగాలాండ్ గిరిజనులు స్వెటర్ స్టాల్ ను, మణిపూర్ గిరిజనులు పూసల దండల స్టాల్ ను, రాజస్థాన్ గిరిజనులు గాజుల స్టాల్, చతీష్ గడ్ రాష్ట్ర గిరిజనులు మల్టీ మెటల్ స్టాల్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా సీతంపేట, రంపచోడవరం, పాడేరు ఐ టి డి ఏ లు ఏర్పాటుచేసిన వన్ దన్ కేంద్రాలు, హుకుంపేట, అరకు, మండలాల గిరిజనులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. చోంపి గిరిజనులు ఏర్పాటు చేసిన లక్క బొమ్మలు, మాడగడ గిరిజనులు ఏర్పాటుచేసిన మట్టి బొమ్మలు స్టాళ్లతో పాటు కుండలు తయారుచేసే లైవ్ స్టాల్ మరింత ప్రత్యేకతను సంతరించుకున్నాయి. కాఫీ టెక్నో సర్వ్ స్టాల్ ఏర్పాటు చేశారు. వంజంగి గిరిజనులు ఆదివాసి సంస్కృతి పై స్టాల్ ని, నెల్లూరు గిరిజనులు చీరలు హెయిర్ బ్యాండ్స్ స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఏపీ టీడీసీ, జిసిసి, అటవీ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, తదితర శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశారు.

## సమాజంలో పాత్రికేయులు పాత్ర కీలకం.. టి. వీర్రాజు, వెంకటేశ్వరావు



రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త

సమాజంలో పాత్రికేయులు పాత్ర కీలకమని రాజవొమ్మంగి సీనియర్ పాత్రికేయులు తూపాటి వీర్రాజు అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల అల్లూరి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు గౌరవ అధ్యక్షులు టి. వీర్రాజు, పెదిరెడ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగాయి. అధ్యక్షులు గా అరిపాక సూరిబాబు, ఉపాధ్యక్షులు గుటాల ఉదయభాను, సెక్రటరీ గా పుట్టా రామరాజు, జాయింట్ సెక్రటరీ గా ఈకా శ్రీనుబాబు , ట్రెజరర్ గా పోలిన సత్తిబాబు, కన్వీనర్ గా బోడారపు శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాత్రికేయులు స్వచ్ఛంద సేవల్లో భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో 24 మంది పాత్రికేయులు పాల్గొన్నారు..

## రోజుకో మలుపు తిరుగుతున్న భూవివాదం

హుకుంపేట, జనవరి 31, ప్రభాతవార్త



్తమండల కేంద్రంలో గత 5రోజులుగా చంటి పిల్లతో భూమి నాది నాకు న్యాయం జరగాలని నిరసన తెలుపుతున్న మహిళ వివాదం రోజుకొ మలుపు తిరుగుతుంది. వివరాలు పెదబయలు మండలం అరడ కోట గ్రామానికి చెందిన గంపరాయి. దామోదరం కుమారుడు చంద్రమౌళి, కుమార్తె జి,బాలప్రభ ఇరువురు కలిసి 2019 హుకుంపేటలో తనకున్నటు వంటి ఇల్లును అమ్మేశారు. అయితే ఆ భూమి పత్రలపై కుమారుడు కుమార్తె కలిసి సంతకాలు చేసినప్పటికీ హఠాత్తుగా అమ్మిన అప్పటి భూమిలో తన కు అన్యాయం జరిగిందని తన సోదరులు మోసం చేశారని ఇప్పుడు నాకు భూమిపై సర్వహక్కులు ఉందని ఇంటిని ఖాళీ చేయాలని గేటు తలుపులకు తాళాలు వేసి నిరసన చేపడుతుంది. ఈ విషయంపై ఆమె సోదరుడు చంద్రమౌళి గురువారం రాత్రి మీడియా సమావేశంలో జరిగిన విషయాలు వెల్లడించారు. తన సోదరి పెళ్లి నిమిత్తం భూమి అమ్మిన సొమ్ము తో అనకాపల్లి వాస్తవ్యుడు ఇల్లీ ప్రకాష్ అనే గిరిజనేతరునితో ఘనంగా పెళ్లి చేశామని తెలిపారు. అందరము కలిసి పత్రలపై సంతకం పెట్టామని ఒకవైపు చెప్తుండగా నేను ఖాళీ స్టాంప్ పేపర్ మీద సంతకం పెట్టాను తప్ప వేరే వాటి మీదపెట్టలేదని ఆమె ఆరోపిస్తుంది. రోజుకో మలుపు తిరుగుతున్న ఈ భూ వివాదంపై సంఘాల సైతం వీరికి మద్దతు పలకడానికి వెనుకంజ వేస్తున్నారు. గిరిజనుడికి పెళ్లి చేసుకుంటే తప్పక మద్దతు పలుకుతామని ఆమె గిరిజన నేతరునికి పెళ్లి చేసుకొవడం తో ఆందోళన వల్ల వచ్చే ప్రయోజనం గిరిజనేతరులు పొందుతారని అందువలన వారు వెనుకంజ వేస్తున్నాటు తెలుస్తుంది.

## చదివిన పాఠశాలలో ఉద్యోగ విరమణ చేయడం సంతోషకరం

రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త



తాను చదివిన పాఠశాలలోనే ఉద్యోగ విరమణ చేయడం సంతోషకరం గా ఉందని రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ పని చేసి ఉద్యోగ విరమణ కార్యక్రమం లో కాకూరి వరలక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయులు డి వి గోపాల కృష్ణ అధ్యక్షతన పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివి ఉద్యోగ రీత్యా అనేక ప్రభుత్వ సంస్థలలో పనిచేసి పదోన్నతి పై ఈ పాఠశాలకు వచ్చి ఉద్యోగ విరమణ జరిగిందని అన్నారు. ఎంపీటీసీ పెద్దిరాజు మాట్లాడుతూ వరలక్ష్మి సేవలను కొనియాడారు. ఉపాధ్యా యులు, పాత్రికేయులు, పెద్దలు వరలక్ష్మి ని శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించారు ఎంఈఓ కె.వీర వెంకట సత్యనారాయణదొర, ప్రధానోపాధ్యాయులు డివి గోపాల కృష్ణ, పిఎంసి చైర్మన్ ఎం శ్రీనివాస్, ఎంపిటిసి పెద్దిరాజు, ఉపాద్యాయులు చప్పా మూర్తి, టీ బోజ్జయ్య, సి హెచ్ శివ కృష్ణ, ఎం కొండబాబు, ఉదయ్, పోసిబాబూ, సత్యంబాబు, వెంకటరమణ, జయలక్ష్మి, ఏసుకుమారి, రాజమ్మ, గంగాభవాని, అప్పారావు, పాల్ బాబు, ప్రసాదరెడ్డి, ఎ అప్పారావు, ఆశా ప్రిస్కిల్లా, పాత్రికేయులు,గ్రామ పెద్దలు, సిఆర్ పి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా డిగ్రీ విద్యార్థులు హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ

పాడేరు,జనవరి31, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్య డైరెక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నం ఎన్వైకే ఆధ్వర్యంలో రహదారి భద్రత వారో త్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడకం వ్యక్తిగత భద్రతపై అంశా లను ప్రజలలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో భారీ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీ డిగ్రీ కళాశాల నుండి మెయిన్ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ జంక్షన్ వరకు ప్లకార్డ్సతో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ఈ ర్యాలేని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎన్ రసూల్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ద్విచక్ర వాహనం నడిపినప్పుడు హెల్మెట్ ధరించాలని ,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. యువత మద్యం సేవించి వాహనములు నడపరాదని అయన సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రమేష్ బాబు, డాక్టర్ పి. జానకిరామ్,జి.గౌరీ శంకర్రావు, సిహెచ్ అచ్యుత్ మాట్లాడుతూ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా పాడేరు ప్రజలకు రహదారి భద్రత పైన అవగాహన కల్పించామన్నారు పాత బస్టాండ్ జంక్షన్ వద్ద హెల్మెట్ ధరించ కుండ ద్విచక్ర వాహనం నడిపిన వారిని ఆపి వారి దగ్గరికి వెళ్లి హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించారు. అంబేద్కర్ కూడలిలో విద్యార్థినీ విద్యార్థులు మానవహారం నిర్వహిం చారు. ఐ కి ఏసి కో.ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు సీనియర్ అద్యాపకులు ఏ. మురళీధర్ రావు, డాక్టర్ డి. గణేష్, జి.దామోదర్ రావు, వి.ఎం.శంకర్రావు,జి. భాస్కరరావు, మత్స్యరాజు, మణికుమార్, ప్రసాద్ నాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి పాడేరు వాసవీ క్లబ్,పాడేరు హిల్స్ సారె సమర్పణ

పాడేరు,జనవరి31,ప్రభాతవార్త



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి శుక్రవారం పాడేరు వాసవీ క్లబ్,పాడేరు హిల్స్ మరియు వనితా మోద మాంబ ఆద్వర్యంలో సారె సమర్పించారు. అంతకు ముందు పాడేరు పట్టణంలో అమ్మవారి సారే ఊరేగింపు ఘనంగా వాసవి క్లబ్స్ మహిళలు ఊరేగింపు నిర్వహించారు.

punjab national bank
స్వాధీనత ప్రకటన (స్థిరాస్థి కొరకు)

బంగారు నగల వేలం ప్రకటన

Canara Bank
REDEMPTION NOTICE

YES BANK
యస్ బ్యాంక్ లిమిటెడ్
స్వాధీనతా ప్రకటన

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

# కొత్త కరెన్సీని తెస్తే 100% సుంకాలు తప్పవు

## బ్రిక్స్ కూటమికి యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు



**న్యూఢిల్లీ, జనవరి 31:** డాలర్ కరెన్సీ రూపేణా బ్రిక్స్‌దేశాల్లో కొత్తకరెన్సీని అమలుకు తెస్తే అమెరికా సుంకాలు తప్పవని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. నూరుశాతం వారి ఎగుమతులపై సుంకాలు వేస్తామని అంతర్జాతీయ ట్రేడ్‌లో డాలర్‌కు ప్రత్యామ్నాయంగా కరెన్సీని తీసుకొస్తే సుంకాలు తప్పవని స్పష్టం చేసారు. అంతర్జాతీయంగా డాలర్ వినియోగాన్ని తగ్గించాలని చూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, బ్రిక్స్ దేశాలు ప్రపంచ వాణిజ్యంలో అమెరికా డాలర్ స్థాయిని పరిగణన లోనికి తీసుకోవాలని లేదంటే ఆర్థిక పరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. డాలం రూపేణా వాణిజ్య లావాదేవీల నుంచి వైదొలగాలని బ్రిక్స్ దేశాలుచూస్తున్నాయని ఇప్పటికే మేం నిశితంగా గమనిస్తున్నామని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియాలో ప్రకటించారు. బ్రిక్స్‌దేశాలు కొత్తగా కరెన్సీని తీసుకురాబోమని, లేదా మరో కరెన్సీని డాలర్‌కు ప్రత్యామ్నాయంగా అమలుకు తీసుకురాబోమని లిఖితపూర్వకంగా తెలియజేయాలని లేదా బ్రిక్స్ దేశాలు సంయుక్తంగా ప్రకటించాలని సూచించారు. అలాంటి ప్రయత్నాలే ఈ దేశాల కూటమి చేస్తే ట్యారిఫ్‌కు హలో చెప్పాల్సిందేనని, అమెరికాకు గుడ్‌బై చెప్పాల్సి ఉంటుందని వెల్లడించారు. బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలున్న సంగతి తెలిసిందే. డాలర్‌పై ఆధారపడటం రానురాను తగ్గించాలని ఈ దేశాలకూటమి అనేక సమావేశాల్లో చర్చించింది. పాశ్చాత్యదేశాల ఆంక్షలు పెరుగుతున్నకొద్దీ తమ దేశాలు డాలర్‌పై ఆధారపడటం ఎందుకని ప్రశ్నిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కాలం నుంచి అమెరికా రష్యాపై మరిన్ని ఆంక్షలు ప్రకటించింది. ఇటీవలి కాలంలోనే బ్రిక్స్ కూటమి విస్తరించింది. ఈజిప్టు, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలను కూటమిలోకి ఆహ్వానించింది. వాస్తవానికి బ్రిక్స్‌ప్లస్ కూటమికి ఒకే కరెన్సీ అంటూ ఏదీలేదు. వారివారి స్థానిక కరెన్సీల్లోనే ఈ దేశాలు వాణిజ్యం చేస్తున్నాయి. 2023లో జరిగిన 15వ బ్రిక్స్ సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డాలర్‌పై ఆధారపడటం తగ్గించాలని బ్రిక్స్ దేశాలు తమతమ దేశాల కరెన్సీల్లోనే లావాదేవీలు చేసే విధానం అమలుకు తీసుకురావాలని, ఇందుకోసం ఆదేశాల సెంట్రల్ బ్యాంకులు నుంచి సహకారం అవసరమని రష్యా అధ్యక్షుడు ప్రకటించారు. ఇప్పటికీ డాలర్ ప్రపంచంలోనే అత్యంత చెలామణీలో ఉన్న కరెన్సీగా సాగుతోంది. అట్లాంటిక్ మండలి జియో ఎకనమిక్ సెంటర్ గత ఏడాది తన అధ్యయనంలో యూరోపియన్ కరెన్సీ యూరో కానీ, బ్రిక్స్‌ప్లస్ దేశాలు డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించే ప్రయత్నాలుచేస్తున్నాయని ప్రస్తావించింది. ఇపుడు ట్రంప్ అధికారంలోకి వచ్చినతర్వాత డాలర్‌కరెన్సీ వాడకం తగ్గించాలని చూస్తే 100శాతం సుంకాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఈ సుంకాలు అధికంగా వినియోగిస్తే అక్రమ వలసలు, డ్రగ్స్ అక్రమరవాణా, ప్రత్యేకించి అమెరికాలోకి ఫెంటానిల్ రాకను కట్టడిచేయగలమని చెపుతున్నారు. అయితే సుంకాలు పెంచడంవల్ల అమెరికా వినియోగదారులు, వ్యాపార సంస్థలకు వ్యాపారం దెబ్బతింటుందని పరిశ్రమలు ఎక్కువగా దిగుమతి ఉత్పత్తులపైనే ఆధారపడతాయని ఆర్థికవేత్తలు వాదిస్తున్నారు.

# నియంతలపై ప్రేమ లేదు

## అమెరికా కొత్త ఇంటెలిజెన్స్ అధికారి తులసీ గబ్బార్డ్



**వాషింగ్టన్, జనవరి 31:** తనకు నియంతలపై ఎలాంటి ప్రేమ లేదని యుఎస్ నూతన ఇంటెలిజెన్స్ అధికారి తులసీ గబ్బార్డ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఆమెను నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఆ పదవీబాధ్యతలు చేపట్టబోయే ముందు తులసి యుఎస్ సెనేటర్ల ఎదుట హాజరయ్యారు. డెమోక్రట్లు, రిపబ్లికన్ల నుంచి ఎదురైన ఎన్నో కఠిన ప్రశ్నలకు ఆమె సమాధానాలిచ్చారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ అసద్, గడాఫీ, మరే ఏ ఇతర నియంతలపైనా తనకు ప్రేమ లేదని, అల్‌ఖైదాను ద్వేషిస్తానని వెల్లడించారు. అసద్ తన సొంత ప్రజలపైనే రసాయన ఆయుధాలను వినియోగించిన ఘటనను తులసి ఖండించారు. ఉగ్రవాదాన్ని, దానిని ప్రోత్సహించే నేతలను తాను ఏమాత్రం ఉపేక్షించనని పేర్కొన్నారు. డిఎన్ఐ డైరెక్టర్‌గా అమెరికా ప్రజల భద్రత, స్వేచ్ఛను కాపాడడానికి, సైన్యాన్ని మరింతపటిష్టం చేయడానికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు.

అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు డిఎన్ఐ హోదాలో ఉన్న తులసి పర్యవేక్షణలో పనిచేస్తాయి. ప్రపంచంలో ఏ మారుమూల ఏం జరిగినా ఇవిసేకరిస్తాయి. చివరికి సిఐఎ అధిపతి కూడా ఆమెకు రిపోర్టుచేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ కీలక విషయాలను ఆమె అధ్యక్షుడికి వెల్లడిస్తారు. 9/11 దాడుల తర్వాత ఏర్పడిన కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన అత్యంత కీలక పదవి ఇది.

2019లో డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడ్డారు. కానీ, ఆ తర్వాత బైడెన్‌కు మద్దతు పలికారు. నాడు హిల్లరీ క్లింటన్ ఆమెను ఏకంగా రష్యా ఏజెంట్ అంటూ విమర్శలు గుప్పించారు. దీనికి తులసి స్పందిస్తూ.. 'యుద్ధోన్మాదుల అవినీతి స్వరూపంగా' హిల్లరీని అభివర్ణించడం సంచలనం రేపింది. 2024 పోలింగ్‌కు కొన్ని వారాల ముందు రిపబ్లికన్ పార్టీ చేరారు. యుద్ధాలను వ్యతిరేకించే ట్రంప్ తన భావాలకు దగ్గరగా ఉండటంతో చేరినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కూడా దూకుడుగా రిపబ్లికన్ల విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. కమలతో చర్చా కార్యక్రమంలో ట్రంప్‌నకు చేదోడువాదోడుగా వ్యవహరించారు. తనపై దాడికి ఇంటెలిజెన్స్ వైఫల్యమే కారణమని ట్రంప్ బలంగా విశ్వసించారు. అందుకే తులసికి ఆ విభాగాన్ని అప్పజెప్పారు.

## మాలిలోని బంగారు గనిలో విరిగిపడిన కొండచరియలు
# 10 మంది దుర్మరణం

**బమాకో, జనవరి 31:** పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశంలో ఘోర ప్రమాదం జరిగింది. బంగారు గనిలో కొండచరియలు విరిగిపడటంతో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. కౌలికోరో ప్రాంతంలోని బంగారు గనిలో బుధవారం ఈ ఘటన జరిగిందని అక్కడి గవర్నర్ కల్నల్ లామైన్ కపోరీ సనొగో పేర్కొన్నారు. 'గనిలో తవ్వకాలు చేస్తుండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆ సమయంలో బంగారం వెతుకులాటకు వెళ్లినవారిలో 10 మంది మృత్యువాత పడ్డారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. గనిలోకి బురదనీరు ప్రవేశించి వారిని చుట్టుముట్టింది. మరికొంతమంది శిథిలాల కింద చిక్కుకొనిపోయారు. వారిని రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది' అని గవర్నర్ వెల్లడించారు. ఆఫ్రికా దేశాల్లో మూడో అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా మాలి ఉంది. ఈ దేశంలో గనుల ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గతేడాది సైతం ఇదే ప్రాంతంలోని కంగబా జిల్లాలో బంగారు గని కుప్పకూలింది. ఈ ఘటనలో 70 మందికిపైగా మృత్యువాత పడ్డారు.

## బానిసల పిల్లల కోసం ఆ పౌరసత్వం..
# ప్రపంచమంతా ఎగబడితే ఎలా?: ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 31:** అమెరికా అధ్యక్ష పదవిలోకి వచ్చీ రాగానే డొనాల్డ్ ట్రంప్ పదులకొద్దీ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. అందులో ఒకటి జన్మతఃపౌరసత్వం లభించే హక్కును రద్దు చేయడం..! ఇది కాస్తా వివాదాస్పదం కావడంతో న్యాయస్థానం ఆ ఉత్తర్వులను నిలిపివేసింది. ఈ క్రమంలోనే తాజాగా ట్రంప్ దీనిపై స్పందించారు. బానిసల పిల్లల కోసమే తొలినాళ్లలో జన్మతఃపౌరసత్వాన్ని తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు.

'ఒకసారి గతాన్ని గుర్తు చేసుకుంటే బానిసల పిల్లలకు హక్కులు కల్పించాలనే ప్రాథమిక ఉద్దేశంతో జన్మతఃపౌరసత్వాన్ని అప్పట్లో ఆమోదించారు. అంతేకగానీ ప్రపంచ జనాభా మొత్తం వచ్చి అమెరికాలో పోగుపడటం కోసం ఆ చట్టాన్ని తీసుకురాలేదు. చాలామంది మన దేశానికి వస్తున్నారు. అర్హత లేని వ్యక్తులు ఈ చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారు. దీంతో అర్హత లేని పిల్లలకు పౌరసత్వం లభిస్తోంది. ఈ చట్టం అందుకోసం కాదు. చాలా గొప్ప ఉద్దేశంతో బానిసల పిల్లల కోసం తీసుకొచ్చినది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనిపై తాను సుప్రీంకోర్టుకు వెళ్తానని చెప్పారు. అక్కడ తమకు అనుకూలంగా తీర్పు వస్తుందని వంద శాతం విశ్వాసంతో ఉన్నట్లు పేర్కొన్నారు.

అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం తల్లిదండ్రుల వలసస్థితితో సంబంధం లేకుండా అమెరికాలో జన్మించిన వారందరికీ పౌరసత్వం లభించే విధానం అమల్లో ఉంది. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజునే జన్మతః పౌరసత్వం లభించే హక్కును రద్దు చేసేలా కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేశారు. దీనిపై డెమోక్రాట్లు అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు 5 దావాలు వేశాయి.

అందులో ఒక దానిపై ఇటీవల సియాటిల్‌లోని ఫెడరల్ కోర్టు తీర్పు వెలు వరించింది. ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమని దాన్ని తాత్కాలికంగా నిలిపి వేస్తు న్నట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది.

# కిన్నెర అఖాడా నుంచి మమతా కుల్‌కర్ణి బహిష్కరణ

## ఇటీవలే దీక్ష తీసుకొన్న కుల్‌కర్ణి



**ప్రయాగ్‌రాజ్, జనవరి 31:** మహాకుంభమేళా ప్రారంభంలో ప్రాపంచిక జీవనాన్ని పరిత్యజించి, సన్యాసినిగా మారిన ప్రముఖ బాలీవుడ్ నటి మమతాకులకర్ణి (52), కిన్నర అఖాడా నుంచి బహిష్కరణకు గురయ్యారు. మహామండలేశ్వర్‌గా ఆమె తీసుకున్న దీక్షను రద్దు చేశారు. పలువురు మతపెద్దలు, అఖాడాల నుంచి వస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అఖాడాలు వెల్లడించారు. అంతే కాదు ఆమెను అఖాడాలో చేర్పించిన కిన్నెర అఖాడా ఆచార్య మహామండలేశ్వర్ డాక్టర్ లక్ష్మీనారాయణ్ త్రిపాఠిని సైతం అఖాడా నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. కిన్నెర అఖాడాలో కులకర్ణి చేరిక తర్వాత అందులోని సభ్యుల మధ్య వివాదాలు చెలరేగాయి. అఖాడాలో చేరిన మొదట్లోనే ఆమె అత్యున్నత స్థానమైన మహామండేశ్వర్ హోదాను పొందడాన్ని పలువురు వ్యతిరేకించారు. మహా కుంభమేళా పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని, కానీ కొందరు వ్యక్తులు ఇందులో అసభ్యతను ప్రోత్సహిస్తున్నారంటూ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ మండిపడ్డారు. ఇప్పటివరకు ప్రాపంచిక సుఖాల్లో మునిగిపోయిన వ్యక్తులు ఒక్కసారిగా సన్యాసులుగా మారిపోయి మహామండేశ్వర్ హోదాను పొందడాన్ని పలువురు వ్యతిరేకించారు. మహా కుంభమేళా పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని, కానీ కొందరు వ్యక్తులు ఇందులో అసభ్యతను ప్రోత్సహిస్తున్నారంటూ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ మండిపడ్డారు. ఇప్పటివరకు ప్రాపంచిక సుఖాల్లో మునిగిపోయిన వ్యక్తులు ఒక్కసారిగా సన్యాసులుగా మారిపోయి మహామండలేశ్వర్ వంటి బిరుదులను కూడా పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అఖాడా వ్యవస్థాపకులు అజయ్ దాస్, కులకర్ణి గురువు లక్ష్మీనారాయణ్ త్రిపాఠి మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. అజయ్‌దాస్ అఖాడా నుంచి బయటకు వెళ్లి, తన కుటుంబంతో నివసిస్తున్నారని, కిన్నెర అఖాడా నియమాల ప్రకారం కుటుంబంతో ఉన్నవారికి ఈ విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం లేదని త్రిపాఠి పేర్కొన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆమెపై బహిష్కరణ వేటు వేసినట్లు తెలుస్తోంది. 90వ దశకంలో బాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న నటి మమతాకులకర్ణి 2003 తర్వాత సినిమాల నుంచి తప్పుకొని, విదేశాలకు వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే డ్రగ్స్ రాకెట్‌లో ఆమె పేరు వినిపించింది. పోలీసులు నోటీసులు సైతం పంపారు. ఇన్నేళ్ల తర్వాత కుంభమేళ సందర్భంగా భారత్‌కు వచ్చిన ఆమె అందరినీ ఆశ్చర్యపరుస్తూ కిన్నెర అఖాడాలో చేరి తన పేరును 'మాయీ మమతానంద్ గిరి'గా మార్చుకున్న విషయం తెలిసిందే.

# రాష్ట్రపతి ఎంతో అలిసిపోయారు..

## సోనియా వ్యాఖ్యలపై బిజెపి, విపక్షాల మధ్య దుమారం



**న్యూఢిల్లీ, జనవరి 31:** పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగంపై సోనియా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. రాష్ట్రపతి హోదాను విస్మరించి ప్రథమ మహిళను కించపరిచేటట్లు ఉన్నాయని, సోనియా రాహుల్, ప్రియాంక వంటి నాయకులకు ఇలాంటి వ్యాఖ్యలు తగదని బిజెపి నేతలు ధ్వజమెత్తారు. బడ్జెట్ సమావేశాలు ప్రారంభం రోజున శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. సమావేశం తర్వాత బయటకు వచ్చిన సోనియాను మీడియా పలకరించింది. దీనితో ఆమె మాట్లాడుతూ ప్రసంగం చదువుతూ రాష్ట్రపతి బాగా అలిసిపోయారు. అందువల్లనే పూర్తి స్థాయిలో చదవలేకపోయారని పేర్కొన్నారు. ప్రసంగం ఆసాంతం స్పష్టంగా చదవలేకపోయారని సోనియా అన్నారు. దీనితో ఒక్కసారిగా బిజెపి సభ్యులు ధ్వజమెత్తారు. అభ్యంతరకర వ్యాఖ్యలని వెంటనే క్షమాపణలుచెప్పాలని డిమాండ్‌చేసారు. బిజెపి సభ్యుఉరాలు సుకాంత మజుందార్ మాట్లాడుతూ సోనియా వంటి నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదని చెప్పారు. ఆదివాసి మహిళ నేడు రాష్ట్రపతిగా ఉన్నందున సామ్రాజ్యవాద స్ఫూర్తితో ఉన్న ఆ కుటుంబానికి నచ్చదని అందుకనే ఇలా అవమానకరంగా మాట్లాడుతున్నారరన్నారు. సోనియా వ్యాఖ్యలపై రాష్ట్రపతి భవన్‌నుంచి కూడా ప్రత్యేకప్రకటన వెలువడింది. ప్రసంగం ఆసాంతం రాష్ట్రపతి ఎక్కడా అలిసిపోలేదని మహిళలు, రైతులు, ఇతర అణగారిన వర్గాలపై ప్రసంగించేందుకు ఎక్కువ ఆసక్తి చూపించారన్నారు. దేశీయభాషల్లో సూక్తులు బహుశా ఈ నేతలకు తెలియకపోవచ్చని దీనివల్ల తప్పుడు ప్రభావం పడుతోందన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు దురదృష్టకరమని ఎంతమాత్రం ఆమోదనీయం కాదని రాష్ట్రపతి భవన్ ప్రకటన వెలువరించింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు చేసిన వ్యాఖ్యలు ఈ అత్యున్నత భవన్ హోదాను, హుందాతనాన్ని కించపరిచినట్లుందని ప్రకటనలో వివరించారు. సోనియా వ్యాఖ్యలపై బిజెపి చీఫ్ జెపి నడ్డా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రసంగంలో చెప్పిందే చెపుతూ వచ్చారని ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీకూడా వ్యాఖ్యలు చేసారు. పైగా సోనియా వ్యాఖ్యలపై రాహుల్ ఆమెకు మద్దతిచ్చారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ ఆదివాసీ మహిళ అయిన ముర్ము ఎంతమాత్రం తగ్గిపోరని దేశం కోసంఎంతో కృషి చేసారన్నారు.



# చిన్నారుల కోసం నిపుణ్ భారత్ ఇనీషియేటివ్

## ఆర్థిక సర్వేలో అనంత నాగేశ్వరన్ ప్రస్తావన

**న్యూఢిల్లీ, జనవరి 31:** కేంద్ర బడ్జెట్ నేడు ప్రవేశపెడుతున్న తరుణంలో ఆర్థికసర్వేను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. భారత్ ఆర్థికపని తీరుతోపాటు భవిష్యత్తు పరిణామాలకు ఈ నివేదిక పునాదులు వేసింది. 2026లో మూడో తరగతి పూర్తి చేసుకునే ప్రతి చిన్నారికి సమగ్ర అక్షరాస్యత కల్పించేందుకు నిపుణ్ భారత్ ఇనీషియేటివ్‌ను ఈ సర్వే ప్రధానంగా చూపింది. ఈ కార్యాచరణతో చిన్నారులకు అవగాహన పెంచడం ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యలపై పూర్తి అవగాహన కల్పించేందుకు నిర్ణయించారు. విద్యా సవాళ్లను పరిష్కరించడం, దేశవ్యాప్తంగా అభ్యాసన నైపుణ్యాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలకం అవుతుందని అన్నారు. ఆర్థిక సర్వేలోపేర్కొన్న విధంగా బీహార్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో విజయవంతమైన నిర్దిష్ట కార్యక్రమాలను సిఇఎ హైలైట్ చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉండబోయే కొన్ని కీలకాంశాలు కింది విధంగా ఉంటాయని నిపుణులు అంచనావేస్తున్నారు. ఉపాధ్యాయులకు బేసిక్ నైపుణ్యాలను చిన్నారులకు అందించేందుకు సమగ్ర శిక్షణ ఇస్తారు. ప్రాథమిక దశనుంచే అక్షరాస్యత, సంఖ్యలపై నైపుణ్యత ప్రాధాన్యతను తెలిపే పాఠ్యప్రణాళికలు రూపొందించి అమలు చేయడం, పిల్లల అభ్యాసనకు మద్దతిచ్చేందుకు విద్యాప్రక్రియలో సమాజం, తల్లితండ్రులు భాగస్వాములను చేయడం, ఈ బేసిక్‌నైపుణ్యాల్లో విద్యార్థుల పురోగతిని పర్యవేక్షించేందుకు వాటిని అంచనావేయడానికి బలమైన వ్యవస్థలను ఏర్పాటుచేయడం వంటివి అవసరమని ఆర్థికసర్వేలో ప్రధాన ఆర్థికసలహాదారు అనంత నాగేశ్వరన్ ప్రస్తావించారు.

# ఎక్కువ పనిగంటలు ఆరోగ్యానికి హానికరం

## ఆర్థిక సర్వేలో ప్రస్తావన

**న్యూఢిల్లీ, జనవరి 31:** ఆఫీసు పనిగంటల చర్చ దేశవ్యాప్తంగా నడుస్తున్న తరుణంలో ఆర్థిక





మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పనిగంటల ప్రస్తావన వచ్చింది. వారానికి 60 గంటలకుమించి పనిచేయడంవల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆర్థిక సర్వే హెచ్చరించింది. వివిధ అధ్యయనాల నివేదికలను ఇందులో ప్రముఖంగా ప్రస్తావించింది. ఆర్థికసర్వే 2024-25 ప్రకారం ఆఫీసుల్లో ఎక్కువసేపు గడపడం వల్ల మానసిక శ్రేయస్సుకు మంచిదికాదని, రోజుకు 12, అంతకంటే ఎక్కువ గంటలు పనిచేసే వ్యక్తులు గణనీయమైన స్థాయిలో బాధ అనుభవిస్తున్నారు. వారానికి ఎక్కువ పనిచేయడం ఆరోగ్యానికి హానికరమని, ప్రపంచ ఆరోగ్యసంస్థ అంతర్జాతీయ కార్మికసంస్థ అధ్యయనాల నివేదికలు కూడా ఈ అంశాన్ని స్పష్టంచేసాయని ఆర్థికసర్వేలోప్రస్తావించారు. అనధికారికంగా ఎక్కువ పనిగంటలతో ఉత్పాదకత పెరిగినా వారానికి 55-60 గంటలమధ్య పనిచేయడం ఆరోగ్యాన్ని దెబ్బతీయడమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థలు సంయుక్త నివేదికల్లో ఉటంకించినట్లు ఆర్థికసర్వే ప్రస్తావించింది. ఒకేదగ్గర ఎక్కువ పనిగంటలు చేయడంవలన మానసిక ఆరోగ్యాన్ని క్షీణింపచేస్తుందని సపెయినలాబ్స్ సెంటర్ హ్యూమన్ బ్రెయిన్ అండ్ మైండ్ స్టడీ రిపోర్టును ఎకనమిక్ సర్వే హైలైట్‌చేస్తూ ప్రస్తావించింది. పనిగంటలపై పరిమితులు విధించి ఆర్థికవృద్ధికి అవాంతరం కలిగించవచ్చని సర్వే అంచనా వేసింది. కార్మికుల సంపాదన సామర్థ్యాన్ని దెబ్బతీసే అవకాశం లేకపోలేదని తెలిపింది. సౌకర్యవంతమైన పనిగంటల విధానం భారత దేశాన్ని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంచుతుందని ఈ చర్యలతో చిన్న మధ్య తరహా పరిశ్రమల వృద్ధికి తోడ్పడుతుందని ఆర్థికసర్వే సూచించింది.

# పార్లమెంటు ఉభయసభలు నేటికి వాయిదా



**న్యూఢిల్లీ, జనవరి 31:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం రోజున రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ఉభయసభలు శనివారానికి వాయిదాపడ్డాయి. పార్లమెంటులో రాష్ట్రపతి ఉభయ సభలనుద్దేశించి తొలిరోజు ప్రసంగించారు. అనంతరం కేంద్ర బడ్జెట్‌కు ముందు ప్రతి ఏటా ప్రవేశపెట్టే ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత సభను శనివారానికి వాయిదా వేస్తున్నటు స్పీకర్‌ఓంబిర్లా ప్రకటించారు. ఆ తర్వాత ఆర్థిక మంత్రి ఆర్థికసర్వేను రాజ్యసభముందుకు తీసుకెళ్లారు. రాజ్యసభలో ప్రవేశపెట్టిన తర్వాత ఛైర్మన్ ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కర్ సభను శనివారానికి వాయిదా వేసారు. దీనితో పార్లమెంటు ఉభయసభలు శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతాయి. అదేరోజు ఆర్థికమంత్రి 2025-26 సంవత్సర బడ్జెట్‌ను లోకసభలో ప్రవేశపెడతారు. బడ్జెట్ సమావేశాలు శుక్రవారంనుంచి ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 4వరకూ రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరుగతాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13వ తేదీతోముగుస్తాయి. తర్వాత మార్చి 10వ తేదీ ప్రారంభం అయి ఏప్రిల్ 4 వరకూ కొనసాగుతాయి. ఈ సమావేశాల్లోనే 16 బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. వక్ఫ్‌సవరణ బిల్లు, బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు,రైల్వే సవరణబిల్లు, విపత్తునిర్వహణ బిల్లులతోపాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెడుతోంది.

## అమెరికాలో వీసా గడువు తీరినా తిరిగి వెళ్లని
# భారతీయులు 7,000 మంది

### వెల్లడించిన సెంటర్ ఫర్ ఇమ్మిగ్రేషన్ స్టడీస్!





**వాషింగ్టన్, జనవరి 31:** భారత్ నుంచి అమెరికాకు విద్యార్థులుగా, ఎక్స్ఛేంజి విజిటర్స్‌గా వచ్చి 2023లో వీసా గడువు తీరినా వెనక్కి తిరిగి వెళ్లని భారతీయులు 7,000మంది ఉన్నారని సెంటర్ ఫర్ ఇమ్మిగ్రేషన్ స్టడీస్ వెల్లడించింది. వీరితో పాటు దాదాపు 32 దేశాల విద్యార్థులు, ఎక్ఛేంజి విజిటర్స్‌లో 20 శాతానికిపైగా గడువు తీరినా అమెరికాను వదిలిపెట్టలేదంలేదని పేర్కొంది. ఎఫ్,ఎం కేటగిరీల్లో ఈ సమస్య అధికంగా ఉందని వివరించింది. ఈ నేపథ్యంలో వలస చట్టాల్లో, హెచ్1బి వీసా విధానాల్లో సంస్కరణలు అవసరమని అమెరికా చట్టసభ కమిటీ సభ్యులకు సూచించింది. హెచ్1బి వీసాలు 75లోపే ఉండాలని సిఫార్సుచేసింది. అమెరికాలో ఇమిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పునరుద్ధరణ పై సిఐఎస్ ప్రతినిధి జెస్సికా ఎం వాన్ సభా కమిటీకి వివరాలను వెల్లడించారు. అమెరికాలోని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో చదువుకోవడానికి, భాషా శిక్షణకు ఎఫ్1 వీసాలిస్తారు. వృత్తి విద్యలో శిక్షణకు, విద్యేతర శిక్షణకు, విద్యేతర కార్యక్రమాల్లో పాల్గొనేందుకు, భాషేతర అంశాల్లో శిక్షణ పొందేందుకు ఎం1 వీసాలను అందచేస్తారు. భారత్, చైనా, బ్రెజిల్, కొలంబియాల నుంచి వచ్చిన వారిలో ఒక్కోదేశం నుంచి 2,000 మందికిపైగా 2023లో వీసా గడువు తీరినా అమెరికాలోనే ఉంటున్నారు. ఇందులో భారత్ నుంచి వచ్చిన వారే అత్యధికంగా 7,000 మంది ఉన్నారు. చదువు అయిపోగానే విద్యార్థి స్వదేశానికి తిరిగివెళ్లేలా అంగీకరించే విధానం ఉండాలి అని జెస్సికా సూచించారు.

# భక్తులరద్దీతో కొన్ని ఘాట్లలో గంగాహారతి నిలిపివేత



**మహాకుంభ్‌నగర్, జనవరి 31:** ప్రయాగరాజ్‌లో అత్యంత వైభవంగా జరుగుతున్న మహాకుంభమేళాకు భక్తులు భారీసంఖ్యలో వెల్లువలా వస్తున్నారు. రద్దీదృష్ట్యా కొన్నిరోజులపాటు ఘాట్‌లవద్ద గంగా హారతిని నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జనం రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 5వరకూ వారణాసిలోని దశాశ్వమేధ్, శీత్లా, అస్సీ తదితర ఘాట్‌లలో నిర్వహించే గంగా హారతిని నిలిపివేస్తున్నట్లు, స్థానిక ప్రజలు అవసరం అయితే తప్ప ఇళ్లనుంచి బయటికి రావద్దని పోలీస్ కమిషనర్ మోహిత్ అగర్వాల్ విజ్ఞప్తిచేసారు. ఘాట్‌లవద్ద ప్రమాదాలు జరగకుండా నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రయాగరాజ్‌కు వచ్చిన భక్తులు వారణాసికి పెద్దసంఖ్యలో వస్తుండటంతో కొందరుప్రయాణీకులు వారణాసి, బనారస్ రైల్వేస్టేషన్లలో చిక్కుకుపోయినట్లు అధికారులు వెల్లడించారు. దీనితో ఆయా ప్రాంతాల్లో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా భద్రతా బలగాలు నిరంతరం గస్తీ తిరుగు తున్నాయని తెలిపారుమౌని అమావాస్యనుంచి కాశీలో భక్తులరద్దీపెరిగిందని, వారి సంఖ్య తగ్గేవరకూ ఇతరులు ఎవరూ వారణాసికి రావద్దని విజ్ఞప్తిచేసారు. మహాకుంభమేళాలో మౌని అమావాస్యసందర్భంగా జరిగిన తొక్కిస లాటలో 30మంది చనిపోయిన నేపథ్యంలో యుపి ప్రభుత్వం రద్దీనియంత్రణకు కీలకనిర్ణ యాలు చేపట్టింది. కుంభమేళా ప్రాంతాలకు వాహనాల రాకపోకలు నిషేధించారు. వివిఐపి, స్పెషల్‌పాస్‌లు రద్దుచేసారు. ప్రయాగ రాజ్‌కు పొరుగున ఉన్న జిల్లాలనుంచి వచ్చే వాహ నాలను సరిహద్దులవద్దనే నిలిపివేయాలని చెప్పారు. భక్తుల సౌకర్యం కోసం వన్వే ట్రాఫిక్ వ్యవస్థను అమలుకు తెచ్చారు. ఇప్పటివరకూ 29.64 కోట్ల మందిభక్తులు కుంభమేళాలో పవిత్ర స్నానాలు చేసినట్లు యుపి ప్రభుత్వం ప్రకటించింది.

# జయలలిత ఆస్తులు ప్రభుత్వానికి అప్పగింత..

**చెన్నై, జనవరి 31:** దివంగత ముఖ్యమంత్రి జె. జయలలిత ఆస్తిని తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని ప్రత్యేక న్యాయస్థానం చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో వాటిని అప్పగించాలని ప్రత్యేక న్యాయస్థానంలో హెచ్.ఎ.మోహన్ అధికారులను ఆదేశించారు. జయలలితకు చెందిన 1,562ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలు, 27కిలోల బంగారు, వజ్రా భరణాలు, పదివేలకు పైగా చీరలు, 750కి పైగా జతల చెప్పులు, గడియారాలు, ఇతర వస్తు వులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించనుంది. ఈ ఆస్తులు, వస్తువులు తమకు చెందాలంటూ జయలలిత వారసులుగా చెబుతున్న జె.దీపక్, జె.దీప వేసుకున్న అర్జీని ఇటీవలే కర్ణాటక హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే.

# భూములు సర్కారువి... సొమ్ములు సిండికేట్‌వి

చీపురుపల్లి, జనవరి 31 ప్రభాతవార్త



మద్యం మాఫియా... ఇసుక మాఫియా పేరు వినే ఉంటాం. కానీ కొత్తగా చీపురుపల్లి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో మట్టి మాఫియా వ్యాపారం అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్నాయి. ప్రభుత్వానికి తోటపల్లికి చెందిన ప్రభుత్వ కాలువ భూములలో గల మట్టిని యథేచ్ఛగా తవ్వుకుంటూ మట్టి సిండికేట్ వ్యాపారులు సాగిస్తున్న అక్రమాల పట్ల పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. తోటపల్లి కాలువ భూములు అనగానే చిన్న పిల్లలకు సైతం అవి ప్రభుత్వ భూములను తెలిసినప్పటికీ వాటిని అక్రమించుకుని యథేచ్ఛగా కాలువల మట్టిని దోపిడీ చేస్తున్న అక్రమార్కులకు గాని, కాలువ పక్కన గల భూములలో అక్రమించుకుని నిర్మాణాలు జరుపుకున్న అక్రమణదారులకు గాని, వాటిని పరిశీలించి నియంత్రించాల్సిన అధికారులుగాని, కనీసం చీమకుట్టినట్టు కూడా లేకపోవడంతో అవినీతి పాలనకు నిదర్శనంగా ఉంటూ చీపురుపల్లి ప్రాంతంలో పలువురు అధికారులు వనికిరును దయ్యబడుతున్నారు. రైతుల పంట పొలాలకు సాగునీరు అందివ్వాలని లక్ష్యంతో తోటపల్లి కాలువ నిర్మాణం కోసం ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి కాలువ నిర్మాణం చేపట్టారు. గడచిన ముగ్గురు ముఖ్యమంత్రుల కాలం నుంచి కాలువ పనులు సాగడితకు గురవుతూ ఉండటంతో కాలువల పుర్తిస్థాయిలో రైతులకు ఉపయోగపడకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా తల్లి వదిలేసిన కాలువల పక్కన ఏర్పాటు చేసిన కాలువ గట్ల మట్టిని అక్రమార్కులు తరలిస్తూ అడ్డగోలుగా వ్యాపారం సాగిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. పరిపాలనలో ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వం ఆశీస్సులు దక్కించుకున్న వారే కాలువ మట్టిని తవ్వి సిండికేట్‌గా ఏర్పడి అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడలేకపోవడం విశేషమంటున్నారు. చీపురుపల్లి మండల ప్రధాన కేంద్రం నుంచి పలు గ్రామాల మీదుగా తోటపల్లి కాలువలు నిర్మాణం జరిగి నిర్లక్ష్యంగా పడి ఉన్నాయి. గ్రామాల వారిగా కాలువలు పక్క ఉన్న మట్టి తవ్వి వ్యాపారం చేసుకోవడానికి కొంతమంది అధికార పార్టీ అన్న దమ్ములతో ప్రైవేటు సిండికేట్‌గా ఏర్పడి కాలువ మట్టిగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కాలువ ప్రాంతం నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై, తోటపల్లి భూములను ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన వారిపైన, సంబంధిత అధికారులు నిశితంగా పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

# వీడీకే ద్వారా చింతపండు జీడిపిక్కలు కొనుగోలు చేయాలి

పాచిపెంట, జనవరి 31 ప్రభాతవార్త :



మండలంలోని గల ఏడు వీడీవీకే కేంద్రాల ద్వారా చింతపండు, జీడి పిక్కలు కొనుగోలు చేయాలని జిల్లా వెలుగు డిఆర్‌డిఏ ఇన్‌చార్జి పి.డి వై.సత్యం నాయుడు అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు కార్యాలయంలో శుక్రవారం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివోల రుణాలు శాతశాతం తక్షణమే వసూలు చేయాలని అదేవిధంగా కొత్త రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. ఈయన వెంట డిపిఎం అప్పారావు, ఏపిఎం శివునినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తూ చెరువులో జారిపడి రైతు మృతి

గరివిడి, జనవరి 31 ప్రభాతవార్త



మండలంలోని వెదుళ్ళవలస గ్రామ లొట్టబంద చెరువులో ప్రమాదవశాత్తూ కాలు జారిపడిన సందర్భంలో ముల్లు సూర్యనారాయణ అనే పాడి రైతు మృత్యువాత పడ్డారు. శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో తమ కళ్లం గల ఆవులకు పాలు తీసేందుకు వెళ్ళిన సూర్యనారాయణ కళ్లం పక్కన ఉన్న చెరువులో చేతులు కడుక్కునే సమయంలో కాలు జారి చెరువులో పడి మృతి చెందాడు. సూర్యనారాయణ భార్య ముల్లు ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గరివిడి ఎస్.ఐ లోకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీసూర్యవైభవ వార్షికోత్సవ కరపత్ర ఆవిష్కరణ

పార్వతీపురం, జనవరి 31 ప్రభాతవార్త



రథసప్తమి సందర్భంగా శ్రీ సూర్యపేటలో హోమాలు అభిషేకాలు నిర్వహిస్తున్నామని భక్తులందరూ హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారని ఆశిస్తున్నామని ప్రదాన అర్చకులు అశేష శేముషినిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి అన్నారు. శ్రీ సూర్య పీఠంలో సౌరయాగశాలలో జ్యోతి ప్రజ్వలనం, అదిత్య పంచాయతన క్షీరాభిషేకం, శ్రీ ఉషా పద్మిని సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి ఉత్సవ మూర్తులకు వేదపూర్వక పుష్పాంజలి జరిపిన అనంతరం మాఘహేలా శ్రీ సూర్య వైభవాలు కరపత్రాన్ని పెద్దలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రధయాత్ర సందర్భంగా తమాలయంలో ఫిబ్రవరి 3న సహస్ర కలశాభిషేకం, ద్వాదశాదిత్య, విశ్వశాంతి హోమాలు, ఫిబ్రవరి 4న జయవారం రథసప్తమి సందర్భంగా శ్రీ సూర్య భగవానుని కల్యాణోత్సవం సహస్ర దీపాలంకార, ఊంజల్, పూలంగి సేవలు, శ్రీ సత్యసాయి సేవా సమితి వికాస తరంగిణి సభ్యులచే సామూహిక స్తోత్ర పారాయణలు, 52 ఆదివారాల సంవత్సర సౌర దీక్షాంత పూర్ణాహుతి నిర్వహించడం జరుగుతుందన్నారు. పి.వెంకటనాయుడు, డి.వెంకటనాయుడు, బి.జయబాబు, కె.మల్లిబాబు, వేదాంత కళాశాల డైరెక్టర్ పెంట అప్పారావు, ప్రిన్సిపాల్ ఎస్.ఎల్.నాయుడు పాల్గొన్నారు.

# మామిడి, జీడి రైతులకు శిక్షణ

మెరకముడిదాం, జనవరి 31 ప్రభాతవార్త :



మండలంలో ఉన్న గరుగుబిల్లి, శాతంవలస జీడిమామిడి, మామిడిరైతులకు సస్యరక్షణలో పాటించాల్సిన మెళకువలపై ఒక్కరోజు పాటు శిక్షణ కార్యక్రమం చీపురుపల్లి ఉద్యానశాఖాధికారి సి.హెచ్.చంద్రశేఖరావు ఆధ్వర్యంలో జరిగింది. మామిడిపూత దశ అత్యంత కీలకమని, ప్రస్తుతం మంచు కూడా దట్టంగా ఉండటంతో మందులు పిచికారి చేయాల్సిందిగా సూచించారు. ఒక కేజిన్నర థయో మిథాక్సమ్, ఇమామేక్టిన్ బెంజోమేట్ ఒకలీటరు, ఆరు కేజీల ట్రాక్టర్ ట్యాంకులో నీటిని కలిపి పిచికారి చేస్తే పూత దశలో పింజ నిలదొక్కుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి జమదగ్ని, గరుగుబిల్లి,శాతంవలస రైతు సంఘాలు, జీడి మామిడి రైతులు పాల్గొన్నారు.

# దుంపలు తిన్న ముగ్గురు యువకులకు అస్వస్థత

కురుపాం, జనవరి 31 ప్రభాతవార్త



ఉపాధిహామీ పనికి వెళ్ళిన ముగ్గురు యువకుల పులి దుంపలు తినడంతో అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం కురుపాం మండలం రస్తా కుంటుబాయ్ గ్రామానికి చెందిన ఆరిక చరన్, ఆరిక మాధవరావు, ఆరిక ప్రవీణ్‌లు ఉపాధిహామీ పథకానికి పనులకు వెళ్ళారు. అక్కడ దొరికే పులి దుంపలు కాల్చుకుని తిన్నారు. వెంటనే వారికి వాంతులు అవ్వటంతో స్పృహ కోల్పోయారు. దీంతో వెంటనే అక్కడ ఉన్నవారు స్థానికులు కురుపాం ఆసుపత్రికి తరలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో వీరికి ప్రథమ చికిత్సను అందజేశారు. దీంతో వారు పెద్ద ప్రమాదం నుంచి కోలుకున్నారు.

# ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి

తెర్లాం, జనవరి 31 ప్రభాతవార్త



ఎన్నికల నియమావళి గ్రామాల్లో పక్కగా అమలు చేయాలని ఎంపిడిఒ రాంబాబు, తహశీల్దార్ హేమంత్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం సెక్రటరీ, విఆర్‌ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎంపిడిఒలు మాట్లాడుతూ సెక్రటరీలు విఆర్‌ఒలు మీమీ గ్రామాల్లో ఎన్నికల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో రాజకీయ వ్యక్తులు బ్యానర్లుగాని, పెద్ద పెద్ద కటౌట్లు గాని, ఎక్కడ ఉన్నా తొలగించి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఎమ్మెల్సీ పోటీ చేసిన అభ్యర్థుల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో గాని, పాఠశాలల్లోగాని, ప్రభుత్వానికి సంబందించిన ఏ భవనాల్లో గాని రాజకీయ ప్రచారాలు గాని, మీటింగ్‌లు గాని నిర్వహించకూడదని అన్నారు. ఒకవేళ తెలియక నిర్వహించిన గ్రామ కార్యదర్శులు, విఆర్‌ఒలు వెళ్ళి వెంటనే ఈ కార్యక్రమాలు చేయకూడదని వివరించారు. అలా చెప్పినప్పటికీ చేస్తే ఎన్నిక నిబందనల ప్రకారం కేసులు నమోదవుతాయని రాజకీయ నాయకులకు మీరు వివరించాలన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగస్తులు ఎన్నికల ప్రచారంలో పాల్గొకూడదన్నారు. అయినంతవరకు మన మండంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించకుండా గ్రామాల్లో రాజకీయ ప్రలోభాల్లో తలదూర్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ హేమంత్‌కుమార్ తెలిపారు.

# కార్యకర్తల సమస్యలపై సిఎంకు నివేదించిన మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల,జనవరి 31 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు గురువారం రాత్రి సచివాలయం లోని సిఎం చాంబర్‌లో మర్యాదపూర్వకం గా కలిశారు. నెల్లిమర్ల నియోజక వర్గ టిడిపి కార్యకర్తల సమస్యలపై ప్రధానంగా సుదీర్ఘంగా చర్చించారు. నియోజక వర్గ కార్యకర్తలు గత వైపిసి ప్రభుత్వం ఎన్నో ఆటుపోట్లను, ఇబ్బందులను ఎదుర్కొన్నారని చంద్రబాబుకు బంగార్రాజు వివరించారు. కార్యకర్తలకు టిడిపి పార్టీ, ప్రభుత్వం భరోసాగా నిలవాలని ఆయనకు సూచించారు. దీనికి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించినట్లు బంగార్రాజు విలేకర్లకు వివరించారు.

# ఉపాధి కూలీ రూ.300 తగ్గకుండా పనులు జరిపించాలి

దత్తిరాజేరు, జనవరి 31 ప్రభాతవార్త :



దత్తిరాజేరు ఉపాధిహామీ వేతనదారులకు రూ.300 కూలి తగ్గకుండా పనులు జరిపించాలని ఉపాధి ఏపిడి రమామణి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆరు మండలాల క్లస్టర్ ఏపీవోలు ఈటిఎస్‌లు టెక్నికల్ అసిస్టెంట్లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు జాబ్‌కార్డు ఉన్న వేతనదారులందరికీ పనులు కల్పించి పని ప్రదేశాలలో కొలతలు కొలిచేసరికి ప్రతి ఒక్క వేతన దారుణికి 300 రూపాయలు కూలి తగ్గకుండా పనులు జరిపించే బాద్యత్ ఫీల్డ్ అసిస్టెంట్లు తీసుకోవాలన్నారు. జాబ్‌కార్డు లేని వారికి జాబ్ కార్డు వెంటనే మంజూరు చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలు ఏపివోలు ఈటిఎస్‌టిఎలు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

లక్కవరపుకోట, జనవరి 31 ప్రభాతవార్త



త్వరలో జరగనున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికకు సంబందించి ఎల .కోట మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. శుక్రవారం రూమ్ నెంబర్ 73ని ఎల్.కోట ఇన్‌చార్జి ఎస్.ఐ శ్రీనివాసరావు, డి.టి రమేష్ ఇతర అధికారులు పరిశీలించారు. ఎన్నిక సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు టాయిలెట్స్ అందుబాటులో ఉన్నది లేనిది పరిశీలించారు. ఎన్నిక సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని డిటి రమేష్ తెలిపారు.

# ఖాతాదారుల అభివృద్దే ధ్యేయంగా బ్యాంకు సేవలు



భోగాపురం, జనవరి 31 ప్రభాతవార్త

ఖాతాదారుల అభివృద్ధి ధ్యేయంగా బ్యాంకు ఆఫ్ ఇండియా పని చేస్తుందని బ్యాంకు ఆఫ్ ఇండియా ఫీల్డ్ జనరల్ మేనేజర్ మనోజ్ కె.శ్రీవాస్తవ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బ్యాంకు ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్‌ను ఆయన ప్రారంభించారు. ఖాతాదారులకు అనుగుణంగా అన్ని సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఖాతాదారులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ కె.శ్రీనివాస్, స్థానిక బ్రాంచి మేనేజర్ బి.జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు పోషకాహార కిట్లు పంపిణీ

పాచిపెంట, జనవరి 31 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో కొతమంది గర్భిణీలు రక్తహీనత కలిగిన వారిని గుర్తించి ఆయా కేంద్రాలకు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలో 101 అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహార కిట్లను స్థానిక ఎంపిడివో జనార్థన్ పట్నాయక్ చేతుల మీదుగా అంగన్వాడీ కార్యకర్తలకు శుక్రవారం పంపిణీ చేశారు. జిల్లాలో గర్భిణీల్లో రక్తహీనత నివారణలో భాగంగా అమ్మకు అమృత ఆహారం అనే పేరుతో పోషకాహార కిట్లను జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా 101 కిట్లు పాచిపెంట మండలానికి పంపినట్లు స్థానిక ఐసిడిఎస్ పిఒ అనంతలక్ష్మి తెలిపారు. ఈ మేరకు పాచిపెంట మండలంలో ఉన్న రక్తహీనత తక్కువ ఉన్న గర్భిణీలు 101 గుర్తించి ఆయా అంగన్వాడీ కార్యకర్తలకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ వాటి అవశ్యకత విరిస్తూ జిల్లా కలెక్టర్ అందజేసిన పోషక పదార్థాలు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పివో అనంతలక్ష్మి, స్థానిక పిహెచ్‌సిసి వి.పద్మావతి, సూపర్‌వైజర్లు ఇందిరా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక సంఖ్యలో వేతన దారులకు పనులు కల్పించాలి



గరుగుబిల్లి, జనవరి 31 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా అధిక సంఖ్యలో వేతనదారులకు పనులు కల్పించకపోవడం పట్ల జిల్లా అధికారులు మండల ఉపాధిహామీ పథకం అధికారులపై ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే వేరే మండలాలకు బదిలీలు తప్పవని పరోక్షంగా జిల్లా అధికారులు హెచ్చరికలు జారీ చేసినట్లు తెఇసింది. మండలంలో దాదాపు 8 వేల మంది వేతనదారులు పనుల్లో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుతం రోజుకి రెండు వేలు మంది వరకు మాత్రమే వేతనదారులు పనుల్లో పాల్గొనడంతో మండల ఉపాధహామీ పథకం సిబ్బంది జిల్లా అధికారులు ఆగ్రహానికి గురవుతున్నారు. వేతనదారులు పూర్తిస్థాయిలో పనుల్లో పాల్గొనేలా సంబందిత అధికారులు తగు చర్యలు చేపట్టకుండా ఏదో విధులకు హాజరయ్యామా లేదా అని మమ అనిపిస్తున్నారు తప్ప ఇటు పోగ్రాం అధికారి అయిన ఎంపిడివో అటు మండ ఉపాధిహామీ పథకం ఏపివో నిర్లక్ష్య ధోరణితో ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పర్యవేక్షణ లోపంతో ఉపాధి హామీ పథకం సిబ్బంది సమయపాలన పాటించడం లేదనన విమర్శలు ఉన్నాయి. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ఉన్న ఉపాధి హామీ పథకం కార్యాలయంలో పని చేస్తున్న సాంకేతి సహాయకులు తదితర సిబ్బందికి మూమెంట్ రిజిస్టర్ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ అవేమీ అమలు అయిన దాఖలాలు లేవు. అయితే ప్రస్తుతం ఉపాధి హామీ పథకం పనులు చేపట్టేందుకు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అధిక సంఖ్యలో వేతనదారులు పనుల్లో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని లక్ష్యాలను నిర్దేశించినప్పటికీ ఇక్కడ పని చేస్తున్న ఉపాధిహామీ పథకం సిబ్బందికి అవేమీ పట్టడం లేదని ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు అంటున్నారు.

# పది న్యూట్రేషన్ కిట్లు పంపిణీ

బలిజిపేట, జనవరి 31 ప్రభాతవార్త

మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సుమారు పది న్యూట్రేషన్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని అంగన్వాడీ పివో సురేఖ తెలిపారు. అదేవిధంగా అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి కార్యాలయానికి అంగన్వాడీ సెంటర్లు తదితర గ్రామాల్లో అందించడం జరిగిందన్నారు. కాబట్టి అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, జనవరి 31 ప్రభాతవార్త



వైకాపా నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తగదని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిపక్ష వైకాపా నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని వమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సూపర్‌సిక్స్ హామీలు అమలు చేసేందుకు సమయం పడుతుందన్నారు. అంతవరకు ప్రతిపక్ష వైకాపా నాయకులు ఆగలేకపోతున్నారని తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఏడు నెలల కాలంలో ఏ ఒక్క హామీని అమలు చేయలేక పోయిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం రెండు వేలు పింఛన్‌ను మూడు వేలు రూపాయలు చేసేందుకు ఐదు సంవత్సరాలు కాలం పట్టిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు వేల పింఛన్ నాలుగు వేలు రూపాయలు చేసిందన్నారు. అలాగే మూడు వేల రూపాయలు వికలాంగ పించన్‌ను ఆరు వేల రూపాయలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ప్రతి నెల 70 వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని వివరించారు. చిత్తశుద్దితో పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీదర్, గంట్యాడ శ్రీదేవి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పి.వి.వి గోపాలరాజు, వైకుంతం ప్రదీప్‌కుమార్, మండల పార్టీ అద్యక్షుడు చప్ప చంద్రశేఖర్, కొండపల్లి బాస్కరనాయుడు, కోరాడ కృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆతవ రోడ్డు కోసం మోకాళ్ళపై నిరసన

వేపాడ, జనవరి 31 ప్రభాతవార్త



వేపాడ మండలంలో అద్వాన్నంగా ఉన్న ఆతవ రహదారిని తక్షణమే అభివృద్ధి చేయాలని సిపిఎం నాయకుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులు మెకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. రాళ్లు తేలిపోయి అద్వాన్నంగా ఉన్న ఈ రహదారిని అభివృద్ధి చేయాలని గత ఐదు రోజులుగా నిరసన తెలియజేస్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదని ఇకపై ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఉద్యమకారులు ప్రకటించారు. చాలా కాలం ఎమ్మెల్యేగా ఉన్న కోళ్ల కుటుంబీకులు ఈ సమస్యను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 15వ తేదీలోగా రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి చెప్పినప్పటికీ ఆమె మాటలను విశ్వసించడం లేదని వారు తెలిపారు. కల్వర్టు పనులు ప్రారంభించినా రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించకపోతే ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని ఆందోళనకారులు హెచ్చరించారు.

# ఘనంగా గ్రామ దేవత పైడి మారమ్మ ఆలయ నిర్మాణ పూజ



కురుపాం, జనవరి 31 ప్రభాతవార్త

ఘనంగా కురుపాం గ్రామ దేవత శ్రీ పైడిమారమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణ భూమి పూజ శుక్రవారం జరిగింది. సుమారు నలభై లక్షల రూపాయల ప్రతిపాదనలతో నిర్మాణం చేపడుతున్న ఆలయం నిర్మాణానికి శుక్రవారం ఉదయం పది గంటలకు వేద పండితులు మంగళవాయిద్యాలు నడుమ కురుపాం గ్రామ పెద్దలు ప్రజలు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నిర్మాణ సభ్యులు మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని కురుపాంకి చెందిన ప్రతీ ఒక్కఊ బాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనువంశిక దర్మకర్త బూరుబు నారాయణ రావు, ఆలయ కమిటీ సభ్యుడు శ్రీనివాస్, రంజిత్‌కుమార్, రామకృష్ణ, పోలినాయుడు, బుజ్జి, కార్తీక్, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.


**పబ్లిక్ నోటీసు**

ఈ క్రింది తెలిపిన షెడ్యూలు ఆస్తి నా క్లయింటు అయిన విజయనగరం వాస్తవ్యులు కర్రి తాతారెడ్డి గారి కుమారుడు 27-08-2022న సొంట్యాన శివబాబుగారి భార్య సొంట్యాన స్వప్న ద్వారా అలుగోలు స్వప్న అను ఆసామి నుంచి సదరు తేదీన నా క్లయింటుకు శుద్ధ రిజిస్టర్ క్రయచీటి ద్వారా దఖలుపడినది. ఈఆస్తికి నాక్లయింటు పేరున ఆస్తిపన్ను చెల్లించుటకుగాను విజయనగరం మున్సిపాలిటీవారికి దరఖాస్తు చేసియున్నాము. ఈ విషయమై ఎవరికైనా ఎట్టిఅభ్యంతరములు ఉన్న ఈ దినము నుండి పదిదినములలోపు వారి యొక్క అభ్యంతరములను నేరుగా విజయనగరం మున్సిపాలిటీవారికి గాని, వారితరపు న్యాయవాదికిగాని తెలియజేయగలరు.

షెడ్యులు : విజయనగరం మున్సిపాలిటీ, కస్బా, పశ్చిమవార్డు నెం.17, డోర్ నెం. 17-12-28/25, జొన్నగుడ్డివీధిలో రింగు రోడ్డుకు తూర్పుశ్రేణిలో యున్నటువంటి టి.ఎస్.నెం.640లో భాగమైనటువంటి అసెస్‌మెంట్ నెం.1093063363 గల ఆర్.సి. స్లాబ్ ఇల్లు.

డి.శ్రీరాములు M.A., B.L
అడ్వకేట్, జమ్ము గ్రామం, విజయనగరం జిల్లా
సెల్: 9440364230



**APGVB** we are with you!

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం-535003

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (నెం.54, 2002) క్రింద బ్యాంకుకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

**SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి /ఆస్తులను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన కేసులలో తనఖా పెట్టిన ఆస్తి / ఆస్తుల ఇ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అది అను పద్ధతి" పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. వెబ్‌పోర్టల్ **(https://www.bankeauctions.com)** వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారము ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకము నిర్వహించబడును

**ధర్మపురి రోడ్డు బ్రాంచ్, విజయనగరం ఫోన్ నెం.83310 11393**

ఋణగ్రహీతల పేర్లు : శ్రీమతి లెంక హారిక, భర్త. వెంకట నవీన్ కృష్ణ, 2) శ్రీ పలివాడ వెంకట నవీన్ కృష్ణ, తండ్రి. జగన్నాధరావు

హెచ్.ఎల్. ఖాతా నెం.**73155156288** డిమాండ్ నోటీసు తేది : **16.06.2022**

స్వాధీనత ప్రకటన తేది : **10.11.2022** స్వాధీనత నోటీసు పేపర్ ప్రచురణ తేది : **17.11.2022**

బకాయి మొత్తం : తేది.**16.06.2022** నాటికి రూ.**9,18,070/-** (అక్షరాల తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల డెబ్బై రూపాయలు మాత్రమే) + తేది.**17.06.2022** నుండి తదుపరి వడ్డీ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం మరియు ఇతర అయిన ఖర్చులు మొ॥వి.

స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా, భోగాపురం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క పరిధిలో, పెదతాడివాడ రెవెన్యూ మరియు గ్రామం వద్ద గల సర్వే నెం.138/10 నందు విస్తీర్ణం 681 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న 28.37 చ॥గ॥లులోని భూమి ప్లాట్ నెం.153 మరియు 154 తో కలదు. 681 చ॥గ॥లులోని మొత్తం స్థలం హద్దులు : **తూర్పు** : పెదతాడివాడ గ్రామం రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.143 మరియు ప్లాట్ నెం.144 ఖాళీ స్థలం, **ఉత్తరం** : ప్లాట్ నెం.152 ఖాళీ స్థలం, **దక్షిణం** : ప్లాట్ నెం.155 యొక్క ఖాళీ స్థలం. షెడ్యూల్-బి : పైన చెప్పబడిన "ఎ" షెడ్యూల్ నందు మొత్తం స్థలంలోని ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లుతో కామన్ ఏరియాతో కలిపి "బి" షెడ్యూల్ ఆస్తిలోని **"ధ్యాంక్యూ టవర్స్-III"** అను పేరుతో ఆర్‌సిసి స్లాబ్ భవనం రెండవ అంతస్తులోని నిర్మించిన ఆర్‌సిసి నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.306 తో కలదు. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.306 యొక్క హద్దులు : **తూర్పు** : కామన్ కారిడార్, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఫ్లాట్ నెం.307.

**రిజర్వు ధర : రూ.12,90,000/- ధరావత్తు : రూ.1,29,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-**

**ఇ-వేలం తేది & సమయం : 06.03.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు**

ధరావత్తు NEFT/ RTGS ద్వారా ఖాతా నెం ; **95243022782, IFSC Code: APGV0002278** నకు చెల్లించవలెను. చెక్కులు / డిమాండ్ డ్రాఫ్ట్‌లు స్వీకరించబడవని దయచేసి గమనించవలెను.

**బయానా, డాక్యుమెంట్లు దాఖలు చేయుటకు చివరి తేది మరియు సమయము : తేది.05.03.2025 సాయంత్రం 4.00 గం॥ల వరకు**

నియమ నిబంధనలు

1) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మేరకు ఈ ఆస్తులకి ఎట్టి తాకట్టు ఋణ భారములు లేవు. అయిననూ వేలము వేయుచున్న ఆస్తి / ఆస్తుల టైటిల్ మరియు ఆస్తికి చెందిన క్లెయిములు / హక్కులు / బకాయిలకు సంబంధించి బిడ్లు దాఖలకు ముందుగా తమ సొంత ఆసక్తిపై వ్యక్తిగత విచారణలు చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటన ఏ విధముగానూ బ్యాంకు తరుపు ఎట్టి ప్రాతినిధ్యము లేక బాధ్యతనూ సూచింపనేరదు. బ్యాంకునకు తెలిసిన మరియు తెలియని అన్ని ప్రస్తుతము ఉన్న మరియు భవిష్యత్తులోని తాకట్టు ఋణభారములతో ఆస్తులు విక్రయించబడుచున్నది. ఏవిధమైన మూడవ పార్టీ క్లెయిములు / హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి / సెక్యూర్డ్ క్రెడిటారు ఏ విధముగానూ బాధ్యులు కాజాలరు.
2) **ఆస్తులు ఖచ్చితంగా "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అది అను పద్ధతి" అను ప్రాతిపదికన వేలం వేయబడును.**
3) బిడ్లు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తులు మరియు నిర్దేశములు గురించి తనఖీ చేసి మరియు తమను సంతృప్తి పరచుకొనుట బిడ్డర్ల బాధ్యత. బయానా, డాక్యుమెంట్లు దాఖలు చేయు చివరి తేదీ వరకు బ్యాంకు పనిదినములలో **ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు** సైట్ల వద్ద ఆస్తులను తనఖీ చేసుకొనుటకు ఆసక్తి గల బిడ్డర్లు అనుమతించబడుదురు.
4) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా వెబ్ పోర్టల్ : **https://www.bankeauctions.com** ద్వారా ఆసక్తి గల బిడ్డర్లు తమ బయానా వివరాలు దాఖలు చేయవలెను. (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌లు **https://www.bankeauctions.com** తో తమ పేరు నమోదు చేసుకొనుట ద్వారా ఉచితముగా పొందవచ్చును.
5) అధీకృత అధికారి గారు బిడ్ ధర అనుమతించిన వెంటనే, విజేత అయిన బిడ్డరు వేలం పూర్తి అయిన రోజున, ధరావత్తు సరిచూచుకొని అమ్మకం ధరకు 25% విలువ అగునట్లు సొమ్ము చెల్లించవలెను. మిగిలిన 75% సొమ్మును అధీకృత అధికారి గారు వ్రాతపూర్వకంగా అనుమతించిన తేదీ లోగా లేదా అమ్మకం తేదీ నుండి 15 రోజులలోగా పూర్తిగా చెల్లించవలెను.
6) లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ కల్పించుకొనుట, డేటా అప్‌లోడింగ్, బిడ్‌దాఖలు, ఇ-బిడ్డింగ్ విధానంపై శిక్షణలలో సహాయము పొందగోరు ఆసక్తి గల బిడ్డర్లు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సి-104, సెక్టార్-2, నోయిడా-201301 (యుపి), హెల్ప్‌లైన్ నెం. **91-120-4888888** లేదా పి.ధరణీకృష్ణ, మొబైల్ : **+91-9948182222**, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి : **support@bankeauctions.com, dharani.p@c1india.com** వారిని సంప్రదించగలరు మరియు ఏదేని ఆస్తికి చెందిన విచారణకు **అధీకృత అధికారి, శ్రీ పి. భరణి కుమార్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.94901 53756 మరియు ఇ-మెయిల్ : rmvisakhapatnam@apgvbank.in** పనిదినములలో కార్యాలయ పనివేళలో సంప్రదించండి.
7) తమ బిడ్డర్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** వారి వెబ్ పోర్టల్ **https://www.bankeauctions.com** పై లభించు ఇ-వేలము నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరబడియున్నారు.
8) **బ్యాంక్ వారు ఎలాంటి కారణం లేకుండానే ఇ-వేలం వాయిదా లేదా రద్దు చేసే హక్కు కలదు.**

ఆస్తులు తనిఖీ మరిన్ని వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : **94924 68186 & 70755 05505**

తేది : **31.01.2025**, ప్రదేశం : విజయనగరం — సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

# విజయవంతంగా పెర్క్యుటేనియస్ నెఫ్రోలిథోట్రిప్సీ శస్త్రచికిత్స



శ్రీకాకుళం, జనవరి 31 ప్రభాతవార్త

50 ఏళ్ల రోగి కేశవరావుకు పెర్క్యుటేనియస్ నెఫ్రోలిథోట్రిప్సీ (పిసిఎన్ఎల్) శస్త్రచికిత్స శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. అతని పిసీఎన్ఎల్ విధానంలో సవాళ్లు, మార్పులు, విజక కాకరాల గురించి వివరిస్తుంది. అతని గుండె పనితీరు అంచనా వేయడానికి ఎకోకార్డియోగ్రఫీ, ఈసీజీ మరియు ఒత్తిడి పరీక్ష నిర్వహించబడ్డాయి.ప్రీ ప్రొసీజన్ బ్రిడ్జింగ్ థెరపీతో ప్రతిస్కందకం నిర్వహించబడింది. హృదయ సంబంధ ఒత్తిడిని తగ్గించడానికి ప్రాంతీయ అనస్థీషియాకు ప్రాధాన్యత ఇవ్వబడింది. పెర్క్యుటేనియస్ ట్రాక్ట్ ఏర్పాటు చేయబడింది. అల్ట్రాసోనిక్ మరియు లేజర్ లిథోట్రిప్సీ కలయిక 3 సెం.మీ కాలిక్యులస్‌ను ఛేధించడానికి ఉపయోగపడింది. ఓవర్‌లోడ్‌ను నివారించడానికి ఖచ్చితమైన ద్రవ సమతుల్యత నిర్వహించబడింది. ఎటువంటి ముఖ్యమైన సమస్యలు గమనించబడలేదు. మూత్రపిండాల పనితీరు సంరక్షించబడింది. కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎస్.సందీప్‌వర్మ కోసురి, పెద్ద మూత్రపిండ రాయితో నిలుపుకున్న స్టెంట్ కోసం పిసిఎన్ఎల్‌ని పూర్తిగా శస్త్రచికిత్సకు ముందు ప్రణాళిక మరియు అప్రమత్తమైన పెరియోపరేటివ్ కేర్‌తో హైరిస్క్ కార్డియాక్ రోగులలో సురక్షితంగా నిర్వహించవచ్చని ఈ కేసు నిరూపిస్తుందని అన్నారు. రోగి మరియు బంధుమిత్రుల మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# పోలిపల్లి పైడితల్లి ఆలయ ఈఓ కార్యాలయ సిబ్బంది విధులకు డుమ్మా

రాజాం, జనవరి 31 ప్రభాతవార్త



రాజాం పట్టణంలో బొబ్బిలి రోడ్డు సమీపంలో ఉన్న పోలిపల్లి పైడితల్లి ఆలయ ఈఓ కార్యాలయ సిబ్బంది సరిగా విధులకు హాజరు కాకపోవడంతో కార్యాలయానికి తాళాలు తీయలేని పరిస్థితి ఏర్పడిది. ఈ కార్యాలయంలో రెగ్యులర్ ఈఓతో పాటు కంప్యూటర్ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్, మరో ఇద్దరు ఉద్యోగులు పని చేస్తున్నారు. ఈ దేవాలయానికి ప్రతి సంవత్సరం భక్తులు ఇచ్చిన కానుకల రూపంలో లక్షల్లో సమకూరుతాయి. ఈ విధంగా లక్షల్లో వచ్చిన ఆదాయం ఆలయ అభివృద్ధికి, అలాగే ఉద్యోగుల జీతభత్యాలకు వెచ్చిస్తారు. ఇలాంటి దేవాలయంలో సిబ్బంది సరిగా హాజరు కాకపోవడంతో కార్యాలయానికి వచ్చిన భక్తులు తమ మనోభావాలను చెప్పుకునే నాథుడు కరువయ్యారని వాపోతున్నారు. ఈ దేవాలయంలో పని చేస్తున్న సిబ్బందికి సమయపాలన కూడా పాటించడం లేదని స్థానికుల నుంచి ఎక్కువగా గుసగుసలు వినిపిస్తున్నాయి. కావున ఈ దేవాలయ కార్యాలయ సిబ్బందిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకునే బాధ్యత ఎంతైనా ఉంది.

# ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

సీతంపేట, జనవరి 31 ప్రభాతవార్త



సీతంపేట మండలంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ అదనపు డైరెక్టర్ వై.సింహాచలం స్పష్టం చేశారు. శుక్రవారం కొత్త పనుకవలస గ్రామంలో ఏర్పాటు చేసిన గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గర్భకోశ వ్యాధి చికిత్సలు శిశు నిర్ధారణ పరీక్షలు ఈ శిబిరాలు ద్వారా పశువులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. పశుపోషణ పచ్చి గడ్డి ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్.మన్మధరావు, డిప్యూటీ డైరెక్టర్ సత్యప్రకాష్, ఏడి బి.శ్రీనివాసరావు, దోనుభాయ్ పశుసంవర్ధక అధికారి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖలో బివిఎస్ ప్రసాద్ సేవలకు సన్మానం



శ్రీకాకుళం, జనవరి 31 ప్రభాతవార్త

పశుసంవర్ధక శాఖలో గజిటెడ్ ఆఫీస్ మేనేజర్‌గా సుధీర్ఘ కాలం సేవలందించిన బివిఎస్ ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా గురువారం ఘనసన్మాన సభ నిర్వహించారు. జాయింట్ డైరెక్టర్ కె.రాజగోపాల్ మాట్లాడుతూ ప్రసాద్ ఎంతో అంకితభావంతో పని చేసేవారని, దస్త్రాలు తయారు చేయడంలో ఆయనకు విశేష నైపుణ్యం ఉందని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సభలో డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్ టెక్కలి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామ్మోహన్, విపిసి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మనోజ్, రిటైర్డ్ జెడిఎం కిషోర్, మురళీధర్, జిల్లా పశుసంవర్ధకశాఖ అసోసియేషన్ సభ్యులు, ప్రసాద్ కుటుంబ సభ్యులు మరియు బంధువులు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయితో నలుగురు అరెస్ట్

కోటబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త



మండలం జర్జంగి సమీపంలో గల సాయిశాన్విక దాబాలో శుక్రవారం అక్రమంగా విక్రయిస్తున్న ఐదు కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకుని సంబంధిత నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఆయన శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ తమకు వచ్చి సమాచారం మేరకు దాబా వద్ద తనిఖీలు నిర్వహించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇక్కడకు కేరళ నుంచి ఒడిస్సా వెళ్లే ఒక ప్రైవేటు బస్సు ప్రతి మంగళవారం, శుక్రవారం ఈ దాబా వద్ద ఆగి భోజనాలు చేస్తుంటారని, అయితే దాబా యజమాని సారవకోట మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన కొల్లి బాలరాజుతో పాటు సమీపంలో ఉనన ఒక గ్రానైట్ పరిశ్రమలో పని చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన మోహన్‌లాల్ జంగిల్, ఒడిస్సాకు చెందిన బిరేస్వర్ బిస్వస్‌లు గంజాయికి అలవాటు పడ్డారని, అయితే ఈ ప్రైవేటు బస్సులో పని చేస్తున్న కేరళకు చెందిన శ్రీజిత్ విజయన్ ఈ దాబాలో దాబా యజమాని బాలరాజు అనుమతితతో గంజాయి సేవిస్తుండగా తమకు అలవాటు ఉందని మాకు కూడా సరఫరా చేయాలని కోరడంతో ఆయన ఒడిస్సా నుంచి గంజాయిని తీసుకు వచ్చి విరివిగా ఈ దాబా యజమానికి అందజేస్తుండేవాడని, అయితే తమకు అందిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో నిందితులు పోలీసులను గుర్తించి పరారయ్యే ప్రయత్నంలో జర్జంగి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వారిని అదుపులోకి తీసుకున్నామని, ఈ మేరకు నలుగురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చనున్నామని సీఐ తెలిపారు.

# ఘనంగా భూలోకమ్మ ఆలయం ప్రతిష్ట

సంతబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త



మండలం నౌపడలో భూలోకమ్మతల్లి నూతన ఆలయ ప్రతిష్టా కార్యక్రమం మొదటి రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో హోమం కాల్చి పూజలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుద్దీప అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దల్లి రాజు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం గెలుస్తుంది

టెక్కలి, జనవరి 31 ప్రభాతవార్త

న్యాయం ఎప్పటికీ గెలుస్తుందని కర్ణాటక హైకోర్టు దర్యాప్తు విచారణను ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు సేనాపతి క్రిస్ గోపాలకృష్ణన్ మరియు 15 మందిపై బుక్ చేసిన ఎస్సీ/ఎస్టీ కేసులు యధాస్థత స్థితి గమనించాలని అన్నారు. జస్టిస్ ఎస్.ఆర్.కృష్ణకుమార్ ఆదేశాలు ఇచ్చారన్నారు. మెమోరాండం ఆఫ్ ఫ్యాక్ట్స్‌తో పాటు దాఖలు చేసిన ధరఖాస్తులో పేర్కొన్న కారణాలను అంగీకరించడం, ఐఏ నంబర్ 1/2025 అనుమతించబడుతుందన్నారు. దీని ప్రకారం అనెగ్జర్-సిసి యొక్క అసలు/ధృవీకరించబడిన కాపీ యొక్క ఉత్పత్తి ప్రస్తుతానికి పంపిణీ చేయబడుతుందని కోర్టు తెలిపింది.

# దిఖోగే తొబికోగే ప్రచారం ప్రారంభం

ఎచ్చెర్ల, జనవరి 31 ప్రభాతవార్త

భారతదేశంలోని చిన్న వ్యాపారాలకు దాని డిజిటల్ మార్కెట్ ప్లేస్‌లలో అమ్మకాలు ఎలా సరళమైనవి మరియు ప్రభావవంతంగా ఉంటాయో అవగాహనను బలోపేతం కల్పించడానికి ఒక కొత్త బ్రాండ్ ప్రచారాన్ని అమెజాన్ ఇండియా ప్రారంభించింది. ఈ ప్రచారంలో మూడు సృజనాత్మక మరియు హాస్య భరితమైన వాణిజ్య ప్రకటనలు ఉన్నాయి. ప్రతి ఒక్కటి విక్రేతలు తమ ఉత్పత్తులను ప్రోత్సహిచడానికి మరియు విక్రయించడానికి అసాధరణ మార్గాలను తీసుకనే విభిన్న దృశ్యాన్ని చూపుతుంది. ఈ వీడియోలు విక్రేతల కోసం అమెజాన్ మార్కెట్ ప్లేస్‌ల ప్రయోజనాలను హైలెట్ చేస్తాయి.

# విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో బోధించాలి



సీతంపేట, జనవరి 31 ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించేటప్పుడు అర్ధమయ్యే రీతిలో బోధించాలని ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి కె.ఆర్.పి కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం నల్లరాయిగూడ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాలను అవసరమైన మౌలిక సౌకర్యాలు గుర్తించి తనకు నివేదిక అందజేయాలని పీఓ ఆదేశాలు జారీ చేశారని ఆ మేరకు పాఠశాలను సందర్శించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా టాయ్‌లెట్లు, త్రాగునీరు, పాఠశాల పరిసరాలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. పాఠశాల హెచ్ఎం రవికుమార్ పలు సూచనలు చేశారు.

# బాలికపై దాడి ఘటనపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సీరియస్

## దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి -బాలికకు మెరుగైన వైద్యం అందించాలి

శ్రీకాకుళం, జనవరి 31 ప్రభాతవార్త



శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చివరి ఏడాది బిఎస్సీ చదువుతున్న బాలికపై దాడి ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సీరియస్‌గా స్పందించారు. తక్షణమే ఈ ఘటనపై విచారణ చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశిచారు. దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసులకు ఆదేశించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డితోను, శ్రీకాకుళం డిఎస్పీ వివేకానందతోను చరవాణిలో మాట్లాడారు. అలాగే బీసీ సంక్షేమశాఖ అధికారిణికు ఘటనా స్థలంకు వెళ్లి బాధితురాలితో మాట్లాడి నివేదిక అందించాలని ఆదేశించారు. బాలికకు మెరుగైన వైద్యం అందించాలని శ్రీకాకుళం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు.

# జిల్లా మేనేజర్ హుస్సేన్ పర్యవేక్షణలో శిక్షణ

రేగిడి, జనవరి 31 ప్రభాతావార్త



రాజాం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్‌లో పని చేసే మెడికల్ టెక్నీషియన్‌లకు రిఫ్రెషర్ తరగతులు ఓజెటి అలుబిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా మేనేజర్ నజీర్ హుస్సేన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అపస్మారక స్థితిలో ఉన్న వారికి సీపీఆర్ చేసి ప్రాణ రక్షణ ఎలా చేయడం, మనావ అంతర నిర్మాణ వ్యవస్థలు పని తీరులు మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం, రాజాం, బొబ్బిలి డివిజన్‌ల ఓఈలు సాయి షన్ముఖరావు, ఉపేంద్ర, 42 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# ముచ్చింద్రలో విద్యుత్ వైర్లు సరిచేయండి



ఇచ్ఛాపురం, జనవరి 31 ప్రభాతవార్త

మండలం ముచ్చింద్ర గ్రామంలో విద్యుత్ వైర్లు సరిచేయాలని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. కరెంట్ స్తంభాల వైర్లు ఇళ్ల పైనుంచి చేతికందేంత ఎత్తులో ఉంటుండంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గతంలో పలు మార్లు ప్రమాదాలు జరిగాయని, ఇటీవల ఓ చిన్నారికి పొరపాటున విద్యుత్ తీగలు తగిలి తీవ్ర ప్రమాదం జరిగిందని చెప్పారు. విద్యుత్‌శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు. సుమారు ఆరు స్తంభాలు ఇళ్ల మధ్యలో నుంచి తీసుకువచ్చి రోడ్డుకు సమీపంలో వేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఇదే విషయాన్ని ఏపీఈపీడీసిఎల్ సీఎండి పృధ్వీతేజ్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయడంతో స్పందించిన సంబంధిత అధికారి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాసమస్యలు దృష్టికి వచ్చిన వెంటనే అధికారులు స్పందిస్తే ప్రభుత్వంపై, వ్యవస్థలపై గౌరవం ఏర్పడుతుందని చెప్పారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

ఇచ్ఛాపురం, జనవరి 31 ప్రభాతవార్త



బాహుదానది నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహాశీల్దార్ ఎన్.వెంకటరావు హెచ్చరించారు. ఉదయం 10 నుంచి రాత్రి పది వరకు కార్యాలయ సిబ్బందిని విధులకు కేటాయించినట్లు చెప్పారు. నదికి వెళ్లే మార్గంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇసుక అక్రమ రవాణాదారులు రాత్రి వేళల్లో తరలించకుండా దారికి అడ్డంగా గుంతలు తవ్వినట్లు చెప్పారు. ఇదే విషయమై పోలీసు, మున్సిపల్, ఇరిగేషన్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చామని ఆయా శాఖల సిబ్బంది కూడా నిఘా ఉంచాలని, అక్రమ రవాణాకు పాల్పడితే అపరాధ రుసుం విధించి శిక్షలు వేస్తామని వాహనాన్ని కూడా జప్తు చేసేందుకు రవాణా అధికారులకు సిఫార్సు చేస్తామని చెప్పారు.

# పొల్ల హెచ్ఎం సేవలు మరువలేనివి



సీతంపేట, జనవరి 31 ప్రభాతవార్త

సీతంపేట మండలం పొల్ల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో పని చేస్తోన్న ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు సేవలు మరువలేనివని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పదవి విరమణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరనలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమానికి పీఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం విద్యార్థులకు విద్యాబోధన అందజేయడంలో ప్రత్యేక దృష్టి సారించడం విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, అంకితభావంతో పని చేసేవారని ఆయన పదవీ విరమణ కార్యక్రమంలో అందరూ మన్ననలను పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ విగ్రమాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కళావతి, మన్యం డీడీ కృష్ణవేణి, సీతంపేట డీడీ అన్నదొర, ప్రిన్సిపాల్ యుగంధర్, పాలక నారాయణుడు, హిమరక భాస్కరరావు, కె.సుబ్బారావు, రంగాచార్యులు, ఎంఈఓ ఆనందరావు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు బ్రోచర్ విడుదల

ఆముదాలవలస, జనవరి 31 ప్రభాతవార్త



ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజులు పాటు ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు రంగస్థలం కళాకారుల సంఘం అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ (తంబి) తెలిపారు. ఇందుకు సంబంధించి బ్రోచర్‌ను శుక్రవారం స్థానిక పాలపోలమ్మ తల్లి అమ్మవారి ప్రాంగణంలో కళాకారుల బృందం విడుదల చేశారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను వివరించారు. ఏడో తేదీ శుక్రవారం ఉత్సవాలను వివరించారు. ఏడో తేదీ శుక్రవారం ఏడు గంటలకు ఎస్వీఎస్ స్కూల్స్ ఆముదాలవలస వారి సౌజన్యంతో శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం వారిచే 'కొత్త పరిమళం' నాటిక మొదటి ప్రదర్శనగా అందించనున్నారు. అదే రోజు 8 గంటలకు శ్రీసాయి ఆర్ట్స్ సనపల అన్నాజీ సౌజన్యంతో 'జనరల్ బోగీలు' రెండవ ప్రదర్శన ఇవ్వనున్నారు. 8వ తేదీ రాత్రి 7 గంటలకు పాత్రుని పాపారావు సౌజన్యంతో విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారిచే 'స్వేచ్ఛ' నైతిక ప్రదర్శించబడును. అదే రోజు రెండో ప్రదర్శనగా పందు క్రియేషన్స్ వారిచే 'పక్కింటి మొగుడు' నాటిక ప్రదర్శించనున్నారు. 3వ ప్రదర్శనగా పి.తాతయ్యల సౌజన్యంతో అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారిచే 'చిగురు మేఘం' నాటిక ప్రదర్శించనున్నారు. 9వ తేదీ రాత్రి మొదటి ప్రదర్శనగా మేకా శ్రీనివాస్ సౌజన్యంతో అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే 'ఇంద్రప్రస్థం' నాటిక ప్రదర్శించనున్నారు. రెండో ప్రదర్శన అశోక పబ్లిక్ స్కూల్ సౌజన్యంతో ఈపు అప్పలస్వామి స్మారక నాటిక సేవా సమాజం వియనగరం వారిచే '8వ అడుగు' నాటికతో పాటు మూడో ప్రదర్శనగా 'నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత'ను ప్రదర్శించనున్నారు. న్యాయ నిర్ణేతలుగా బరంపురం, చిలకలూరిపేట, గుంటూరు కళాకారులు వ్యవహరించనున్నారు. ఎంపిక చేసిన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులు కళారంగ ప్రముఖులచే అందించనున్నారు. ఎంపిక చేసిన వారికి మొదటి, రెండవ, మూడవ, బహుమతులు కళారంగ ప్రముఖులచే అందించనున్నారు. ఈ బ్రోచర్ విడుదలలో పివిప్రతాప్‌కుమార్, పాత్రుని పాపారావు, అన్నాజీరావు, రాముల నాయుడు, కె.సంజీవరావు, బొడ్డేపల్లి జనార్ధనరావు, బి.వెంకటరమణ, రంగస్థలం కళాకారులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త



# ఆలయ పునర్నిర్మాణానికి ఏకమైన గ్రామస్తులు

రేగిడి, జనవరి 31 ప్రభాతవార్త



మండలం సంకిలి గ్రామంలో గల శ్రీరామ మందిరం శిధిలావస్థకు చేరుకుంది. ఈ శిధిలావస్థకు చేరుకున్న శ్రీరామ మందిరాన్ని పునర్నిర్మాణం చేసేందుకు గ్రామస్తులంతా ఏకమయ్యారు. శుక్రవారం గ్రామస్తులు సామూహికంగా ఏకమై శ్రీరామ మందిరం నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక హోమాలు గరివిడి గ్రామానికి చెందిన రామకోటి సూర్యనారాయణ శర్మ, సంకిలి గ్రామ పురోహితులు బొంత హరికృష్ణశర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శిధిలావస్థలో ఉన్న శ్రీరామ మందిరంలో గల సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి తదితర ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా అదే గ్రామంలో గల షిరిడిసాయి ఆలయంకు తరలించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో గల శ్రీరామ మందిరం శిధిలావస్థకు రావడంతో ఆలయం పునర్నిర్మాణానికి గ్రామస్తులంతా ఏకమై శ్రీరామ మందిర నిర్మాణానికి అడుగులు వేయడం జరుగుతుందని ఈ విషయంపై ఆనందదాయకంగా ఉందని గ్రామపెద్దలు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. హోమ కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ప్రజాసమస్యల పరిష్కారవేదిక రద్దు

సీతంపేట, జనవరి 31 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్టిలో పెట్టుకుని ప్రతి సోమవారం సీతం పేట ఐటీడీఏలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మార్చి 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అప్పటి వరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరగదన్నారు. గిరజనులు తమ సమస్యలపై వినతులు సమర్పించుకోవడానికి ఐటీడీఏకు ఎవరూ రావద్దని పీఓ కోరారు.



# గురువు మార్గదర్శి

కవిటి, జనవరి 31 ప్రభాతవార్త

భవిష్యత్తు తరాలను తయారు చేసే ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని మన పూర్వీకులు తల్లి,తండ్రి తరావ్త గురువుకే స్థానం కల్పించారని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య అన్నారు. కవిటి మండలం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లెక్కల మాస్టారు గరుడాచలం శంకరరావు పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా ఉద్యోగ విరమణ పొందిన తర్వాత చాలా మందికి తాము పని చేసే సంస్థలతో, వ్యవస్థలతో చాలా వరకు సంబంధాలు తెగిపోతాయని కానీ ఒక్క ఉపాధ్యాయునికి మాత్రమే ప్రతి దగ్గర తాను చదువు చెప్పిన ఎవరో ఒకరు శిష్యుడు ఉండనే ఉంటాడని అన్నారు. అటువంటి మహోన్నత వృత్తిలో అకుంఠిత దీక్షతో పని చేసి, ఎంతో మంది విద్యార్థులను గణితంలో తీర్చిదిద్దిన గరుడాచలం శంకరరావు మాస్టారి విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగిపోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు శంకరరావు మాస్టారు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెందాళం శ్రీరామ్‌ప్రసాద్, ఎంపీటీసీ దుద్ది సతీష్, మాజీ ఎంపీటీసీ బెందాళం విజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.రామకృష్ణ, పాఠశాల సిబ్బంది సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# పిల్లలు చేసే పనులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

## జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత

కోటబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త




పిల్లలు చెడు అలవాట్లు తయారవడానికి కొంత వరకు పెద్దవారు కూడా కారణమని, పిల్లలు చేసే పనులపై దృష్టి పెట్టాలని, చరవాణి (మొబైల్)ను పిల్లలు వినిగించేటప్పుడు వారిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. ఆమె శుక్రవారం వీధి బాలల దినోత్సవం సందర్భంగా ఆమె కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి బాలల దినోత్సవం చేసుకోవడం బాధాకరమని ఎక్కడ వీధిబాలలు ఎవరికీ కనిపించినా వెంటనే 1098 నెంబర్‌కు ఫోన్ చేసి వారిని అప్పగించాలని లేదా సమీపంలో గల స్వచ్ఛంద సంస్థలకు, పోలీసులకు అందించాలని తెలిపారు. ఎవరైనా భార్యభర్తలు విడిపోయేటప్పుడు ముఖ్యంగా వారి పిల్లల మనస్సుపై చెడు ప్రభావం పడుతుందని, అదే విధంగా పిల్లల ముందు పెద్దలు అసభ్య పదాలను వాడరాదని, పెద్దల ప్రవర్తనను పిల్లలు అనుకరిస్తారు కనుక చాలా సమతౌల్యంతో పెద్దలు వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ తిరుపతి, న్యాయవాదులు, బి.నారాయణరావు, తిరుమలరావు, నరసింహమూర్తి, మన్మధరావు, వై.వెంకటరావు, పూజారి వాసుదేవరావు, బి.జీవన్, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, నౌపడ పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలో మందులు అందుబాటులో ఉంచాలి



సీతంపేట, జనవరి 31 ప్రభాతవార్త

ఐటీడీఏ పరిధిలో ఉన్న పీహెచ్‌సీలలో రోగులకు అవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన దోనుబాయి పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో బయో వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం సీతంపేటలోని పట్టుపురుగుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టుపురుగుల నుంచి దారం తీసే విధానాన్ని పరిశీలించారు. పట్టుపరిశ్రమ ద్వారా వచ్చే ఆదాయం, కార్మికులకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కారిగూడలోని పట్టుపరిశ్రమకు సంబంధించిన షెడ్డు పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న మల్బరీ తోట సాగును పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో సెరికల్చర్ ఏడీ సాల్మన్ రాజు, వైద్యాధికారి భానుప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ లిమ్మాసుని అమ్మవారి ఆలయ సింహాద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి నర్తు రామారావు, స్థానిక ఎంపీటీసీ సనపల కృష్ణారావు, సనపల ఈశ్వరరావు, బెందాళం ఢిల్లీబాబు, మరిడీ మోహనరావు, లొట్టి సోమేశ్వరరావు, రజక కులపెద్ద పసుపురెడ్డి బైరి, నౌపడ కూర్మారావు, నౌపడ తారకేశ్వరరావు, పురుషోత్తం, రామిశెట్టి పాపారావు, రజక కులస్తులు. (ప్రభాతవార్త-కవిటి)

# అరబ్‌లో తెలగమ్మాయి ఘనత!



ఈ కాలం పిల్లలు మొబైల్, వీడియోగే ములంటూ కాలక్షేపం చేస్తారు. చుట్టూ ఉండే ప్రపంచాన్ని పట్టించుకోరు అనేది చాలామంది ఫిర్యాదు. అలాంటి వాళ్లకి అక్కినేని మోనికని చూపించాలి. ప్రపంచ సమస్యలు, పర్యావరణం గురించి ఆలోచించడమే కాదు... వాటికి పరిష్కారం చూపి, అరుదైన పురస్కారాన్ని అందించింది. మోనికా స్వస్థలం ఏలూరు. అమ్మ స్వీటీ, నాన్న భూపేష్, తండ్రి వృత్తిరీత్యా ఈమె కుటుంబం అబుదాబిలో స్థిరపడింది. అక్కడి మెర్రీలాండ్ ఇంటర్నేషనల్ స్కూల్లో పదో తరగతి చదువుతోంది. మోనిక సస్టెయినబిలిటీ అంటే ఆసక్తి దానికి సంబంధించి పరిశోధనలు చేస్తూనే ఉంటుంది. నీటిలో దొరికే ఆల్గేతో కర్బన ఉద్గారాలు తగ్గించేలా ప్రాజెక్టులూ చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్... ఏటా 'జాయెద్ సస్టెయినబిలిటీ ప్రైజ్'లు అందుకున్నారు.. ప్రపంచ పర్యావరణానికి సంబంధించి సవాళ్లకు పరిష్కారాలు చూపినవారికి వీటిని అందిస్తారు. వివిధ కేటగిరీలూ ఉంటాయి. ప్రపంచ దేశాలకు చెందినవారు ఈ పోటీలో పాల్గొంటారు. విద్యార్థులూ తమ ఆలోచనలను పంచుకోవచ్చు. దానికి తన ఆలోచనను పంపింది మోనిక ఇల్లు, తరగతులు వంటి చోట్ల కర్బన ఉద్గారాలు తగ్గించి, స్వచ్ఛమైన గాలిని అందించాలనే ప్రతిపాదన. గతంలో అల్గేతో నేను చేసిన ప్రాజెక్టునే ఇందుకు ఉదాహరణ. నా ఆలోచన 'జాయేద్ సస్టెయినబిలిటీ'కి ఎంపికైంది. అయితే తరవాతి దశలో అది ప్రయోగాత్మకంగా ఎలా నిరూపితమవుతుందో రుజువు చేయాలి. దీనితో స్కూలు సాయంతో ఓ సంస్థతో కలిసి పనిచేశా. ఈసారి అల్గేతోపాటు కొబ్బరిపీచు, సహజ రబ్బరులను ఉపయోగించి బయోడిగ్రేడబుల్ టైల్స్ రూపొందించబడింది. ఇవి మనం వదిలే కార్బన్ డై అక్సైడ్ని పీల్చుకోవడమే కాదు... గాలి స్వచ్ఛతనూ పెంచుతాయి' అంటోంది 15 ఏళ్ల మోనిక ప్రపంచవ్యాప్తంగా ఆరువేల మందికి దరఖాస్తు చేసుకుంటే తుది పోటీకి 33 మంది ఎంపికయ్యారు. అందులో మోనిక ఒకరు. దీని కోసం ఈ అమ్మాయి అయిదు నెలలు కష్టపడింది. ప్రయోగాత్మకంగా స్కూల్లోనూ ఉపయోగించి విజయం సాధించింది. తాజాగా తన 'బయోడిగ్రేడబుల్ టైల్స్' జాయేద్ స్టెయినబిలిటీ నుంచి బెస్ట్ కాన్సెప్ట్ ఆఫ్ ద ఇయర్ అవార్డునూ దక్కించుకుంది. యూఏఈ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకుంది మోనిక చిన్నవయసులో పర్యావరణ హితం కోసం ఆలోచిస్తూ అందరిచేతా శభాష్ అనిపించుకుంటోంది. భవిష్యత్తులో డాక్టర్ అవ్వాలన్నది తన కల. □

# సవాళ్లే పాఠాలు నేర్పాయి!



ఏటా రైలు పట్టాల్ని పనిచెయ్యడానికి వందల కోట్లు ఖర్చవుతుందట. **కానీ జవ్వాది వెంకట అనూష చాలా తక్కువ మొత్తంతో ఆ పని పూర్తి చేసారు.** ఇదొక్కటే కాదు... ఇలాంటి ఎన్నో అసాధ్యాలను, సాధ్యం చేశారు. ఇందుకుగాను 63వ రైల్వే సేవా పురస్కారాల్లో ఆమె 'అతి విశిష్ట రైల్వే సేవా పురస్కారం' అందుకున్నారు. రైల్వేలో ఏ పని జరగాలన్న అనుమతులు, బడ్జెట్ నిధులు అంటూ ప్రతిదానికీ వేచి చూడాలి. వేల మొత్తంతో ఏ పని జరగదు. రూ.కోట్లు కావాలి. అందుకే ఈ జాప్యం.అయితే నా స్థాయిలోనైనా ఇది మారాలనుకున్నా. 15 ఏళ్లుగా ప్రయత్నించునే ఉన్నా. అందులో ఒకటే ఇది. రైళ్ల రాకపోకలతో పట్టాల కింద ఉన్న మట్టి వదులైపోతుంది. సంవత్సరానికోసారైనా దానికి ఫార్మేషన్ ట్రీట్మెంట్ చేయాలి. అప్పుడు ఒక కి.మీ.కి రూ.56 లక్షల వరకు ఖర్చవుతుంది. కానీ నేను జియోగ్రిడ్, జియోసెల్ ఉపయోగించి, రూ.3 లక్షల పూర్తి చేయొచ్చని ప్రయోగాత్మకంగా నిరూపించాను. ఈ వంటలలో మట్టిపై ఐరన్ గ్రిడ్స్ వేస్తారు. దాంతో పాటూ పాయింట్లు, క్రాసింగ్‌లు మార్చడానికి టి.28 మెషీన్లను వాడేవాళ్లం. సాధారణ క్రేన్లను ఉపయోగించే ఆ పని పూర్తి చేశాను. దీనివల్ల 80-90 శాతం ఖర్చు తగ్గింది. సమయమూ ఆదా అయ్యింది. రైల్వే సేవా పురస్కారాన్ని అందుకోవడానికి ఇవే కారణాలు అని అనూష, ఈ రెండు అమలైతే రైల్వేకు రూ.వందల కోట్లు ఆదా అవుతుంది. ఇవే కాదు, బ్రహ్మపుత్ర నదిపై వంతెన,



రాజమహేంద్రవరం యార్డు రీమోడలింగ్, రెండు గూడ్స్ రైళ్లు ఒకేసారి ట్రాక్ మీద ఉండే విధంగా బిక్కవోలులో లాంగర్లూ నిర్మించారు. ఇందుకు రెండుసార్లు జీఎం అవార్డునూ అందుకున్నారు. ప్రస్తుతం గుంటూరు రైల్వే డివిజన్‌కి సీనియర్ డివిజనల్ ఇంజినీరు(కోఆర్డినేషన్)గా పనిచేస్తున్నారు. దేశంలో ఈ బాధ్యత చేపడుతున్న తొలి మహిళ కూడా అనూషనే. అయితే ఇవన్నీ సాదించడానికి కారణం తన వృత్తి ప్రారంభంలో పడిన బలమైన పునాదులేనంటారు. ఈమె సొంతూరు పిఠాపురం, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. నా మొదటి పోస్టింగ్ అసోంలో, అక్కడి పరిస్థితులు అంత సానుకూలంగా ఉండవు. కమ్యూనికేషన్ సరిగ్గా ఉండేది కాదు. క్షేత్రస్థాయిలో పనిచేసే వాళ్లలో ఒక తెగకు చెందిన వారే ఎక్కువ. ఆడపిల్ల మాకు చెప్పడం ఏంటి అన్నట్లు చూసేవారు. వీటన్నింటిని అధిగమించ డానికి చాలా సమయమే పట్టింది. కొన్ని సార్లు ఒత్తిడిగానూ అని పించేది. కానీ దీని ప్రభావం విధులపై పడకుండా జాగ్రత్త పడ్డాను. ఆరేళ్లు అక్కడే పనిచేశా. పనిపట్ల నిబద్ధత, నాయకత్వ లక్షణాలు, వినూత్న ఆలోచనలూ అన్నీ అసోం అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలే. తర్వాత విజయవాడలో పని చేశా. ఇప్పుడు గుంటూరు, నాకు ఇద్దరు పిల్లలు, మావారు జవ్వాది వెంకట నాగ సుబ్రహ్మణ్యం, ఐఏఎస్, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు డెప్యూటేషన్‌పై ఢిల్లీ వెళ్లారు. వృత్తిరీత్యా ఇద్దరం పిల్లలకు అందుబాటులో లేమనే బాధ వెంటాడుతూ ఉంటుంది. కానీ వాళ్లు నా పరిస్థితిని అర్థం చేసుకున్నారు. నేను సివిల్ ఇంజినీరింగ్‌లోకి రావడానికి నాన్నే కారణం. అయితే దీన్లో రాణించడానికి అమ్మ అందిం చిన సాయం మరచిపోలేనిది. నా పిల్లల్ని చూసుకోవడానికి ఆమె తన లా ప్రాక్టీసుని వదులు కున్నారు. సహకారంతోనే ముందుకెళ్తున్నా' అంటారు అనూష. □

# మగువ సౌకర్యమే ఫ్యాషన్!

ఫ్యాషన్ ఫ్యాషన్

ఫ్యాషన్.. మహిళలు.. అలాగే చూడటం కష్టం కదూ! అన్నట్టు ఈ మనం మనసుపడ్డ ఫ్యాషన్ దుస్తులేవో తెలుసా కాపాస్ సమ్మర్ బెస్ట్ సెల్లర్ ఇదేనంటూ ప్రముఖ ఫ్యాషన్ మేగజీన్ వోగ్ ప్రకటించింది కూడా పొడమైన వదులు చేతులు... కింది నుంచి పైదాకా లూజుగా ఉంటుంది ఆస్థానంలో నిలిచిందబ్బా అన్న సందేహమొచ్చిందా? ఇంట్లో ఉన్నా.. పనులు చేసుకుంటున్నా ఎక్కువ అందంగా కనిపించే దుస్తులేని కక్కుమని నైటీ అన్న సమామెడిగింది పింగ్ పార్టీ ఏదైనా ముగించుకుని ఇంటికి రాగానే వైట్ వేసుకుంటే కానీ ఊడిరి ఇడినట్లు ఉండదు. చాలామందికి. ఇక పదులు అందుకే నిద్రించడానికి ఎంత అనుకలు డూ నైటీలోనే అని అడిగినా మహిళల ఓటు మాత్రం వాటికీ పగలు, రాత్రి అన్న తేడా లేకుండా వాటిల్లో దర్శనమిచ్చేస్తుంటారు. ఇప్పుడు కాస్తాన్ని నైటీసీ పోల్చండి ఇది శరీరాన్ని చుట్టేసినట్టు ఉండదు. పైగా పనులు మన నైటీ తరహా ప్రయోజనాలే ఇక మనసు దోచకుండా ఉంటుందా? ఏదైనా అత్యవసరమనుకోండి. ఉన్నపళంగా జుట్టు రబ్బర్‌బ్యాండ్‌లో తగిలించుకుని చక్కగా ఆ దుస్తుల్లో వెళ్లిపోవచ్చు కాబట్టి ఈ పశ్చిమాసియా దుస్తులు మనల్ని అంతగా అనించాయి, వైరటీలన్నా వంటి కొద్ది రోజుల్లోనే దొరుకుతాయి. కాపాస్ అయితే కేసు, వెల్వెట్, కాట్టెట్... కోరుకున్న కాస్ వస్త్రరకంలో ఎంచుకోవచ్చు. వేడుకలకీ దానిలో సిద్ధమైపోవచ్చు. అందుకే కాఫీలంటూ చిన్నరకాల్లో విందులూ తీసుకొచ్చారు. ఆహ్లాదకరమైన, స్టైల్‌లు ఆకర్షించే డిజైన్‌లు ఇన్ని కలగలిశాయి కాబట్టి ఈ ఏడాది గ్లోబల్ మార్కెట్‌ని ఏలేసింది..





# స్త్రీ శక్తితో ఏక్తా కుమారి





యువజన దళం... జాతీయ సేన... ఎన్సీసీ పేరేదైనా... విద్యార్థి దశనుంచే దేశభక్తినీ, ధైర్యసాహసాల్నీ ప్రదర్శించే అర్హత, బాధ్యత వీరికే సొంతం. త్రివిధ ప్రదర్శనకు దీటుగా మువ్వన్నెల జెండాకు గౌరవ వందనం చేసే అధికారమూ వీళ్లకే ఉంటుంది. ఇందుకు గడ్డకట్టే చలిలో ఆరునెలల ముందునుంచీ శిక్షణ తీసుకుంటారు. ఈసారి ఈ క్యాంప్‌కు 2316మంది హాజరుకాగా అందులో 917 మంది బాలికలే. ఈ మహిళా శక్తిని నడిపించే బాధ్యతను ఏక్తా కుమారి అందుకున్నారు. ఈమెది జమ్మూలోని అఖ్నూర్. తండ్రి రిటైర్డ్ సైనికుడు, ఏక్తా ఆయన్నుంచే దేశభక్తిని పుణికిపుచ్చుకుంది. గాంధీనగర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో బీఎస్సీ చదువుతోంది. జమ్మూకశ్మీర్ నేవల్ యూనిట్‌లో ప్రధాన క్యాడెట్ ఈమె. 'కర్తవ్యపథ్లో ఆల్ ఇండియా గర్ల్స్ కంటింజెంటు కమాండర్‌గా వ్యవహరించడం గర్వంగా ఉంది. ఇది నాకు కాదు, మా నాన్నకు దక్కిన విజయం, సమయపాలన, క్రమశిక్షణతో నాకిచ్చిన బాధ్యతలను నిర్వర్తిస్తా' అంటున్నారు □

# టి.బి. లింఫాడినైటిస్

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది శరీరంలో మెడ, చంకలు, గజ్జల్లో ఉండే లింఫ్ గ్రంథుల వాపు. ఇది ఎక్స్‌ట్రా పల్మోనరీ టి.బి వల్ల 15-20% కేసుల్లో వస్తుంది. పిల్లల్లో 8% మందిలో వస్తుంది. ఇది మైకోబ్యాక్టీరియం బ్యాకీరియాతో కలుషితమైన గాలిని పీల్చడం వల్ల వస్తుంది. ఇది ఇన్స్‌మేషన్ టైప్‌ని పోలి ఉండడం వల్ల లింఫాడినైటిస్ అంటారు. ఇది లింఫాడ్ అనే గ్రీక్ పదం నుండి వచ్చింది. ఎడిమాస్ (గ్లాండ్), పెటిరియా (డిస్ఈజ్) అనే పదాల నుండి రావడంతో దీన్ని ఎడినోపతీ అని అంటారు. ఇది నాన్ స్పెసిఫిక్‌గా 43% మందిలో వస్తుంది. లింఫ్‌గ్రంథులతో పాటు లింఫాటిక్ వెసల్స్‌లో కూడా వాపు రావడం వల్ల దీన్ని లింఫా జైటిస్ అని అంటారు. 18వ శతాబ్దంలో యూరోప్‌లో కింగ్స్ ఈవిల్, తరచుగా వచ్చే రుగ్మతగా పిలిచేవారు. ఈ వ్యాధిని నయం చేయడానికి ఏకైక మార్గం రాజకుటుంబానికి చెందిన సభ్యునిచే తాకడం అని భావించేవారు. (రాజు యొక్క చెడు) ఎందుకంటే లింఫ్‌గ్రంథుల్లో చెడురక్తం గడ్డకట్టడం వల్ల సంభవిస్తుందని, వంశపారంపర్యంగాను, తల్లిదండ్రుల్లో చికిత్స చేయని వెనిరియల్ ఇన్ఫెక్షన్స్ (సుఖవ్యాధులు) వల్ల సంభవిస్తాయని నమ్మేవారు. దీన్నే స్క్రోఫులా అని కూడా అంటారు. ఇది లాటిన్ పదం బ్రూడ్‌సౌ నుండి వచ్చింది. ఇన్ఫెక్షన్ తర్వాత ఒక సంవత్సరం తర్వాత వస్తే దీన్ని పోస్ట్ ప్రైమరీ ఇన్ఫెక్షన్ అని అంటారు. దీన్నే పెరిఫెరల్ టి.బి. లింఫాడినైటిస్ లేదా ఎపిథిలాయిడ్ గ్రాన్యులోమా అని అంటారు. ఇది పిల్లల్లో యుక్త వయస్కుల్లో 11-30 సంవత్సరాల మధ్య వారిలో ఎక్కువ. ఇది పురుషుల కన్నా స్త్రీలలోనే ఎక్కువ ఇది అభివృద్ధి చెందిన దేశాల్లో ఎక్కువ. ఇది లాటెంట్ ఇన్ఫెక్షన్ రీ ఆక్టివేషన్ వల్ల వస్తుందని చెప్పవచ్చు.

**కారణాలు :** కారణాల్ని బట్టి టి.బి. లింఫాడినైటిస్ 3 రకాలుగా విభజించవచ్చు.

**అక్యూట్ రకం :** ఇన్ఫెక్షన్స్ : ఇబివి, సిఎమ్‌వి,, స్ట్రెప్టోస్టఫలో కాకస్, హెచ్ఐవి, టాక్సో ప్లాస్మోసిస్ ఇన్ఫెక్షన్స్ ముఖ్యమైనవి. నోటికుహరం నుండి వచ్చే లాడ్‌విగ్ ఎంజైనా, గాయాలవల్ల వచ్చే హెమటోమా, సూడో అన్యూరిజమ్ (ఎ.వి.పిస్టులా మొదలైనరవి అక్యూట్ ఇన్ఫెక్షన్స్‌కి చెందినవి.

**సబ్‌అక్యూట్ :** కేన్సర్స్ (హెచ్‌పవివి వల్కల వచ్చే కేన్సర్స్, స్క్వామస్‌సెల్ కార్సినోమా, లింఫోమా, పరోటిడ్ ట్యూమర్స్, న్యూరోబ్లాస్టోమా) సిస్టమిక్ డిసీజెస్ (అమెలాయిడోసిస్, సార్కయిడోసిస్, సోర్జెన్స్ సింద్రోమ్) మొదలైనవి.

**క్రానిక్ :** థైరాయిడ్ నోడ్యుల్స్, గాయిటర్స్, గ్రేవ్స్ డిసీజ్, అయోడిన్ లోపం, థైరా యిడ్ కౌన్సర్స్, లిథియం వాడకం హాషిమొటో థైరాయిడైటిస్, టాక్సిన్ మల్టీ నోడ్యులార్ డిసీజ్ ముఖ్యమైనవి. ఇవే గాకుండా పుట్టుకతో ఏర్పడి సిస్టులు (బ్రాయియల్ క్లెఫ్ట్ సిస్ట్, థైరోగ్లోసల్ డక్ట్‌సిస్ట్) కారోటిడ్ బాడీ ట్యూమర్స్, లారింగోసీల్, లైపోమా, లైపోసార్కోమా ముఖ్యమైన వ్యాధులు ఇవేగాకుండా పాశ్చరైజ్ చేయని పాలు త్రాగిన, అంటువ్యాధులు, చిన్న జలుబు నుండి ఆటో ఇమ్యూన్ వ్యాధులు, స్టోరేజ్ వ్యాధులు, టైఫాయిడ్, లిష్ మాని యాసిస్, సిస్టోసోమియాసిస్ ఫైలేరియా, కొన్ని రకాల కీటకాలు కటుట్టడం, ఇమ్యూనై. జేషన్ వల్ల కూడా లింఫ్‌నాడ్స్ వాపులు వచ్చే అవకాశముంది. ఇవి రోగి వయస్సు, లింఫ్‌నోడ్ స్థానం, సంఖ్యని బట్టి రెండు రకాలుగా ఉంటుంది. □



# నాగోబా జాతర



ఆధ్యాత్మికం

నాగోబా చరిత్రను గోండు గిరిజనులు రకరకాలుగా చెప్పుకుంటారు. పూర్వం మేస్రం కుటుంబానికి చెందిన నాగాయిమోతి రాణికి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని, ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్పరూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముడి కూతురు గౌరీతో వివాహం జరిపించింది. అత్త ఆజ్ఞ మేరకు గౌరీ భర్తను బుట్టలో పెట్టుకొని గోదావరికి ప్రయాణం కాగా, ఒకచోట పాము ఉడుం రూపంలో కనిపించగా ఆ ఊరు ఉడుంపూరైంది. ఆ తరువాత గౌరి ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారాడని, అయితే పేరు ప్రతిష్ఠలు కావాలో, సంప్రదాయం కావాలో తేల్చు కోమనగా గౌరి సంప్రదా యాలను లెక్క చేయక పోవడంతో తిరిగి పాముగా మారాడని కథ. ఆ తరువాత ఉడుం పూర్ నుంచి గరిమెల వరకు అతనికోసం వెతికిన గౌరి గోదావరిలోనే సత్యవసి గుండంలో కలిసిపోయిందని, నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దు రాయిగా మారిందని భక్తుల విశ్వాసం. ఆ తరువాత పెళ్ళి అయిన ప్రతి జంటకు నాగేంద్రుడి సన్నిధిలో పరిచయం చేయాలని (పేథికొరియాక్) చెప్పి నాగేంద్రుడు కెస్లాపూర్ గుట్టల్లోకి వెళ్లి పోయాడని చెప్తుంటారు. అదే కెస్లాపూర్ గ్రామంగా మారి పోయింది. నాగేంద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మించారు. ప్రతిఏటా పుష్య మాసం అమావాస్య రోజున నాగేంద్రుడు ప్రత్యక్షమవుతాడని గిరిజనుల నమ్మకం. నాగోబా దేవతకు పూజలు మేస్రం వంశీయులే నిర్వహిస్తారు. మేస్రం వంశం కింద 22 తెగలు వస్తాయి. ఏడుగురు దేవతలను కొలిచే వారంతా మేస్రం వంశీయుల కిందికి వస్తారు. మడావి, మర్సకోల, పుర్కా, మేస్రం, వెడ్మ, పంద్రా, పుర్వెత ఇంటి పేర్లు గలవారంతా మేస్రం వంశంలో వస్తారు. మెస్రం వంశీయులు తొలినాళ్ళలో నాగోబా దేవత వెలిసిన పుణ్యస్థలం (పుట్ట)ను మాత్రమే పూజించేవారు. 1956లో గడ్డి పరకలతో చిన్న గుడిసెను, 1995లో సిమెంట్, ఇటుకలతో చిన్న మంది రాన్ని నిర్మించి పూజలు చేశారు. 2000 సంవత్సరంలో ప్రభుత్వ సహకారంతో గుడిని నిర్మించారు. 2022లో శిలలతో నూతన దేవాలయాన్ని నిర్మించారు □

# మొటిమలు కనిపించకుండా..



ముఖం మీద మొటిమలను దాచడానికి మేకప్ వేసుకునేటప్పుడు కొన్ని మెలకువలు పాటించాలి. లేదంటే మొటిమలు మరింత స్పష్టంగా కనిపించే ప్రమాదం ఉంది. మొటిమలను దాచే మేకప్ మెలకువలు ఇవే!

**మాయిశ్చరైజర్:** మేకప్ చర్మం మీద సమంగా అంటుకోవాలంటే, మొదట ముఖాన్ని శుభ్రంగా కడిగి, మాయిశ్చరైజర్ పూసుకోవాలి. జిడ్డు చర్మం కలిగిన వాళ్లు మాయిశ్చరైజర్ వాడకూడదు.

**ప్రైమర్:** మేక్‌పకు ముందు అనుసరించవలసిన చిట్కా ఇది. మేకప్ ఉత్పత్తులు చర్మంలోకి ఇంకిపోకుండా ప్రైమర్ తోడ్పడుతుంది. హెచ్చుతగ్గులు లేకుండా మేకప్ చర్మం మీద పరుచుకోవడానికి వీలుగా, ప్రైమర్ చర్మాన్ని సిద్ధం చేస్తుంది.

**కరెక్టర్:** మొటిమలను కరెక్టర్‌తో కనిపించకుండా చేయవచ్చు. ఇందుకోసం ఎర్రగా ఉండే మొటిమల మీద ఆకుపచ్చని కరెక్టర్ అద్ది, పైన కన్‌సీలర్ అద్దుకోవాలి. ఇలా చేయడంవల్ల మొటిమ ఎరుపు రంగు తగ్గి, చర్మంలో కలిసిపోతుంది. మొటిమ ఎరుపు రంగులో లేకపోతే, నేరుగా కన్‌సీలర్‌నే అద్దవచ్చు. కన్‌సీలర్‌ను మొటిమ మీద అద్దాలే తప్ప, రుద్దకూడదు.

**లిక్విడ్ ఫౌండేషన్:** బ్రష్ లేదా మేకప్ స్పాంజ్‌తో ముఖం మీద ఫౌండేషన్‌ను వేసుకోవాలి. అంటే ముఖం మీద ఫౌండేషన్ చుక్కలుగా అద్ది, బ్రష్ లేదా స్పాంజ్‌తో ముఖాన్ని అద్దినట్టు చేస్తూ, ముఖమంతా పరుచుకునేలా చేయాలి.

**మేపక్ సెట్టింగ్:** ఫౌండేషన్ పూసుకున్న తర్వాత కొన్ని నిమిషాలు ఆగాలి. ఆ తర్వాత ప్రెస్‌డ్ లేదా లూజ్ పౌడర్‌ను అద్దుకోవాలి. తర్వాత ఫినిషింగ్ స్ప్రే కూడా వాడుకోవచ్చు.

**మచ్చలను దాచాలంటే... :** ఫేస్ ప్రైమర్‌తో మేకప్ మొదలు పెట్టాలి. తర్వాత ప్రైమర్, కన్‌సీలర్, అంతిమంగా ఫౌండేషన్, లూజ్ పౌడర్ వాడాలి. మచ్చలు నల్లగా లేదా ఎర్రగా ఉంటే, కలర్ కరెక్టర్‌ను వాడుకోవచ్చు. □

# ఎగ్‌ప్లాంట్ పిజ్జా

**కావలసిన పదార్థాలు**

ఎగ్‌ప్లాంట్ (పెద్ద వంకాయ): ఒకటి, టమాట: ఒకటి, పిజ్జా సాస్: అర కప్పు, తురిమిన చీజ్: అర కప్పు, పార్సిమెన్: పావు కప్పు, ఆలివ్స్: పావు కప్పు, ఆలివ్ ఆయిల్: అర కప్పు, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం:** ఎగ్‌ప్లాంట్‌ను కాస్త మందంగా గుండ్రటి ముక్కల్లా కోయాలి. కోసిన ముక్కల్ని ఒక ప్లేట్‌పై పరిచి పైనుంచి ఆలివ్ ఆయిల్ వేసి పదిహేను నిమిషాల పాటు 180 డిగ్రీల వద్ద ఒవెన్‌లో బేక్ చేయాలి. బేక్ అయిన ముక్కలపై పిజ్జా సాస్, చీజ్ తురుము, పార్సిమెన్ వేసి పైనుంచి ముక్కలు చేసిన ఆలివ్స్, సన్నగా, గుండ్రంగా కోసిన టమాట ముక్కలు పెట్టి మరో పదినిమిషాలు బేక్ చేయాలి. చివరగా పైనుంచి కొత్తిమీర చల్లుకుంటే



వేడివేడిగా నోరూరించే ఎగ్‌ప్లాంట్ పిజ్జా సిద్ధం. □

# 'శారీ' సెకండ్ లిరికల్ వీడియో సాంగ్

విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ లేటెస్ట్ మూవీ శారీ లాగ్ లైన్: టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో,ఆర్జీవిఆర్వి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా శారీ మూవీ రూపొందుతోంది. శారీ చిత్రానికి సంబంధించిన సెకండ్ లిరికల్ వీడియో సాంగ్ ఎగిరే గువ్వలాగా.. విడుదల చేసారు. ఆర్జీవీ డెన్ మ్యూజిక్ ద్వార సెకండ్ లిరికల్ సాంగ్ ఎగిరే గువ్వలాగా... రిలీజ్ చేసామని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఈ పాట రాకేష్ పనికెళ్ళ ట్యూన్ చేసి లిరిక్ కూడా అతనే ఇచ్చాడని, పాటలో సాహిత్యం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, ఈ పాటను సింగర్ సాయి చరణ్ పాడారని ఆయన తెలిపారు. నిర్మాత రవి శంకర్ వర్మ మాట్లాడుతూ, మా శారీ చిత్రంలోని తొలి లిరికల్ సాంగ్ ఇటీవల విడుదల చేసిన ఐ వాంట్ లవ్‌కి విశేష స్పందన లభించింది. సెకండ్ లిరికల్ సాంగ్ ఎగిరే గువ్వలాగా... రిలీజ్ చేసాము. ఇంకా హిందీ, తమిళ, మళయాళ భాషల్లో కూడా ఈ సెకండ్ లిరికల్ సాంగ్ విడుదల చేసాము. ప్రస్తుతం సెన్సార్ కార్య క్రమాలు జరుగుతున్నాయ్, కొన్ని అనివార్య కారణాల వలన విడుదల ఆలస్యం అయింది త్వరలోనే విడుదల తేది ప్రకటిస్తాము అన్నారు.



బ్యానర్: ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి, నటీనటులు: సత్యా యాదు, ఆరాధ్య దేవి, సాహిల్ సంభవాల్, అప్పాజీ అంబరీష్, కల్పలత తదితరులు, సినిమాటో గ్రఫీ: శబరి, మ్యూజిక్: రాకేశ్ పనికెళ్ళ, పాట రచన, బాణీ: రాకేశ్ పనికెళ్ళ, నిర్మాత: రవి శంకర్ వర్మ, దర్శకత్వం: గిరి కృష్ణ కమల్.

# 'తండేల్'లో నటించడం నా అదృష్టం: నాగ చైతన్య

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, స్టార్ హీరోయిన్ సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం 'తండేల్'. 'కార్తికేయ2' లాంటి బంపర్ హిట్ కొట్టిన డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వంలో సక్సెస్‌ఫుల్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. చిత్ర యూనిట్ ఇప్పటికే ప్రమోషన్స్ ఓ రేంజ్‌లో చేస్తుంది. తాజాగా గురువారం ఈ మూవీ తమిళ ట్రైలర్‌ను చెన్నైలో విడుదల చేశారు. కోలీవుడ్ స్టార్ కార్తి ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్, డైరెక్టర్ వెంకట్ ప్రభు సహా చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని తమిళంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ సందర్భంగా, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఎస్.ఆర్.ప్రభు మాట్లాడుతూ, ఇప్పుడు మన ఇండియన్ సినిమాల్లో భాషా పరమైన హద్దులు చెరిగిపోతున్నాయి. అందుకు సినిమాలకు పెడుతున్న టైటిల్స్.. వాటిని ఆదరిస్తోన్న ప్రేక్షకులే. బాహుబలి రిలీజ్ తర్వాత మనకు ఇది అలవాటుగా మారిపోయింది. బాహుబలి రిలీజ్ సమయంలో ఆ టైటిల్ అర్థమేంటని ఎవరూ అడగలేదు. ఇప్పుడు తండేల్ సినిమా విషయంలోనూ అలాగే ఎవరూ టైటిల్‌కు అర్థమేంటని ఎవరూ అడగటం లేదు. ప్రేక్షకులు సినిమాకు మంచి ఆదరణను చూపిస్తున్నారు. 'తండేల్' అంటే లీడర్ అని అర్థం. ఆ విషయాన్ని మనం ట్రైలర్‌లోనే చూపించారు. సినిమాను ఎంతో ప్యాషనేట్‌గా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కించారని చూస్తుంటేనే అర్థమవుతుంది. ఇక ఈ మూవీని తమిళంలో విడుదల చేసే అవకాశం కలిగించిన అల్లు అరవింద్‌కి థాంక్స్. కానీ ఆయన ఐదు దశాబ్దాలుగా నిర్మాతగా కొనసాగుతున్నారు. ఇది సాధారణమైన విషయం కాదు. ఎన్నో గొప్ప సినిమాలను నిర్మించిన సినిమాను తెలుగులో విడుదల చేసే అవకాశం మాకు ఇచ్చినందుకు అరవింద్‌కి థాంక్స్. నేను నాగచైతన్యగారితో కలిసి పని చేయాలని అనుకుంటాను. అందుకని నేను కథలు విన్న ప్రతీసారి వాటిని చైతన్యకి పంపుతుంటాను. సాయిపల్లవి ఓ సినిమా చేసిందంటే చాలా మంచి సినిమా అయ్యుంటుందనే నమ్మకాన్ని ఆమె ఈరోజు అందరి మనసుల్లో సంపాదించుకున్నారు. తండేల్ ఆ కోవలో ప్రేక్షకులను మెప్పిస్తుందని గట్టిగా నమ్ముతున్నాను. ఇందులో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు అభినందనలు. దర్శకులు చందూ మొండేటికి, మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్‌గారికి థాంక్స్. ప్రేమకథా చిత్రాలకు సంగీతాన్ని అందించటానికి మ్యూజిక్ డైరెక్టర్స్ ఎప్పుడూ ప్రత్యేకమైన ఆసక్తిని చూపిస్తుంటారు. దేవిశ్రీ తనదైన శైలిలో అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఫిబ్రవరి 7న తండేల్ సినిమా రిలీజ్ అవుతోంది. తప్పకుండా సినిమా అందరినీ మెప్పిస్తుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, తండేల్ సినిమాను డైరెక్టర్ చందూ మొండేటి, నిర్మాత బన్నీ వాసు వన్ లైనర్స్‌గా చెప్పినప్పుడు ఎంతగానో నచ్చేసింది. ఓ ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యింది. అది సినిమా అంతా కొనసాగుతూ వచ్చింది. ఈ జర్నీని నేను ఎంతో ఎంజాయ్ చేశాను. అల్లు అరవింద్‌గారికి నేను చిన్నప్పటి నుంచే తెలుసు. చాలా మంచి వ్యక్తి. ఆయనకు స్పెషల్ థాంక్స్. చైతన్య నాకు చాలా మంచి స్నేహితుడు. ఈ సినిమా కోసం తను పూర్తిగా మారారు. తన పోస్టర్‌ను ముందుగా చూసినప్పుడు ఇది నాకు తెలిసిన చైతన్య కాదే అనిపించింది. చాలా కష్టపడ్డారు. సాయి పల్లవి పేరు చెబితే చాలు. అద్భుతంగా నటించింది. ఆమె డాన్స్‌కు నేను పెద్ద అభిమానిని. విజువల్స్ చాలా గొప్పగా ఉన్నాయి. చక్కటి కథ. ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన కార్తికి థాంక్స్. వెంకట్ ప్రభు, కార్తీక్ సుబ్బరాజ్‌కి థాంక్స్. వివేకన్ అద్భుతమైన లిరిక్స్‌ను అందించారు. ట్యూన్స్‌కు ఆయన తన సాహిత్యంతో ప్రాణం పోశారు. తండేల్ చిత్ర యూనిట్‌కు స్పెషల్ థాంక్స్. సినిమాను ఫిబ్రవరి 7న థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. హీరోయిన్ సాయి పల్లవి మాట్లాడుతూ, మా తండేల్ చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించటానికి ఇక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ కథను ఓ రియల్ స్టోరీలాగా ముందుగా చెప్పారు. తర్వాత దాన్ని అందమైన ప్రేమ కథగా మార్చారు.




# ఒకప్పుడు ఐఏఎస్..ఇప్పుడు హీరోయిన్

డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామెత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు రాశి ఖన్నా. అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే, రాశి ఖన్నా 1990 నవంబరు 30న న్యూఢిల్లీలో జన్మించారు. రాశి ఖన్నా మొదటి నుంచి కూడా బ్రిలియంట్ స్టూడెంట్. స్కూల్లో, కాలేజీలో టాపర్. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాశి ఖన్నా,తొలుత ఉద్యోగం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనింగ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం, హిందీ సినిమాలలో నటించారు. ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఊహాలు గుసగుసలాడే సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియమైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. జోరు, జిల్, బెంగాల్ టైగర్, శివం, సుప్రీం, హైపర్, జై లవ కుశ, టచ్ చేసి చూడు, తొలిప్రేమ, శ్రీనివాస కళ్యాణం తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం, టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్క లేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు పోలవరంపై కేంద్రం సంచలన ప్రకటన ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది. రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోంది. తెలుగులో పద్ధతి కనిపించే రాశి ఖన్నా.. బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చిపోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.




# స్ట్రీమ్ కానున్న 'కాఫీ విత్ ఏ కిల్లర్'

ఆర్ పి పట్నాయక్ కథ రచనా దర్శకత్వంలో సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సతీష్ నిర్మాతగా ఆహా ఓటిటిలో ప్రేక్షకులకు అందుబాటులో ఉండనున్న చిత్రం కాఫీ విత్ ఏ కిల్లర్. టెంపర్ వంశీ, శ్రీనివాసరెడ్డి, సత్యం రాజేష్, రవిబాబు, అంబటి శ్రీను, శ్రీరాప, జెమిని సురేష్ తదితరులు కీలకపాత్ర పోషిస్తున్న ఈ చిత్రం క్రైమ్ జోనర్ లా అనిపి స్తుంది. అనుష్ గోరక్ ఈ చిత్రానికి డిఓపి, ఎడిటర్, డిఐగా వ్యవహరించగా తిరుమల డైలాగులు రాశారు. ఆహాలో స్ట్రీమ్ కానున్న సందర్భంగా ఈ చిత్ర యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ విధంగా స్పందించారు. ఈ సందర్భంగా నటుడు అంబటి శ్రీను మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ చిత్రం చాలా అద్భుతంగా ఉండబోతుంది. మంచి కాఫీ తాగే ఫీల్ కలిగిస్తుంది. ఈ చిత్రంలో నాకు మంచి పాత్రను ఇచ్చిన ఆర్ పి పట్నాయక్‌కి నా కృతజ్ఞతలు. ఆయన అంటే నాకు ఎంతో అభిమానం. నేను ఆయన పాటలకు వీరాభిమానిని. ఆర్‌పి పట్నాయక్ అభిమానులు ఆయన నుండి ఒక యూత్ ఫుల్ లవ్ స్టోరీ రావాలని కోరుకుంటున్నారు. అలాగే ఈ చిత్రం నిర్మాత సతీష్‌కి, గౌతం పట్నాయక్‌కి నా కృతజ్ఞతలు. ఈ సినిమాలో నటించిన నటీనటులు ఎవరికీ కూడా ఈ చిత్ర కథ ఏంటి అనేది తెలీదు. కాబట్టి చిత్రాన్ని అందరూ తప్పకుండా ఆహ్వానం చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. నటి శ్రీరాప మాట్లాడుతూ, మీడియా వారికి పెద్దలకు అందరికీ నమస్కారం. కాఫీ విత్ ఏ కిల్లర్ సినిమా గురించి మాట్లాడాలి అంటే ముందుగా నేను గౌతమ్ గురించి మాట్లాడాలి. ఆయన ఈ చిత్రానికి ఎంత ముఖ్యమైన వ్యక్తి. నాకు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన వారికి నా కృతజ్ఞతలు. అలాగే ఆర్ పి పట్నాయక్ అంటే తెలియని వారు లేరు. ఆయన సంగీత దర్శకుడుగా అలాగ దర్శకుడిగా ఎంతో మంచి పేరు ఉన్న వ్యక్తి. ఆయన దర్శకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందంగా అనిపించింది అన్నారు. నటుడు జెమిని సురేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ చిత్రంలో నటించిన నేను ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఈ చిత్రంలో కాఫీ షాప్ మేనేజర్ పాత్ర పోషిస్తున్నాను. సినిమా అంతా నా చుట్టూ తిరుగుతూనే ఉంటుంది. ఈ సినిమాలో కిల్లర్ ఎవరు? ఎవరిని చంపుతాడు? అనే విషయాలు తెలుసుకోవాలంటే ఖచ్చితంగా ఆహాలో ఈచిత్రాన్ని చూడాల్సిందే. ఈచిత్రం ఎంతో ప్రత్యేకం. తెలుగుచిత్ర పరిశ్రమలో ఉన్న ఎంతోమంది కమెడియన్స్ అంతా కలిసి చాలా కాలం తర్వాత నటించిన చిత్రం. చిత్రంలో ప్రతి సీన్ ఎంటర్టైన్మెంట్‌గా ఉంటుంది. చిత్రానికి సాంకేతిక బృందం ఎంతో ప్రత్యేకమైనది. ఈ చిత్రానికి పని చేసిన సాంకేతిక నిపుణులు అందరూ చాలా టాలెంటెడ్. ఈ రోజుల్లో ఒక సినిమా తీసి బయటికి వెళ్లాలంటే ఎంతో ఛాలెంజ్ అయిపోయింది. అటువంటి పరిస్థితుల్లో సతీష్ ఈ చిత్రాన్ని నిర్మించి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ చిత్రంలో నా పాత్ర మీకు గుర్తుండిపోతుంది. అలాగే ఎన్నో మంచి సినిమాలు అందిస్తున్న ఆహాలో ఈ చిత్రం ఇంకా మంచి సినిమాగా నిలిచిపోతుంది. ఈ చిత్ర టీం అందరికీ నా ధన్యవాదాలు అన్నారు. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ, మా ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఒక మంచి సినిమా చేశాము. అందరికీ ఎంతో ఇష్టమైన సంగతి దర్శకుడు అలాగే ప్రతి సారి ప్రత్యేకమైన చిత్రాలతో ప్రేక్షకులకు ముందుకు వచ్చే దర్శకుడు ఆర్పి పట్నాయక్. ఆయన చేసిన చిత్రం ఈ కాఫీ విత్ ఏ కలర్ నేటినుండి ఆహాలో స్ట్రీమ్ అవుతుంది. రెండు గంటలపాటు మిమ్మల్ని ఎక్కడికి కదలకుండా చేసే ఒక ప్రత్యేకమైన చిత్రంగా ఉండబోతుంది. తిరుమల నాగ్ డైలాగ్స్ చాలా బాగుంటాయి. శ్రీనివాస్ రెడ్డి పాత్ర ఎంతో అద్భుతంగా ఉండబోతుంది. ఈ చిత్రానికి సాంకేతిక బృందం చాలా కష్టపడి పనిచేశారు.




# 'అగత్యా' రిలీజ్ డేట్ పోస్ట్‌పోన్

కోలీవుడ్ నటుడు జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా నటిస్తున్న తాజా చిత్రం 'అగత్యా'. వేల్స్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై ఐసరి గణేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ గీత రచయిత పా.విజయ్ కథ, దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో పాటు మంచి థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి రీసెంట్‌గా విడుదలైన సెకెండ్ సాంగ్ బాగా ఆకట్టుకుంది. నేలమ్మ తల్లి అంటూ సాగే ఈ పాట అర్జున్‌ను హైలెట్ చేస్తూ ఉంది. జీవా నటించిన గత చిత్రం బ్లాక్ కూడా మంచి విజయం అందుకుంది. ఇప్పుడు అగత్యాతో తమిళం, తెలుగు, హిందీ ప్రేక్షకులను పలకరించేందుకు రెడీ అవుతున్నారు. ఈ సినిమా అద్భుతమైన సీజీ వర్క్‌తో భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఇందులో మన సంస్కృతి, మానవ అనుబంధాలను దర్శకుడు బలంగా స్పృశిస్తున్నారు. మార్వెల్ చిత్రాల తరహాలో ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించేందుకు చిత్ర యూనిట్ కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో వీఎఫ్ఎక్స్ వర్క్ కోసం మరికొంత సమయం కేటాయించాలని భావించిన మేకర్స్.. సినిమా విడుదలను జనవరి 31 నుంచి ఫిబ్రవరి 28కి పోస్ట్ పోన్ చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. అవేంజర్స్ తరహాలో ప్రేక్షకులను వేరే ప్రపంచానికి తీసుకెళ్లే ఊహాత్మక కథా చిత్రంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు.



# నిర్మాత వేదరాజు టింబర్ మృతి

అల్లరి నరేష్‌తో 'మడత కాజా', 'సంఘర్షణ' వంటి చిత్రాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్ (54) శుక్రవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. సినిమాలపై ఇష్టంతో ఓ వైపు కన్‌స్ట్రక్షన్ రంగంలో బిజీగా ఉంటూనే మరోవైపు సినిమాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్. త్వరలో మరో చిత్ర నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్న సమయంలోనే ఈ సంఘటన జరిగింది. గత కొంతకాలంగా ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఎ ఐ జి హాస్పిటల్‌లో ఆయన చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే కోలుకుని వస్తారు అని సన్నిహితులు, కుటుంబ సభ్యులు భావిస్తున్న తరుణంలో ఇలా జరగటం వారందరిలో విషాదాన్ని నింపింది. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. అంత్య క్రియలు శుక్రవారమే జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



# హర్యానా భామకు తెలుగులో మరో ఛాన్స్

హర్యానా భామ యుక్తి తరేజాకు తెలుగులో ఓ మంచి ఛాన్స్ దక్కింది. తను హీరోయిన్‌గా నటించిన మలయాళీ సినిమా మార్కో భారీ హిట్‌గా నిలిచింది. ఆ సినిమా హిట్ అవడంతో యుక్తికి ఇప్పుడు తెలుగులో మరో అవకాశం దక్కింది. ఎందుకంటే యుక్తి తరేజా ఇప్పటికే తెలుగులో ఓ సినిమా చేసింది. కానీ ఆ సినిమా హిట్ కాకపోవడంతో తర్వాత టాలీవుడ్ లో కనిపించకుండా పోయింది. నాగశౌర్య హీరోగా 2023లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రంగబలి సినిమాలో యుక్తినే హీరోయిన్. రంగబలి సినిమా తర్వాత యుక్తికి తెలుగులో వరుస ఆఫర్లు వస్తాయని అందరూ అనుకున్నారు కానీ అమ్మడికి లక్ కలిసిరాకపోవడంతో టాలీవుడ్ నుంచి ఆఫర్లు రాలేదు. ఈ గ్యాప్‌లో యుక్తి మలయాళంలో చేసిన మార్కో సినిమా రీసెంట్‌గా రిలీజై మంచి హిట్ అందుకుంది. ఇప్పుడు మార్కో సినిమా హిట్ అవడంతో అందరి ఫోకస్ యుక్తి తరేజా వైపు మళ్లింది. ఈ నేపథ్యంలో అమ్మడిని కిరణ్ అబ్బవరం సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. రాజేష్ దండా నిర్మించనున్న కె ర్యాంప్ సినిమా కోసం యుక్తిని తీసుకున్నట్లు సమాచారం. కె ర్యాంప్ కథ బాగా వచ్చిందని ఆల్రెడీ టాక్ వినిపిస్తుంది. ఈ సినిమా కూడా హిట్ అయితే యుక్తికి తెలుగు నుంచి అవకాశాలు క్యూ కట్టే ఛాన్సుంది. 2019లో మోడలింగ్‌తో కెరీర్ ను స్టార్ట్ చేసిన అమ్మడు తర్వాత ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్‌లో 4వ ప్లేస్ సాధించి అందరినీ ఆకర్షించింది. తర్వాత ఎన్నో కమర్షియల్ యాడ్స్‌లో నటించగా ఆ టైమ్‌లోనే యుక్తికి నాగశౌర్య సరసన నటించే అవకాశం దక్కింది. హర్యానాకు దగ్గరలోని కైతల్ ప్రాంతంలో పర్వీన్ తరేజా, రీటా తరేజా జంటకు 2000వ సంవత్సరంలో జన్మించిన యుక్తి తరేజా యాక్టింగ్‌పై ఉన్న ఇంట్రెస్ట్ తో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఇమ్రాన్ హష్మీ చేసిన లూట్ గయే మ్యూజిక్ ఆల్బమ్ లో మొదటిసారిగా కనిపించింది. ఆ సాంగ్ లో తనకు స్క్రీన్ స్పేస్ తక్కువైనప్పటికీ తర్వాత మాత్రం అమ్మడికి పలు ఆఫర్లు దక్కాయి.





1-2pg10.qxdo/p:1-2pg10.qxd 1/1/02 7:03 AM Page 1



# రంజీలోనూ స్టార్స్ ఫెయిల్


రోహిత్ శర్మ


రిషబ్ పంత్


శ్రేయస్ అయ్యర్


కెఎల్ రాహుల్


యయశ్వి జైస్వాల్

## రాణించ లేని ప్లేయర్లు
### దేశవాళీ పట్ల నో సీరియస్

**న్యూఢిల్లీ:** బిసిసిఐ అల్టిమేటం జారీ చేయడం వల్ల టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్, రవీంద్ర జడేజా, శుభమన్ గిల్ ఇటీవల రంజీ ట్రోఫీ బరిలో నిలిచారు. ఇటీవల కాలంలో సీనియర్లు రోహిత్, విరాట్ సహా కుర్రాళ్లు సైతం ఫామ్‌కోల్పోవడం వల్ల ఆటగాళ్లంతా దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా ఆడాలని నిబంధన పెట్టింది. ఈ క్రమంలో రోహిత్ సహా పలువురు ఇప్పటికే రంజీలో ఓ మ్యాచ్ ఆడేశారు. కోహ్లీ, రాహుల్ గురువారం ఢిల్లీ తరఫున బరిలోకి దిగారు. అయితే ఇక్కడే అందరికీ ఓ ప్రశ్న తలెత్తుతోంది. రంజీలో ఆడాలని బిసిసిఐ నిబంధన మేరకు స్టార్ ప్లేయర్లంతా బరిలోకి దిగినా, ఈ టోర్నీకి వీళ్లిచ్చిన ప్రాధాన్యం ఎంత అనే ప్రశ్న తలెత్తుతోంది. వాళ్లు దీన్ని ఏమాత్రం సీరియస్‌గా తీసుకోలేదనేది ఫలితాలను బట్టి అర్థమవుతోంది. ఈ సీజన్‌లో వీళ్లంతా ఒక మ్యాచ్‌కే పరిమితం అవ్వడం, అందులోనూ పెద్దగా రాణించకపోవడం వల్ల దేశవాళీలో బరిలోకి దిగి ఏం లాభం అనే అభిప్రాయం తలెత్తుతోంది. రోహిత్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ గత వారం జమ్ము కశ్మీర్‌తో రంజీ మ్యాచ్‌లో బరిలోకి దిగారు. కానీ, ఈ ముగ్గురూ పేలవ ప్రదర్శనే చేశారు. వరుసగా రెండు ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ 3, 28, జైస్వాల్ 4, 26, శ్రేయస్ 11, 17 పరుగులకు పరిమితమయ్యారు. మరోవైపు ఢిల్లీ తరఫున ఆడిన రిషబ్ పంత్ సైతం రెండు ఇన్నింగ్స్‌ల్లో 1, 17 పరుగులే చేశాడు. పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహించిన శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనా, రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. ఇక జడేజా బౌలింగ్‌లో రాణించాడు. ఇక చానాళ్ల తర్వాత గురువారం రంజీ మ్యాచ్ బరిలోకి దిగిన రాహుల్ విఫలం అయ్యాడు. క్రీజులో సెటిల్ అయినట్లే కనిపించిన ఈ కర్నాటక బ్యాటర్ మంచి ప్రారంభాన్ని భారీ స్కోరుగా మలచలేకపోయాడు. హర్యానా, కర్నాటక జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో రాహుల్ 37 బంతులు ఎదుర్కొన్నాడు. 4 ఫోర్ల సాయంతో 26 పరుగులు చేశాడు. అయితే ఎవరెలాంటి ప్రదర్శన చేశారన్నది పక్కన పెడితే, వీళ్లంతా ఈ సీజన్లో ఒక్క మ్యాచ్‌కే పరిమితం కావడం ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. మరికొన్ని రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఆ టోర్నీ ప్రాక్టీస్ శిబిరంలో పాల్గొనడం కోసం వీళ్లంతా తర్వాతి రంజీ మ్యాచ్‌కు దూరమైనట్లు చెబుతున్నారు.



## తొలి టెస్టులో పట్టుబిగిస్తున్న ఆస్ట్రేలియా
### 610 పరుగులు వెనుకబడిన శ్రీలంక

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా పట్టు బిగిస్తోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 15 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 44 పరుగులు చేసింది. దీంతో లంక ఇంకా ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 610 పరుగులు వెనుకబడి ఉంది. గాలే వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో లంక బ్యాటర్లు ఒషాడోఫెర్నాండో (7), దిముత్ కరుణరత్నె (7), ఏంజెలో మాథ్యూస్ (7) అవుట్ కాగా, దినేశ్ చండీమల్ (9 బ్యాటింగ్), కమిందు మెండిస్ (13 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. అంతకు ముందు ఆస్ట్రేలియా 154 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 654 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. రెండో రోజు ఆటలో ఆసీస్ స్టార్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ అద్భుతమైన క్యాచ్‌తో మెరిశాడు. స్టన్నింగ్ క్యాచ్‌తో శ్రీలంక వెటరన్ ఏంజెలో మాథ్యూస్‌ను హెడ్ పెవిలియన్‌కు పంపాడు. లంక ఇన్నింగ్స్ 10వ ఓవర్ వేసిన ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్ మూడోబంతిని మాథ్యూస్‌కు ఆఫ్ బ్రేక్ డెలివరీగా సంధించాడు. ఆ లూపీ డెలివరీని మాథ్యూస్ ఫ్రంట్ ఫుట్ డిఫెన్స్ ఆడేందుకు ప్రయత్నం చేశాడు. కానీ బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని షార్ట్-లెగ్ ఫీల్డర్ కుడివైపునకు వెళ్లింది. ఈ క్రమంలో అక్కడేఉన్న హెడ్ తన కుడివైపునకు లాంగ్‌డైవ్ చేస్తూ సింగిల్ హ్యాండ్‌తో క్యాచ్ అందుకోవడంతో మాథ్యూస్ (7) నిరాశతో మైదానాన్ని వీడాడు. కాగా ఈ మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్లలో ఓపెనర్ ఉస్మాన్ ఖ్వాజా (352 బంతుల్లో 232 పరుగులు, 16 ఫోర్లు, 1సిక్స్) కెరీర్లో తొలి డబుల్ సెంచరీ నమోదు చేసుకోగా, అరంగ్రేట ఆటగాడు జోస్ ఇంగ్లిస్ (94 బంతుల్లో 102 పరుగులు, 10 ఫోర్లు, 1 సిక్స్), స్టీవ్ స్మిత్ (251 బంతుల్లో 141 పరుగులు, 12 ఫోర్లు, 2సిక్సులు) సెంచరీలతో మెరిశారు. ఇక ఆస్ట్రేలియా ఇప్పటికే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించింది.


శ్రీకాంత్


శంకర్

### థాయ్‌లాండ్ మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో..
## క్వార్టర్స్‌లోకి శ్రీకాంత్, శంకర్

**న్యూఢిల్లీ:** థాయ్‌లాండ్ మాస్టర్స్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్లు కిడాంబి శ్రీకాంత్, శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. అలాగే ఇదే టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో రక్షిత శ్రీ రామరాజ్ క్వార్టర్ ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది. బ్యాంకాక్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీకాంత్ 21-19, 21-15తో హాంకాంగ్‌కు చెందిన జేసన్ గుణవాన్‌పైన, అలాగే శంకర్ 9-21, 21-10, 21-17తో ఇండోనేసియాకు చెందిన చికో ద్వివర్ధోయోపైన, మహిళల సింగిల్స్ విభాగంలో రక్షిత శ్రీ 21-15, 21-12తో చైనీస్ తైపీకి చెందిన క్లౌటాంగ్ టుంగ్‌పై గెలుపొందారు.
ఇక మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో భారత్‌కు చెందిన ప్లేయర్లు గద్దె రుతిక్వ శివాని-రోహన్ కపూర్ ద్వయం 19-21, 15-21తో థాయ్లాండ్‌కు చెందిన రచాపోల్- నాథమోన్ జంట చేతిలో ఓడిపోయింది.

### మహిళల అండర్ 19 వరల్డ్ కప్‌లో..
# టైటిల్ పోరుకు భారత్

- సెమీస్‌లో 9 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఓటమి • ఫిబ్రవరి 2న ఫైనల్ పోరు



**న్యూఢిల్లీ;** ఐసిసి మహిళల అండర్-19 టి20 ప్రపంచ కప్-2025 టోర్నమెంట్‌లో ఇంగ్లండ్‌పై జరిగిన సెమీఫైనల్ పోరులో భారత్ ఘన విజయం సాధించింది. కౌలాలంపూర్‌లోని బేయూమస్ ఓవల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ తన జోరు కొనసాగించింది. లీగ్ దశ, సూపర్ సిక్స్ దశల్లో సత్తా చాటుతూ జైత్రయాత్ర యాత్రను కొనసాగించిన భారత్ అమ్మాయిలు సెమీ ఫైనల్లోనూ అదరగొట్టారు. ఫలితంగా వరుసగా రెండోసారి భారత్ ఈ ఐసిసి టోర్నీ ఫైనల్లో అడుగుపెట్టింది. ఈ రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. ఓపెనర్ డెవీనా పెరిన్ 45 పరుగులతో సత్తా చాటగా, మరో ఓపెనింగ్ బ్యాటర్ జెమీమా స్పెన్స్ మాత్రం 9 పరుగులకే పరిమితమైంది. ఇక కెప్టెన్ అబీ నొర్‌గ్రోవ్ 30 పరుగులతో రాణించగా, లోయర్ ఆర్డర్‌లో అమూ సురేన్‌కుమార్ 14 పరుగులతో అజేయంగా నిలిచింది. మిగతా వాళ్లలో ట్రూడీ జాన్సన్ డకౌట్ కాగా, చార్లెట్ స్టబ్స్ (4), కేటీ జోన్స్ (0), ప్రిషా తానావాలా (2), చార్లెట్ లాంబర్ట్ (0) కూడా పూర్తిగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో పరుణిక సిసోడియా, వైష్ణవిశర్మ ఒక్కొక్కరూ 3 వికెట్లతో చెలరేగగా, ఆయుశీ శుక్లా 2 వికెట్లు పడగొట్టింది. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు కేవలం ఒక్క వికెట్ నష్టపోయి పని పూర్తి చేసింది. ఓపెనర్ జి. కమలిని అర్ధ శతకం (50 బంతుల్లో 56 రన్స్, నాటౌట్)తో మెరవగా, గొంగడి త్రిష 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. అదే సమయంలో త్రిషను ఇంగ్లండ్ బౌలర్ ఫోబే బ్రెట్ ఔవుట్ చేయగా, కమలినికి తోడుగా వన్‌డౌన్‌లో ఆడిన సనికా చాల్కె 11 పరుగులతో అజేయంగా నిలిచింది. 15వ ఓవర్లో కమలిని ఫోర్ బాదడంతో భారత్ విజయం ఖరారైంది.

### మహిళల అండర్ 19 టి20 ప్రపంచ కప్‌లో..
## ఫైనల్స్‌కు దక్షిణాఫ్రికా

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళ అండర్-19 టీ20 వరల్డ్ కప్-2025 టోర్నీలో సౌతాఫ్రికా ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఆస్ట్రేలియా మహిళా జట్టును ఓడించి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. వరల్డ్ కప్ తాజా ఈవెంట్లో ఇప్పటికే గ్రూప్1 నుంచి భారత్, ఆస్ట్రేలియా, గ్రూప్2 నుంచి దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ సెమీ ఫైనల్స్‌కు చేరాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సౌతాఫ్రికా ఆస్ట్రేలియా మధ్య తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. కౌలలంపూర్లోని బేయూమస్ ఓవల్ మైదానంలో టాస్ గెలిచిన ఆసీస్ అండర్ 19 మహిళా జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, సౌతాఫ్రికా బౌలర్ల దెబ్బకు కంగారు జట్టు బ్యాటర్లు ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ఓపెనర్లలో ఇనెస్ మెకియోన్ డకౌట్ కాగా, గ్రేస్ లియాన్స్ 2 పరుగులే చేసి అవుటైంది. ఇక వన్డౌన్‌లో వచ్చిన కెప్టెన్ లూసీ హామిల్టన్ 18 పరుగులు చేయగా, మిగతా వాళ్లలో ఎలియనోర్ లారోసా (7), హ్సరత్ గిల్ (1), ఛ్లోయే ఐన్స్‌వర్త్ (1), లిలీ బాసింగ్‌వైట్ (2), టెగాన్ విలియమ్సన్ (3) పూర్తిగా విఫలమయ్యారు.
అయితే, మిడిలార్డర్ బ్యాటర్ కాయిమే బ్రే 36 పరుగులతో రాణించగా, ఎల్లా బ్రిస్కో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. 17 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 27 పరుగులతో అజేయంగా నిలిచింది. వీరిద్దరి కారణంగా ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 105 పరుగులు చేయగలిగింది. ఇక సౌతాఫ్రికా బౌలర్లలో ఆష్లేవాన్ విక్ 4 వికెట్లతో చెలరేగగా, ఎంతబిసెంగ్ నిని, కెప్టెన్ కైలా రెయ్‌నెకె, షేష్నీ నాయుడు ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్ జెమ్మా బోతా (24 బంతుల్లో 37 రన్స్) శుభారంభం అందించగా, మరో ఓపెనర్ సిమోనే లౌరెన్స్ (5) మాత్రం నిరాశపరిచింది. వన్‌డౌన్ బ్యాటర్ ఫే కౌలింగ్ (7) కూడా విఫలం కాగా, కైలా కెప్టెన్ ఇన్నింగ్స్ బాధ్యతాయుతంగా ఆడి 26 బంతుల్లో 26 పరుగులు చేసింది.

# రికార్డుస్థాయిలో ఐఫోన్ల సేల్స్

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత్‌లో ఆపిల్ విక్రయాలు జోరందుకున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో విక్రయాలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని కంపెనీ సిఇఒ టిమ్ కుక్ శుక్రవారం వెల్లడించాడు. అదే సమయంలో భారత్‌లో అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్ మోడల్‌గా అవతరించిందన్నారు. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో ఐఫోన్ రికార్డు స్థాయిలో అమ్మకాలను నమోదు చేసిందని టిమ్ కుక్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఐ ఫోన్ రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్ అని పేర్కొన్నారు. ఇక పిసిలు, ట్యాబ్లెట్లకు మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఆపిల్ నిలిచిందన్నారు. భారత్‌లో అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్ మోడల్‌గా ఐఫోన్ నిలవడం ఇదే తొలిసారి. భారత్‌తో పాటు అమెరికా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల్లో వీటి విక్రయాలు జోరందుకున్నట్లు కుక్ తెలిపారు. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం 2024లో విలువపరంగా ఆపిల్ 23 శాతం, శాంసంగ్ 22 శాతం మార్కెట్ వాటాతో నిలిచాయి. వివో 16శాతం, ఒప్పో 14శాతం, షావోమి 9శాతం వాటాతో తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఆపిల్ ప్రత్యేకంగా భారత్‌దేశంపై ఆసక్తిగా ఉందని టిమ్‌కుక్ తెలిపారు. ఆపిల్ ఇంటెలిజెన్స్‌ను ఇంగ్లీష్‌తో సహా మరిన్ని భాషలకు సపోర్ట్ చేసేలా తీసుకొస్తామని వెల్లడించారు. భారత్‌లో ఎంటర్‌ప్రైజ్ విభాగం నుంచి



ఆపిల్‌కు బలమైన డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 2023 ఏప్రిల్‌లోనే ఢిల్లీ, ముంబైలో రెండు రిటైల్ స్టోర్లను ప్రారంభించింది. ఈ స్టోర్లకు వచ్చిన ఆదరణ నేపథ్యంలో విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. త్వరలోనే బెంగళూరు, పుణె, ఢిల్లీ-ఎన్‌సిఆర్, ముంబైలో మరో నాలుగు స్టోర్లు ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.

## వినియోగం పెంచితేనే ఎకానమీకి బూస్ట్

**న్యూఢిల్లీ, జనవరి 31:** మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక పూర్తి సంవత్సరానికి ప్రవేశపెడుతున్న బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి చూపుతోంది. వృద్ధిరేటు అంచనాలు క్షీణించిన వేళ, దీన్ని తిరిగి గాడిన పెట్టేం దుకు చర్యలు తీసుకోక తప్పని పరిస్థితి. ముఖ్యంగా ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం ప్రధానమైన టాస్క్ ఇందులో భాగంగానే వేతన జీవులకు వృద్ధి రేటు 6.4 శాతంగా నమోదు కావొచ్చని కేంద్ర గణాంక కార్యాలయం అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇది 8.2 శాతంగా ఉంది. దేశీయ వృద్ధి అంచనాలు నాలుగేళ్ల కనిష్ఠ స్థాయికి చేరిన వేళ నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో వేతన జీవులకు పన్ను ఊరట కల్పించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వొచ్చని ఎక్కువ మంది ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఓ వైపు ద్రవ్యోల్బణాన్ని అదుపుచేస్తూనే వృద్ధికి చర్యలు తీసుకోవడంతో కూడిన వ్యవహారమేనని అభిప్రాయపడుతున్నారు. వినియోగ వ్యయానికి, దేశాభివృద్ధికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. ఈ వ్యయాలు ఎంత ఎక్కువగా పెరిగితే అభివృద్ధి అంతగా ఊపందుకుంటుంది. దాంతో పరిశ్రమలు కార్మికశక్తిని పెంచుకోవాల్సి వస్తుంది. వారి ఆదాయాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఫలితంగా స్థూల దేశీయోత్పత్తి



పెరుగుతుంది. ఇదంతా ఒక చక్రంలా పనిచేస్తుంది. కాబట్టి దేశవినియోగంపై ఆధారపడి ఉంటుంది. ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టుబడులు పెరగాలని ఆర్థికనిపుణులు సూచిస్తున్నారు. వృద్ధికి చర్యలు చేపడతారన్న అంచనాలతో ఈ సారి ఊరటనిచ్చే అంచనాలు ఉన్నాయి. దీనితో పాటు అన్ని వర్గాల వినిమయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీడీపీ బడ్జెట్‌పై వేతనజీవులు గంపె డాశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో శ్లాబుల సవరణ, రిబేట్ పెంపు, స్టాండర్డ్ డిడక్షన్ పెంపు ఉన్నాయి. ప్రస్తుతం పన్ను విధానంలో ఉన్న రూ.75 వేల స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని లక్ష రూపాయలకు పెంచాలని కొత్త పన్ను నిపుణులు కోరుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగోరోజు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాల మధ్య ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలోనే పయనించాయి. ఐటి, ఆటో రంగ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. దీంతో మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 740 పాయింట్లు పెరిగి 77,500.57 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 258 పాయింట్లు పెరిగి 23,508 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.61 వద్ద స్థిరపడింది. ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్,



టాటా మోటార్స్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, ఐసిఐసిఐబ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## నేటి నుంచి మారుతున్న రూల్స్

**వాణిజ్యం**

**ముంబై, జనవరి 31:** సామాన్యులపై ప్రభావం చూపే అనేక ప్రకటనలు ఫిబ్రవరిలో ఉన్నాయి. కేంద్రాల్లోని ప్రకటనలతో పాటు ఆర్బీఐ బడ్జెట్ రేట్లపై నిర్ణయాలు, యూపీఐ నిబంధనల్లో కొత్త మార్పులు అమల్లోకి రానున్నాయి. వీటితో పాటు అంశాలు ఫిబ్రవరిలో చోటు చేసుకుంటున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ (యూనియన్ బడ్జెట్ 2024) ప్రవేశపెట్టనున్నారు. ఇందులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయోనని దేశ ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఊరట, నిరుద్యోగులకు భరోసా, కిసాన్ సమ్మాన్ నిధి పెంపు వంటి అంచనాలు ఉన్నాయి. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోనుందో తెలియాలంటే గంటలు ఆగాల్సిందే. 2023 ఫిబ్రవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తూనే ఉంది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో ఫిబ్రవరి 7న నిర్వహించే ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపిసి) ప్రకటన వడ్డీ రేట్ల తగ్గింపు ఉండే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అంచనాల కంటే వృద్ధి నెమ్మదించడం, కమిటీలో కొత్త సభ్యులు చేరికల కారణంగా ఈ సారి వడ్డీ రేట్ల కోతనే ఆశలు మళ్లీ చిగురించాయి. డిజిటల్ చెల్లింపులకు మరింత భద్రతపెంచే దిశగా నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ముందడుగు వేసింది. ఇందులో భాగంగా యూపీఐ లావాదేవీలకు సంబంధించి కొత్త నిబంధనను తీసుకొచ్చింది. యూపీఐ లావాదేవీ ఐడీ కచ్చితంగా ఆల్ఫానమరికా ఉండేలా చూడాలని పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లకు సూచించింది. ఐడీలో అంకెలు,అక్షరాలు మాత్రమే ఉండాలని, స్పెషల్ క్యారెక్టర్లుఉంటే లావాదేవీలను అనుమతించబోమని ప్రకటించారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది. దాదాపు అన్ని ప్లాట్‌ఫామ్‌లు ఇప్పటికే ఈ నిబంధనలను పాటిస్తున్నాయి. ఒకవేళ పాటించకపోతే మీ లావాదేవీ ఆగిపోయే అవకాశం ఉంది. కాబట్టి మీ యాప్‌ను అప్‌డేట్ చేయండి. మరిన్ని వివరాలకు మీ కస్టమర్‌లను సంప్రదించండి. దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ కార్లధరల పెంపును తాజాగా ప్రకటించింది. ఫిబ్రవరి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి వచ్చింది. సెలెరియా, ఇన్విక్టో, వ్యాగన్‌ఆర్, స్విఫ్ట్, ఎసయూవీ బ్రెజా, విటారా, ఆల్టో, ఎక్స్‌ప్రెసో, బాలెనో, కాంపాక్ట్ ఎస్యూవీ, డిజైర్




ఇలా అన్ని మోడళ్లపై ధరలు పెంపు ఉంటాయి. కారు మోడల్ ఆధారంగా అత్యధికంగా రూ.32,500 వరకు పెంపు ఉన్నట్లు ఇటీవలే ప్రకటించింది. ప్రతి నెలా ఒకటో తేదీన చమురు సంస్థలు ఎల్పీజీ సిలిండర్ ధరలను సవరిస్తుంటాయి. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లతో పాటు వాణిజ్య సిలిండర్ ధరలను అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా సవరిస్తుంటాయి. ఈ సారి ఎలాంటి మార్పులు చేస్తారో చూడాలి.

## కరెంటు ఛార్జీల భారం ఇబ్బందికరం: సిఇఎ అనంత నాగేశ్వరన్

**ముంబై, జనవరి 31:** రాష్ట్రాలు వ్యాపార రంగంలోని సంస్థలపై కరెంటు ఛార్జీలను భారీ మోపుతున్నాయని చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ అనంత నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. ఆర్థిక సర్వే 2025 విడుదల అనంతరం ఆయన విలేకర్లతో సమావేశమయ్యారు. మారుతున్న భౌగోళిక రాజకీయ సమీకరణలు చాలా కీలకమని పేర్కొన్నారు. మార్పులో గ్లోబలైజేషన్ శక్తిగా ఆయన.. ప్రపంచ స్థాయిలో జీవన ప్రమాణాలను, అనుసంధానతను పెంచింది. వ్యయాలను తగ్గించిందని అభివర్ణించారు. ప్రపంచ స్థాయిలో చైనా అత్యంత వేగంగా ఎదుగుతోం దని నాగేశ్వరన్. కేవలం 10 ఏళ్ల కాలంలోనే ప్రపంచంలోనే 70 శాతం సౌరశక్తి ఆధారిత విద్యుత్తు తయారీ కేంద్రంగా మారింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమలపై నియంత్రణలను తగ్గించాలని ఆయన అభి ప్రాయపడ్డారు. వేగవంతమైన ఆర్థిక వృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్కరణలను చేసి.. చిన్న, మధ్యతరగతి సంస్థలు వ్యయ నియంత్రణలతో, పోటీగా నిర్వహించేలా తయారు చేయాలి అని పేర్కొన్నారు. ప్రధాన భారత్‌లో చాలా రాష్ట్రాల వ్యాపారాలపై అత్యధిక కరెంటు ఛార్జీల భారం మోపుతోంది. ఈ వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలతో మనం పోటీ పడే పరిస్థితి లేకుండా పోతుంది. వియత్నాంలో పరిశ్రమలకు అనుకూలమైన ఈ ఛార్జీలుఉన్నాయి. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి ఉంది. ఈ రంగంలో బలమైన వృద్ధి నమోదైతే, జీడీపీ వృద్ధిరేటులో 0.75 శాతం నుంచి 1 శాతం వరకు ఉంటుంది. 2026 నాటికి ప్రతి



పిల్లవాడికి ప్రాథమిక అక్షరాస్యత, గణితం వచ్చేలా చేయాలన్న లక్ష్యంతో నైపుణ్యం భారత్ కార్యక్రమంపై దృష్టిపెట్టారు. దీని వల్ల బిహార్, గుజరాత్ వంటి చోట్ల సానుకూల ఫలితాలు వచ్చాయి. భారత్‌లో గత పదేళ్లకు పైగా మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టిసారించడం సానుకూలఫలితాలను ఇచ్చింది. సరికొత్త రైళ్లు, ఎయిర్ పోర్టు, ఓడరేవులు అందుబాటులోకి రావడంతో టర్న్ అరౌండ్ టైం 4 గంటల నుంచి 30 గంటలకు తగ్గింది. విద్యుత్తు రంగంలో ఉత్పత్తి పెరుగుదల, డేటా వ్యయం తగ్గింపు, టెలికాంఫ్రా ఇన్‌స్కాషన్‌లో కీలక విజయాలు. తప్పుడు వాణిజ్య ప్రకటనలు, సెలబ్రిటీల ఎండార్స్‌మెంట్‌లు, అస్పష్టమైన లేబులింగ్‌లు ఆందోళనకరం. ముఖ్యంగా అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్‌ను ఈ విధానాలలో అమ్మడం వినియోగదారుల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసే ముప్పు ఉంది. కేన్సర్లు, శ్వాస సంబంధ సమస్యలు, గుండెజబ్బులు, జీర్ణకోశ సమస్యల ముప్పు పొంచి ఉంది. ఈ యేడాది తొలి అర్ధ భాగంలో ఆర్థిక వృద్ధి 6శాతం ఉంది. ద్వితీయార్థంలో మరింత బలపడినట్లు అంచనా వేస్తున్నాం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.